ఇది నేను ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే - మనం Planning కు ఎంతో ఖర్చుచేశాం పంచాయతీ రాజ్యానికి నిత్యం మనం అనేక మొత్తాలను ఖర్చు చేస్తున్నాం ఈ మొత్తంకూడా Speculation లో ఆడుకున్నట్లు పోయిందా అంటే సామాన్య జనానికి పోలేదు మనం ఇచ్చినటువంటి ఓటు ఫలితం, సమాజంలో ఎవరు అయితే ఉన్నతస్థితిలో ఉండి వ్యవహారం చేస్తున్నారో వాళ్ళకి ఇది ఒక hand-made గా పనిచేస్తున్నది క్రింద ఉన్నటువంటి సామాన్యజనానికి మాత్రం ఏమీ ఉపయోగపడటంలేదు స్వతంత్ర స్థాయిలో లేదని చెబుతున్నాను దానికి కారణం economic change లేనిదే Political change reflection కాదని - ఇది నేను చెప్పింది కాదు పండిత నెహ్రూగారు చెప్పినారు కాని దానికి కావలసిన ప్రయత్నాల ఫలితం ఆశించినంతగా లేదు అందువల్ల ఇప్పుడు గ్రామాలలో ఎట్లా వున్నదంటే, స్వరాజ్యం రాకపూర్వము స్వతంత్రుడనని ప్రతివాడు అనుకొనేవాడు కాని ఈ రోజున ఎవరితో ఏమి అంటే ఏమి ప్రమాదం వస్తుందోనన్న - భయం, బానిస భావం విజృంభించినటువంటి దశ దురదృష్ట సంఘటనలు ఈనాడు దేశంలో జరుగుతున్నాయి ఈనాడు గ్రామజీవితం అట్లావున్నది రెండవది పంచాయతీలకు ఇస్తున్నటువంటి డబ్బు అంతా కూడా లెక్కలలో పొరపాట్లు వ్రాసి, దానినంతను పెద్దవర్గమే కాజేస్తున్నదిగాని, క్రిందవున్న సామాన్య జనానికి అందడంలేదు ఈ పరిస్థితులలో సామాన్యులకు ఓటు ఇవ్వవద్దని చెప్పలేం ఇచ్చినంతవరకు సంతోషిస్తున్నాను ఆ రోజున Secret Ballot ని accept చేసినారు రంగారెడ్డిగారు దానిని uphold చేసినారు చెన్నారెడ్డిగారు ఆ ministry అంతాకూడా ఈ ministry యే అంతవరకు వున్నటువంటి regressive nessను కొంతవరకు liberalగా చేసినందుకు వారిని అభినందించక తప్పదు' అభినందిస్తున్నాను కాని తరువాత వచ్చినటువంట పరిస్థితులలో interference of Govt ఎంత వున్నదంటే అసలు పంచాయతీలు గ్రామాలలో వున్నవా అని అడుగుతున్నాను ఎవరు అయితే ఎక్కువ తప్పులు చేస్తున్నారో, అన్ని తప్పులకు గవర్నమెంటు హామీ ఇస్తోంది అది ఎవరికి ఇస్తున్నాను అది Ruling class ను బలపరచే మురా కావాలి అది Ruling class ను బలపరచే ముఠా కాకపోతే, అది ఏ చిన్న తప్పుచేసినా supersession అని తొలగించడం ఇవన్నీ జరుగుతున్నాయి అందువల్ల నేను కోరేది - అసలు పంచాయతీ రాజ్యాన్నే పూర్తిగా మార్పుచేసే ఆలోచన చేస్తే బాగుంటుంది అవతల Planning వారు Economyఅని National integrationఅని ఆలోచన చేస్తున్నారు సామాన్య బీద ప్రజానీకానికి స్వతంత్రంగా ఓటు చేసుకొనే హక్కుమాత్రం

వున్నది గాని, దాని వెనుక వున్నటువంటి class domination తగ్గిందా అని ఆలోచిస్తే ఏ విధంగాను తగ్గలేదు ఈరోజున చేసినదానిలో rules అన్నీ బాగానే వున్నాయి అంతవరకు అభినందిస్తున్నాను ఇక బిల్లుగురించి ప్రస్తావిస్తాను ఇండోనీషియాలో Controlled democracy, guided democracy నడిపాం అన్నారు అది బాగాలేదని అనుకొన్నాం కాని కొంత అయినా democracy వుందని అనుకొన్నాం తర్వాత అయూబ్ ఖాన్ basic democracy నడుపుతున్నాం అన్నాడు ఏమంటే Election లేకుండా అందరిని అక్కడి కక్కడ ఎన్నుకోవటం అంతవరకు సంతోషమే అది కాదని నేను అనను Act ను చూస్తే అంతా కనబడుతుంది కాని ఒక్క మాటలో చెప్పాలంటే it is a prescribed democracy ఎక్కడచూచినాసరే prescribed, prescribed, prescribed అనే ఉంటుంది ఆ మాట బ్రతుకంతా సెక్రటేరియట్ లో ఉంటుంది బాలనాగమ్మ కథలో ప్రాణం చిలుకలో ఎట్లా ఉన్నదో, మన పంచాయతీరాజ్య డెమోక్రసీ యొక్క ప్రాణం అంతాకూడా ఎక్కడో సెక్రటేరియట్ లో ఉంది ఎక్కడ వెతికితే దొరుకుతుందో నాకు తెలియదుగాని, ఆ prescribed లో ఎక్కడో ఉంది అందువల్ల prescribed ఎప్పుడు అయితే ఉంటుందో, లోపల ఎట్లాఉన్నా, పైకిమాత్రం ప్రాణం పెట్టుకొని కూర్చొని ఉంటుంది అందువల్ల ఏమిచేస్తే వారికి కష్టం వస్తుందోననిభయం ఇంకొకటి చెబుతున్నాను పంచాయితీరాజ్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్లయితే డబ్బుఇస్తాం అన్నారు అంతకన్న హేయమైన Hipocracy అంతకన్న democracy ని నాశనం చేయటం అనేది లేదని చెబుతున్నాను Democracy లో ఎంత పోట్లాడుకుంటే democracy కి అంత బలం వస్తుంది ఏకగ్రీవంగా ఎన్నుకొండి అంటే డబ్బుకోసం లంచం నేర్పడం అవుతుంది ఇదివరకు వ్యక్తికి నేర్పితే ఇప్పుడు గ్రామానికి అంతకు నేర్పుతున్నాం జనానికి అంతకూ నేర్పుతున్నాం అని చెబుతున్నాను ఖచ్చితంగా నేను చెబుతున్నాను ఈ సిద్ధాంతం democracy ని చంపడానికి చేసేది Democracy పాలసీలను చంపడానికి చేసేది స్వతంత్ర భావాలను అరికట్టడానికి చేసేది అని చెప్పుతున్నాను ఇది Democracy ని అభివృద్ధి చేయడానికి లేదని చెబుతున్నాను ప్రతివారువచ్చి సాహాయం చేయాలని కోరుతున్నారు ఆ Act ని పట్టుకొని బీదలచేత పనిచేయించడమే తప్ప ధనవంతులు మాత్రం పనిచేయటంలేదు వారు తప్పించుకోడానికి కావలసిన ఎత్తుగడలు ఉన్నాయి అతనే అధికారంలో ఉంటాడు. కాబట్టి ఏమి పరవాలేదు ఈ విధంగా old feudal పద్ధతి New model లో

వస్తున్నదేమోనని నాకు భయంగా ఉంది హరిజనులు, మాలలు, మాదిగలు, బీదజనం అంతా ఉన్నారు అందువల్ల సర్వోదయ సిద్ధాంతాన్ని ఆలోచన చేస్తున్నారు Back ward వారినిగురించి Planning and Development వారు జయ ప్రకాశ్ నారాయణ ఆధ్వర్యం క్రింద ఒక కమిటీ వేశారు దానిలో వారు అంత్యోదయం కావాలని చెప్పినారు క్రిందినుంచి ఆలోచన చేయాలని చెప్పారు ఇది క్రింది వాడికి ఉపయోగపడిందా అంటే, అది ఎవరూ చెప్పలేరు ఇంతవరకు జరిగిన Planning Development వల్లగాని, పంచాయతీరాజ్యం వల్లగాని క్రిందవున్న వర్గానికి ఏమీ సహాయం అందడం లేదు ఉన్నవాడు ఇంకా బాగుపడుతున్నాడు, లేనివాడు ఇంకా క్రిందికి పోతున్నాడు అందువల్ల ఈ వచ్చే మార్పుఅంతా ఏ విధంగా రావాలో ఆలోచించాలి ఎంతోడబ్బు వసూలుచేస్తున్నాం, అనేకమైన పన్నులు వేస్తున్నాం, పన్నులు వేయాలంటే ఏవిధంగా వేయాలో ఆలోచన చేయాలి Planning వల్ల చేసినటువంటి ఖర్చుఅంతాకూడా ఏ వర్గాల దగ్గర అయితే accommodate అవుతుందో, వారి దగ్గరనుంచి ఒక్క దమ్మిడీ వసూలు చేసామా అంటే, చేయిలేకపోయాం అందువల్ల పన్నులు ఎక్కువ వేయాలంటూ, ప్రతివాడిమీద వేస్తున్నారు ఇక పన్నులువేసే అవకాశం లేదని ముఖ్యమంత్రిగారు కలక్టర్ల Conference లో చెప్పారు ఇదే విషయం కర్నూలులో చెప్పారు ఇప్పుడు చెప్పారు, ఇంకా ముందుకూడా చెబుతారేమో కూడా. కాని పన్నులువేసే ప్రతిచోటా వేశాం అన్నారు పంచాయతీరాజ్యంమీద సంతానం కమిటీ వేశారు వారు చెప్పింది ఏమిటంటే పంచాయతీ జీవితం గ్రామాలకు పోయినప్పుడు వారి ఆదాయం ఎట్లా పెరుగుతున్నదో, అట్లా పెరిగినవారిమీద వేస్తున్నారా అని అడుగుతున్నాను పెరిగినవారిమీద వేయటంలేదు ఎవరిమీద వేస్తున్నారు? ఇట్లా acumulate అవుతున్నవాడు తప్పించుకు పోతున్నాడు. కాని సమాజంలో ఉన్నటువంటి సామాన్యుడు భరించలేని స్థితిలో ఉన్నాడు అందువల్ల economy లో మార్పులేకుండా pɔlitical గా మార్పురాదు 18 సంవత్సరాల తర్వాత Political economy లో ఏమీ మార్పు రాలేదు ఇది ఇట్లాఉంటే, ఉన్నవాడే ఇంకా బలపడుతున్నాడు లేనివాడు ఇంకా క్రిందకు పోతున్నాడు అందువల్ల ఇది క్రిందివాడు బలపడడానికి కాదని చెప్పుతున్నాను తరువాత గ్రామాల్లో చెట్లు ఉన్నాయి చెట్లు ఏమిచేయాలి అనే ప్రశ్న వచ్చింది పంచాయతీలకు అన్నీ ఇచ్చివేశాం అన్నారు. ఇప్పుడు నాకు ఒక కథ జ్ఞాపకం వస్తున్నది పూర్వం చెట్లు పెంచేవారు. పంచాయతీలకు ఆ చెట్లమీద అధికారం ఉండేది పంచాయతీలు ఇప్పుడు తమ అధీనంలోఉన్న చెట్లను ఎట్లా కొట్టుకోవాలా అని ఆలోచన చేస్తున్నారు

తప్పుచేసినవారిని ప్రభుత్వం బలపరుస్తున్నది. తప్పుచేయని చోట్ల ప్రభుత్వం permission ఇవ్వటంలేదు అదీ సమస్య అమ్ముకొనేవారికీ ఇది Special case గా recommend చేస్తున్నాం అన్నారు. ఉదాహరణకు ఒకటి చెబుతాను సత్తెనపల్లి తాలూకా అబ్బూరులో చెట్లుకొట్టివేసి అమ్ముకొంటూఉంటే, అక్కడ ఒక order pass చెసి, తతిమ్మాచోట్ల పచ్చిచెట్లు కొడుతున్నారు అంటే—ఒకచోట వనమహోత్సవాలు జరుగుతూఉంటే, మరొకచోట వనవినాసన ఉత్సవాలు జరుగుతున్నాయి దానికి సరిఅయిన చర్య తీసుకోకపోతే లాభంలేదని చెబుతున్నాను ఇంకొకవిషయం ఇదివరకు చెరువులు పెంచేవారు మనం వచ్చిన తర్వాత పెద్దరైతాంగం అంతా, దానిని స్వాధీనంచేసుకొని, పూడ్చివేసి, స్వంతంగా వాడుకొంటున్నారు బీదవాళ్ళు మట్టుకుంటే చెరువులు పాడైపోతాయి అంటూ, తాను సాగుచేసుకొంటాడు ఈ చెరువులన్నీ పంచాయతీలకు ఇస్తున్నాం Economy మాటతో వీటిని ఎవ్వరూ బాగుచేయటంలేదు ఈ పంచాయతీలకు ఇచ్చే అధికారం అంతా దుర్వినియోగం కావడానికి అవకాశం ఎక్కడ ఉన్నదంటే ఈ prescribed democracy లో ఉంది

(Mr Deputy Speaker in the Chair)

దానికి రక్షణ prescribed డెమొక్రసీ పైనుంచి వచ్చే ఆర్డరు ఫాలో కావలసి వస్తుంది అది వదలుకోవలసిన అవసరం వున్నది

తరువాత విశ్వాసరాహిత్య తీర్మానమునకు అవకాశం ఇచ్చామన్నారు కుడిచేతితో ఇచ్చి ఎడమచెతిలో తీసుకున్నారో, ఎడమ చేతితో ఇచ్చి కుడిచేతిలో తీసుకున్నారో నాకు తెలియదు ఖచ్చితముగా bare majority తోటి ఉండకపోతే ప్రయోజనం లేదు అలంకార ప్రాయంగా ఆ సెక్షన్ ఆవుపడుతుంది కాని నిష్ప్రయోజనం అవుతుంది కాని ఎన్నిసార్లు? ప్రతిసారి అవుతుందంటారా? డెమొక్రసీలో ఎన్నిమాట్లు క్రింద పడవలెనో పైన పడవలెనో, ఆ విధముగా అయితే ఎప్పటికి డెమొక్రసీ పెరుగుతుంది ప్రతిదానికి భయపడితే ఎట్లా వస్తుంది? ఈనాడు ఆపోజిషన్‌లో మేము వున్నాము కాంగ్రెస్ ఇన్ని చేసినప్పటికి వాళ్ళకే వోట్లు ఇస్తున్నారు అని అప్పుడప్పుడు అనుకొంటున్నాము కాని ప్రజలు ఎవరికైతే వోట్లు ఇచ్చారో వాళ్ళకు అధికారము వుండక తప్పదు అందువల్ల ఏమి జరుగుతుందో అని భయపడడంవల్ల లాభములేదు — ప్రజలను ఎదుర్కోవడం తప్పితే అందువల్ల ఎన్నిమాట్లు ఎలక్షన్ వచ్చినప్పటికి ఆశ్చర్య పడనక్కరలేదు పైగా ఇంకొకటి ఏమిటంటే ఇదివరకు re-call పెట్టాలంటే చాలా కష్టమన్నారు నేను మనవి చేసేది స్విట్జర్లాండులో re-call వున్నది తక్కిన

చోట్లలో వున్నదా అన్నారు - అది చిన్న దేశము కనుక re-call పెట్టినారన్నారు అది గ్రామాలలో పెట్టండి ప్రతివాళ్ళతో ఎలాగో పరిచయం వుంటుంది వాళ్ళను కలవడానికి వీలుంటుంది అందువల్ల re-call పెట్టడానికి ప్రయత్నం తప్పకుండా చేయడం అవసరం వున్నదని చెబుతున్నాను ఇప్పుడు చేసినదానికి సంతోషిస్తూ ఇంకొకమాట చెబుతున్నాను ప్రొపోర్షనల్ రిప్రజంటేషన్ ప్రకారము ఊరు మొత్తము ఒక యూనిట్ గా తీసుకొని వోటింగ్ కనుక పెట్టినట్లయితే ఎవరైనా మైనారిటీస్ వుంటే ఎక్కడైనా బ్రతకడానికి చోటు వస్తుంది లేకపోతే లేదు సీక్రెట్ బాలెట్ ఉన్నది కనుక ఆమాత్రము అయినా ఆస్కారము వున్నదని చెబుతున్నాను

గ్రామ పంచాయితీలను ఎట్లా నిర్ణయించుకోవాలి అంటే దానిలో తెలంగాణాలో అయితే 500 జనాభా ఉండాలన్నారు ఆంధ్ర ఏరియాలో అయితే వెయ్యి జనాభా కావాలంటున్నారు అక్కడ ఆదాయానికి ఇక్కడ ఆదాయానికి తేడా చూపిస్తున్నారు నా అభిప్రాయము చెబుతున్నాను ఎన్ని ఊళ్ళు వున్నా సరే ప్రతిఊరును ఒకయూనిట్ గా ఏర్పరిస్తే విలేజ్ రిపబ్లిక్ అనే కల నిజమవుతుంది ప్రతిగ్రామము ఒక రిపబ్లిక్ గా కంటికి అగపడుతుంది కాని చిన్న గ్రామాలకు amalgamate చేస్తే ఆ ఊరికి, ఈ ఊరికి వైరుధ్యాలు వచ్చి కొట్టుకు చస్తూవుంటే వాటిమధ్య బ్రతకడానికి స్వార్థపరులు తయారవుతూవుంటే వాళ్ళను దండించని ప్రభుత్వం పైనవుంటే వ్యవహారము ఎట్లా సాగుతుంది అందువల్ల, viable, not viable అన్న ప్రశ్న లేకుండా ప్రతిగ్రామానికి ఒక పంచాయితీ ఏర్పాటుచేస్తే బాగుంటుంది ఇక డబ్బు సంగతి అంటే – ఆ ఊరు చిన్నదైనప్పుడు పనికూడ తక్కువగానే వుంటుంది ఊరు పెద్దదైతే పని ఎక్కువ వుంటుంది, డబ్బువస్తుంది అయితే మనము వేసే పన్నులను పెద్దవాళ్ళమీద వేయాలి పన్నుల విషయంలో ఒక మాగ్జిమమ్ పెట్టేసి ఆపైకి పోవడానికి వీలులేదు అన్నాను పెద్దవాళ్ళకు, maximum ను మించిన ఆదాయం వున్నది ఇళ్ళు వున్నాయి, వాడు కొంటున్నాడు రోడ్ అంతా వాడుతాడు లైట్ అంటూ వాడుతాడు కాని పన్ను మాత్రం మినిమమ్ ఇవ్వడానికే వీలుంటుంది మనము ఎక్కువ పన్నులు వేయాలని ఆలోచిస్తున్నాము కాని ఈ పన్నులను ఇచ్చుకోనేవాళ్ళు పేదవాళ్ళు పేదవాళ్ళు మనలను పన్నులు వేయనిస్తారా? ఈమాట గాడ్గిల్ గారు చెప్పారు అయితే ఇది చదివితే చాలా టైమ్ అవుతుంది కావాలంటే రిఫరెన్సుకూడ ఇస్తాను ఊళ్ళో మీరు పన్ను వేస్తారు. కాని ఊళ్ళో వున్నటువంటి పెత్తనందారు పన్ను వేయనిస్తాడా వసూలు చేయనిస్తాడా? ఇది ఊరికే చెప్పినదికాదు అక్కడవాళ్ళు రిసెర్చిచేసి చెబుతున్నారు

దానితోబాటుగా మనము చేయవలసినది ఇంకొకటి ఉన్నది స్మశానాలు వున్నాయి, వాటిని గ్రామాలకు ఇచ్చారు - ఇప్పుడు తప్పకుండా ఇవ్వవలసినదే గ్రామానికి కావలసిన సౌకర్యాలు అన్నీ ఈయవలసినదే అయితే తరువాత ఏమౌతుందో ఆలోచించాలి ఈ స్మశానాలను ఆ ప్రక్క రైతు కాజేసి ఆ వూళ్ళో చస్తే ఎక్కడ పెట్టాలి అనే స్థితి తయారుచేస్తాడు అదేమిటంటే పంచాయతీ ఉన్నదని అంటాడు ఇట్లాంటి వాతావరణంలో మనము న్యాయాన్ని - సివిల్ కేసులకు - వాళ్ళ చేతులలో పెట్టినప్పుడు సామాన్యుడి ప్రాణానికి ఏమి రక్షణ వున్నదనేది ప్రశ్న అది summary disposal అయితే ఇది వద్దు అంటారా అని నన్ను అడుగుతారు నాకు వచ్చిన సమస్యకూడ అక్కడే వచ్చింది యివాళ సమాజములో చూసినట్లయితే ఉన్నటువంటి పరిస్థితులకు ఆశయాలకు వైరుధ్యము కనుపిస్తున్నది ఆశయాలు ఒప్పుకుందామా అంటే సమాజానికి నష్టము వస్తుంది సమాజములో ఉన్నటువంటి పరిస్థితులకు తగినట్లుగా మన ఆశయాలను మలచుకోవాలి ఒక పని చెయమంటే ప్రభుత్వం ఒప్పుకోదు కాన్స్టిట్యూషన్ అడ్డం వస్తుందంటారు ఎవరైతే 15 ఎకరాలు, 10 ఎకరాలుపైన వున్నవారు వున్నారో వాళ్ళెవరికీ వోటు లేకుండా చేస్తామనేటట్లయితే పేదవాడు బ్రతుకుతాడు ఆ మాట అనేటప్పటికి స్వతంత్రపార్టీవారు నవ్వుతారు ఈమాట అంటే హైకోర్టుకు వెళ్ళడానికి వీలవుతుంది మనకు ప్రొటెక్షన్ ఉన్నదని, మనము ఉరివేసుకొన్నాము ముంగుకు పోవడానికి వీలులేకుండా ఆ ఉరిత్రాడు మాత్రం స్వతంత్ర పార్టీవారు అప్పుడప్పుడు లాగి ఎట్లా వుంటుందో ఆనందముతో చూస్తూ వుంటారు స్వతంత్రపార్టీనికూడ ఈ ఉరిలోకి ఇరికించగలిగితే మొత్తము తేలిపోతుంది, బాధలేకుండా పోతుంది Basic principles పోకుండా పంచాయతీ రాజ్యంలో సంభవించే ఇబ్బందుల నన్నింటిని మనము ఎదుర్కోవలసిన అవసరమున్నది

జవహర్‌లాల్ నెహ్రూగారు ఒక ఉన్నతమైన ఆశయము చెప్పారు ప్రతి గ్రామమునకు సహకార సంఘము, ప్రతి గ్రామమునకు ఒక పాఠశాల, ప్రతి గ్రామమునకు ఒక పంచాయతి - అంటే కల్చరల్, పొలిటికల్, ఎకనామిక రంగాలలో ప్రజలకు సాయపడే సంస్థలన్న మాట సహకార సంఘము ఉన్నది అది ఎవరి చేతులలో వున్నది డబ్బు ఇవ్వమని కో-ఆపరేషన్‌వాళ్ళు ఒక కమిటీని వేశారు ఆ కమిటీవాళ్ళు కో-ఆపరేటివ్‌కు కావలసినటువంటి సహాయము పంచాయతీలనుంచి ఇవ్వమన్నారు అయితే ఇచ్చేదెవరికండి ఊళ్ళో వుండేటటువంటి ధనవంతుడు ఇబ్బంది పడుతుంటే ఆ ధనం ఆయనకు స్వాధీనం చేయబడుతోంది, పేదవానికి కాదు చెన్నారెడ్డిగారికి

ఉత్సాహము వున్నది ఆ ఉత్సాహాన్ని మీరు ఈ జిల్లాలో వున్నటువంటి అంశాల నన్నింటిని ఆలోచించి క్రిందివర్గము వాడికి సహాయపడగలమా అని ఆలోచించాలి ఉన్నతవర్గానికి కాదు ఇందుకు ఏమి చేయగలమని ఆలోచించాలి జయప్రకాశ నారాయణ్ గారి రిపోర్టులో - కమ్యూనిటీ డెవలప్మెంట్ అండ్ కో-ఆపరేషన్ మినిస్ట్రీ వేసిన కమిటీ రిపోర్టులో చెప్పినట్లు, క్రిందివాడికి వుపయోగపడేటట్లు పాటుపడండి Start from the end అని చెప్పారు ఈనాడు మనకు ఉన్నటువంటి పంచాయతీ రాజ్యము క్రింద హరిజనులకు న్యాయము జరుగుతున్నదా? క్రిందవున్న హరిజనుడు కోర్టుకు వెళ్లకుండా బ్రతుకగలడా? కోర్టుకు వెళ్ళితే పెద్దవాడి చేతులలోనుంచి బయటకు వస్తాడా? చిన్నవాడిని బ్రతకనిస్తారా? బిల్లులోవున్న ప్రొవిజన్స మంచివో కావో అనేది నేను ఇప్పుడు చెప్పదలచుకోలేదు కాని set-up ఎటువంటిదో తెలియకుండా దానిని మనము మార్పు చేయడానికి ప్రయత్నించకుండా, చేయగలిగిన విధానాలు, అవకాశాలు కలిగించకుండా చేయడం మంచిది కాదు పైన చూడటానికి మాత్రమే బాగా వుండవచ్చు ఈ బిల్లును గురించి ముఖ్యమైన సూచనలు వివరాలలోనికి పోయినప్పుడు చెప్పవచ్చు పంచాయతీలు డబ్బు వసూలు చేసుకోవాలి అనేది బాగానే వున్నది కాని వాటికి కావలసినటువంటి దంతా తెచ్చుకొనే శక్తి ప్రజల కివ్వండి ముందు అది ఇవ్వరు ప్రతిదానికి prescribed, prescribed ఎన్నిమాట్లు చదివానో prescribed, అని ఎన్నిమాట్లు వ్రాసుకోవాలో నాకు గుర్తులేక పోయింది అందువల్ల నేను మనవి చేసేది మీకు ప్రజలమీద పూర్తి విశ్వాసంలేదు ప్రభుత్వంమీద పూర్తిగా విశ్వాసం వుండడానికి వీలులేకుండా వున్నది అందువల్ల ప్రజలకు ఇచ్చినట్లుగా యిచ్చారు – ఆడవాళ్ళు వ్రతంనాడు ఇచ్చినట్లు, యిచ్చా మంటూ పుచ్చుకొంటే సరిపోతుంది ప్రజల చేతులలో అధికారంలేదు ఈనాడు ఇదివరకు వున్నటువంటి నేషనల్ ఔట్ లుక్ లేకుండా వుంది వ్యక్తిగత out look ఎక్కువై పోతున్నదనే అనుమానం వుంది Socialism, democratic socialism, అంటూ చెప్పవచ్చు, కాని పేరుకు మాత్రమే విశ్వాసం ఎక్కడ వున్నదంటే - individuals మీద individual ఆస్తిమీద, వాళ్ళను రక్షించడంమీద, ఈ individual ఆస్తి రక్షణతోబాటు, ఈ పంచాయతీ బిల్లును తీసుకొని వచ్చినట్లయితే గ్రామాలలోని పెద్దరైతాంగానికి ఊళ్ళలో ఏడిపించటానికి రౌడీజమ్‌కు ఎక్కువ అవకాశం వుంటుంది

ఇక ఏకగ్రీవంగా పంచాయతీలను ఎన్నుకొన్న గ్రామాలకు డబ్బు ఇచ్చే విషయముంది ఇది వ్యక్తులపరంగా ఉండే లంచగొండితనాన్ని అరికట్టి ఊరిలోని అందరికి

డబ్బు ఇస్తామని చెప్పడం ఇంతకన్న ప్రపంచాన్ని మోసగించడం వేరుగా లేదు దయ చేసి ప్రజాస్వామ్యాన్ని రక్షించమని కోరుతున్నాను

శ్రీ జె నరసింహారావు – (సిరిశిల్ల) అధ్యక్షమహాశయా, గ్రామపంచాయతీల చట్టము, ఇంటెగ్రేటెడ్ ఆక్ట తీసుకొనివచ్చారు చాలరోజులనుంచి ఇది తేవలెనను కొన్న విషయము మరి ఆంధ్రకు తెలంగాణకు సంబంధించి ఒక చట్టము తేవడం దానిలో కొన్ని అతిముఖ్యమైనటువంటి విషయములు చేర్చడం చాల సంతోషదాయక మని, మంచిదని మాత్రము నేను భావిస్తున్నాను ముఖ్యముగా Executive officer పంచాయతీలు సక్రమంగా టాక్సులు వసూలుచేయడంలో, lawfulగా పనిచేయడంలో దానికి సంబంధించినటువంటి పంచాయతీ ప్రెసిడెంట్లు కానివ్వండి దానిలో ఉన్న మెంబర్సు కానివ్వండి చదువురాని కారణములవల్ల సరైన పద్ధతులలో పనిచెయలేరేమోననే ఉద్దేశంతో Executive officerను వాళ్లకు హెల్ప్ చెయడానికి పెట్టిన విషయం చాల మంచిదని నేను భావిస్తున్నాను అదేవిధముగా గ్రామసభ గురించి ఆక్టులో చేర్చినారు అది ఎక్కడనుంచో వచ్చినదికాదు మనకు నిన్న గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఇది ఎక్కడనో రాజస్థాన్ నుంచి తీసుకువచ్చారని, ఇంకొక చోటినుంచి తీసుకొని వచ్చారని చెప్పారు బహుశః ఆంధ్రలో లేకపోవచ్చు కాని తెలంగాణాలో మాత్రము ఇంతకు ముందునుంచి కూడ ఇది ఉండినది. అది అమలు జరుగుతూ వచ్చిన దానివల్ల ఒకమంచి వాతావరణము ఏర్పడినదని నేను భావిస్తున్నాను అటువంటిదానిని సంవత్సరములో రెండుసార్లు పెట్టాలని ఆక్టులో ఉన్నది సంవత్సరానికి రెండుసార్లు పెట్టడం అనవసరమని నేను భావిస్తున్నాను ఎందుకంటే మనము చేసినది ఏమిటి, చేయబోయేది ఏమిటి అనేది సంవత్సరానికి ఓకసారి చెబితే సరిపోతుంది ఆ రెండు సార్లు అ నేది తీసివేయాలని నేను అభిప్రాయ పడుతున్నాను

తరువాత, Revenue Divisional officerకు ఈ అధికారాలు ఇచ్చారు మొదట్లో, Deputy Commissioners, Assistant Commissioners అని ఉండేది వారు నిర్వహిస్తున్న పనిని ఇప్పుడు R D Os.కు అప్పజెప్పారు మంత్రి గారు మాట్లాడుతూ, Collector గానీ, ఆ rank వారికిగాని ఈ పని ఇప్పిస్తామని చెప్పారు అదికూడ బాగుండదని చెప్పుతున్నాను Seperateగా Assistant Panchayat Raj Commissioners అని పెట్టి district levelలో వారితో

ఈ పని నడిపిస్తే బాగుంటుంది లేకపోతే, ఇది రివిన్యూ ఆఫీసర్లకు ఇచ్చినట్లయితే, వాళ్ల పనులలో వాళ్లు ఉంటారు. ఈ పని ఏదీ చేయలేకుండా పోతారు తరువాత Divisional Panchayat Officers యొక్క posts అనవసరమని భావిస్తున్నాను వారుచేసే పని ఏమీలేదు పంచాయతీలలో ఎట్లాగు మన పంచాయతీ Inspectors ఉంటారు వాళ్లకే కొంత grade ఎక్కువచేసి, promotion ఇచ్చి B D O లుగా అయ్యేటట్లు చేసి, ఈ Divisional Panchayat Officers postsను తీసివేస్తే ప్రభుత్వానికి కొంత లాభదాయకంగా ఉంటుంది వాళ్లు చేసేపని ఏమీ లేనప్పుడు వాళ్లను ఉంచుకొనడం మంచిదికాదని నా అభిప్రాయం తరువాత, ఒక village పంచాయతీ సరిగా నడవాలంటే, ఒక మంచి సాంప్రదాయము, ఒక మంచి వాతవరణము ఉండడము అవసరము అది సరిగా నడవడంలేదు అనేదానికి అనేక కారణాలు ఉన్నాయి ఈ duel administration దానికి ఒక కారణము. Revenue Department తరఫున Village officers కొంత నడుపుతారు మరి పంచాయతీరాజ్ తరఫున పంచాయతీకమిటీ ప్రెసిడెంటు వలన కొంత నడుస్తుంది అందువలన ప్రశాంతమైన వాతావరణం ఏర్పడక అభిప్రాయభేదాలు వచ్చి అది సరియైన పద్ధతిలో నడవడంలేదు కాబట్టి village officerకు కూడా ఈ పంచాయతీలలో ex-officio గానో, ఇంకో విధంగానో వారికి కూడా కొంత బాధ్యత ఇస్తే సరియైన పద్ధతులలో అవి పనిచేస్తాయని నేను భావిస్తున్నాను అదేవిధంగా సమితిలో B D Os ఉంటారు తాశిల్దార్లను B D O లుగా appoint చేస్తారు వారి Revenue Departmentలో ఉన్నటువంటి అల వాట్లలో పడివారు B D Oలుగా వచ్చినప్పుడు వాళ్ల spirit of approach అనేది, పంచాయతీ ప్రెసిడెంట్లకు గాని, పంచాయతీ కమిటీలకు గాని తగినట్లు ఉండదు వారికి అటువంటి outlook ఉండదు కాబట్టి తశీల్దార్లను B D Os గా appoint చేయకూడదని మనవి చేస్తున్నాను Revenue village అన్నారు Revenue villages అన్నప్పుడు ఒక్కొక్క గ్రామానికి, ఎన్నో hamlets ఉన్నాయి అవి చాలా దూరంగా ఉన్నప్పుడు అటువంటి వాటిలో administration చేయడానికి, పంచాయతీ కమిటీకి చాలాకష్టం అవుతుంది. ఈ పంచాయతీకమిటీ మెంబర్లకు sitting fees కూడాలేదు జిల్లాపరిషత్తులలోగాని, ఇంకెక్కడైనాగాని, వారికి sitting fees ఇస్తున్నారు

వీరికిమాత్రం 'no remunaration' అని Actలో వ్రాసిపెట్టారు కాస్త remunaration అయినా ఇస్తే వాళ్లు సరిఅయిన పద్ధతులలో పని చేస్తారేమోఅని నా అభిప్రాయము కాబట్టి దీనిని మంత్రిగారు పునరాలోచించవలెనని కోరుతున్నాను.

ఇక అవిశ్వాస తీర్మానానికి two-thirds majority కావాలన్నారు మనము progressiveగా ఒక బిల్లు తెస్తున్నప్పుడు, progressive మనం మాట్లాడుతున్నప్పుడు, ఒక simple majority ఉంటేనే బాగుంటుంది Two-thirds అన్నట్లయితే, ఒకరు ఒకసారి ప్రెసిడెంటుగా వస్తే ఎప్పటికీ అల్లే ఉండడానికి అవకాశం ఉంటుంది, కాబట్టి simple majority పెట్టితేనే బాగుంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను Village officers గురించి మనవి చేశాను. వారిని మాత్రం తప్పకుండా ఈ పంచాయతీలలో చేరిస్తేనే అవి సక్రమంగాపని చేస్తాయని చెప్పుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ కె వెంకటరత్నం (వుయ్యూరు) – అధ్యక్ష మహాశయా, Planning మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను పూర్తిగా బలపరుస్తున్నాను ఈ బిల్లుగురించి Select Committee లోను, ప్రాంతీయ కమిటీలోను జరిపినటువంటి మార్పులతో చాలామంది అంగీకరిస్తున్నారు ఇది నేను కూడా అంగీకరిస్తూ కొన్ని విషయములు గురించి ఆలోచించి, వాటిని ఈ బిల్లులో పెట్టవలసిందిగా మనవి చేస్తున్నాను

Publication of electoral rolls విషయంలో, voters listకు ఏదైన ఒక publication date నిర్ణయించి, ఆ నాటి వరకే votersను చేర్చుకో వచ్చును గాని, ఆ తరువాత election దగ్గరకు వచ్చేవరకు కూడా చేర్చుకొంటూ ఉన్నట్లయితే, అందరికి కూడా కష్టముగాను, విరక్తిగా ఉంటుంది. voters ఎప్పటికప్పుడు రోజురోజుకూ చేర్చుకొనడం వలన రివిన్యూ డిపార్టుమెంటుకు గాని, ఇతరులకు గాని చాలా చిక్కులు వస్తాయి కనుక ఏదైన publication dateను ఒకటి నిర్ణయించినట్లయితే, అన్ని పార్టీలకు అనుకూలంగా ఉంటుంది, కనుక publication date ఒకటి నిర్ణయించి ఆ నాటితో voters list పూర్తి అవుతుందనే విధంగా బిల్లులో provide చేయవలసిందని మనవి చేస్తున్నాను, పోతే, ఎవరైనా contest చేస్తామంటారు ఈ Act ప్రకారంగా వారికి ఉన్నటువంటి right ఎందుకు పోగొట్టు

కోవాలి, మరి వారు contest చేయవచ్చు కదా అని చెప్పవచ్చు, నిజంగా contest చేసేటటువంటి వారికి వోటుహక్కు లేకుంటె మాత్రం, వారికి కూడా హక్కు ఇవ్వండి వోటరుగా చేర్చండి, voteను exercise చేయకుండా మాత్రం చేయండి ఒక date నిర్ణయించి ఆ మాదిరిగా చేస్తే తరువాత తగాదాలేమీ ఉండవు అని మనవి చేస్తున్నాను,

తరువాత, విశ్వాసరహిత్య తీర్మానానికి two-thirds majority ఉండాలనేది చాలా చిక్కులతో కూడుకొన్న విషయము కొన్ని పంచాయతీలలో అయిదుగురు, కొన్నిటిలో 7గురు సభ్యులుఉంటారు, కొన్ని చోట్ల 9మంది, 12మందిఉంటారనుకోండి అదివేస్ అయిదుగురు సభ్యులున్నచోట విశ్వసరాహిత్య తీర్మానం పెట్టడంగాని, ఆ ప్రెసిడెంటు దిగడం గాని మాత్రం జరగదు, అట్లాగే, ఏడుగురు ఉన్నచోట, two-thirds కావాలంటే, ఒక మనిషిని ఎక్కడో ఒకచోట అపుతాడు, యిద్దరి సభ్యులను తనవైపు గుంజుకొంటే, ఆయన దిగవలసిన అవసరం లేదు ఎప్పటికినీ ప్రెసిడెంటుగానే ఉంటాడు ఇక ఎప్పుడూ ఏదో ఒకటి చేస్తూఉంటారు ఇటువంటి చిక్కులు లేకుండా, నిజంగా ప్రజలయొక్క, సభ్యులయొక్క విశ్వాసాన్ని చూరగొనాలంటే వారిని బడ్జెట్ pass చేయమనండి Budjet pass కావాలని ఒకనిబంధన పెట్టండి లేదా Budjet ప్యాస్ కాకపోతే simple majorityని ఒప్పుకొమ్మనండి Simple majority ఒప్పుకోకపోతే, budjet అయినా pass చేయించవనండి, అట్లు కాకుండ, తాను ఏదో ఒకరిద్దరిని తనతో ఉంచుకొని కూర్చుంటే ఇంక ఎల్లకాలము, అయిదేళ్లు కూడా అదేవిధముగా ఉండి పంచాయతీ గ్రామంలోని ప్రజలకుఏమీ ఉపయోగం లేకుండా చేస్తారేమో అనే భయం మాత్రం ఉన్నది కనుక ఈ విషయంలో మంత్రిగారు అటువంటి కట్టుదిట్టాలు ఏర్పాటుచేస్తే, మళ్లీ ఎప్పుడు కూడా ఈ చిక్కులు రాకుండపోతాయి

ఇక, గ్రామసభ అన్నారు అదికూడా సంవత్సరానికి రెండుసార్లు పెట్టవలసిన అవసరం లేదు, Publicగా ప్రజల దగ్గరకు వెళ్లడానికి, పంచాయతీ ప్రెసిడెంటుగాని, సభ్యులుగాని, లేకపోతే, ఇంకెవరైనాగాని ఏదోఒకసారి గ్రామసభఅని అందరిని కూడా సమావేశపరచి, ఆ గ్రామ సభలో అక్కడ ఉన్న పంచాయతీ సమితికి సంబంధించిన Extension officers అందరిని కూడా రప్పించి, గ్రామంలో ఉండే టటువంటి పరిస్థితులు ఆలోచించడం budjet అంగీకారము పొందడము మొదలగునవన్నీ చేయవచ్చు కాని దానికి సమితి ప్రెసిడెంటుగారే preside చేయాలి గాని

పంచాయతీ ప్రెసిడెంటు preside చేయడం మంచిదికాదు, ఎందుకంటే, సహజంగా ఏవో ఆవేశాలు ఉంటాయి ఎప్పడో ఎన్నికలలో ఓడిపోయినందున, చాటున ఉండి ఒకతను ఏవో ఒక కేకతో తగాదా లేవదీస్తాడు వాడు, వీడు ఆ విధంగా అక్కడ కొట్టుకొంటారు, దెబ్బలాటలు జరుగుతాయి అట్లా జరగకుండా, సమితి ప్రెసిడెంటు మాత్రమే preside చేస్తే మంచిది రక్షణ కొరకు ఎవరైనా వస్తే రావచ్చు, కనుక అటువంటి పనిచేస్తే చాలా మంచిదని, సంవత్సరానికి ఒకసారి గ్రామసభను పిలవవలసిందని నేను మనవి చేస్తున్నాను

తరువాత voters list ఉన్నది, ఒక గ్రామంలో ఉన్నటువంటి voters listను, ఉన్న సీట్లును బట్టి భాగిస్తే 150, 160 వస్తాయి, ఆ 160 వోట్లకే సరి పోయేటట్లు ఖచ్చితంగా అసలు జరపాలి గాని, ఆ గ్రామంలో ఏదో ఒక ఇంటి దగ్గర కు వచ్చినతరువాత, ఆయింటిలో 6, 7వోట్లుఉంటే రెండువోట్లుకావలసినప్పడు, మిగతా 5వోట్లుకూడా దాంట్లోకలిపివేసినట్లయితే చాలా చిక్కులువస్తాయని మనవిచేస్తున్నాను మంత్రిగారు నిన్న మాట్లాడుతూ ఒక యింటిలో గనుక 5 వోట్లు ఉంటే ఈ 5 వోట్లు దాంట్లో కలిపి వేస్తామంటున్నారు నిజంగా అటువంటి పరిస్థితులు వస్తే ఆఖరు ఇంటిలో 10, 20 వోట్లుకూడా ఏర్పాటు చేస్తారు ఎన్నికఅంతా తారుమారు అవుతుంది గనుక అటువంటిది లేకుండా లెక్కప్రకారంగా ఎన్నివోట్లువచ్చాయో, ఆలెక్కప్రకారమే వారందరిని కూడా చేర్చి, ఆ ప్రకారంగానే ఆ వ్యవహారం చేయాలి, ఆ యింటిలో 2 వోట్లు తీసుకొనవలసినప్పడు, మిగతా 5కూడా దాంట్లో కలిపివేస్తే, 162 వోట్లు అనుకొన్నచోట, ఇంకొక 5 వోట్లు కలపడమంటే, 167 అవుతాయి ఆ విధంగా అసలు ఎన్నిక తారుమారు అవడానికి చాలా అవకాశాలు ఉంటాయి, నిజంగా tensionగా ఉన్నటువంటి నియోజ వర్గాలలో simgle నియోజక వర్గములో ఒక్కొక్కచోట 2, 3 వోట్లు మాత్రమే తేడాఉండవచ్చు, అటువంటి పరిస్థితులలో గ్రామంలో దురదృష్టవశాత్తు ఫలాని ఇంటిలో అయిపోతూఉంటే, ఆయింటిలో అయిపోతుందని ముందే ఊహించి 20 గాని 25 గాని ఆ యింటిలో చేరుస్తారు అట్లా చేర్చినవి ఉన్నవి ఈనాటికికూడా ఒక నియోజకవర్గంలోని వస్తారుగనుక అటువంటివి ఉన్నవి ఒక గ్రామంలో కమ్మ బజారులో నున్న ఒకయింట్లో హరిజనులను 10 ఇళ్లవారిని తెచ్చి వోటర్సుగా చేర్చారు అటువంటివి దృష్టాంతంగా ఉన్నవి ఇకముందు జరగవనడానికి వీలులేదు. తప్పనిసరిగా జరుగుతుంటాయి అటువంటి పరిస్థితులు కలగకుండ ఖచ్చితంగా రూలు ప్రకారం, లెక్కప్రకారం, ఎన్ని

వస్తువో ఆక్షులో పెట్టారో, అవి అమలు జరపండి అంతేగాని నాలుగయిదు వోట్లు కలుపుతామని ఆఇంట్లో అన్నివోట్లు వేయవద్దు ముందుగా ఆ ఇంట్లో ఏ వోట్లు ఆ నియోజకవర్గంలోకి వెళ్తాయో, ఆ వోట్లే చేర్చండి మిగిలినవాటిని రెండవదానితో చేరిస్తే ఎటువంటి ఇబ్బందులుండవు

ఇందులోని విషయాలు చాల బాగాఉన్నవని వప్పుకొనక తప్పదు కొన్ని అభిప్రాయ భేదాలు ఉండవచ్చును అవి సహజంగా ఉంటాయి ఇప్పుడు తయారుచేసిన చట్టం చాల బాగున్నది ఎటువంటి సందేహాలకు తావులేకుండ ఖచ్చితమైన నిర్ణయం చేసి సక్రమంగా అమలు జరుపవలసినదని మనవి చేస్తూ సెలవు తీసకొంటున్నాను

శ్రీ ఎన్ ప్రసాదరావు — (కమ్మమ్) అధ్యక్షా, ఈ పంచాయతీ బిల్లు ఆంధ్ర ప్రాంతానికి, తెలంగాణా ప్రాంతానికి కలిపి మొదటిసారిగా ఇక్కడ ఆమోదించబడుతోంది అయితే ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన 7 సంవత్సరముల తర్వాత ఈ బిల్లు ఇప్పుడు ఈ రూపం తీసుకొనుట చాలా విచారకరం ఇప్పటివరకు తెలంగాణా ప్రాంతంలో వున్నటువంటి శాసనంగాని, ఆంధ్ర ప్రాంతంలోని శాసనంగాని — వీటి ఆచరణలో వచ్చిన అనుభవాల ద్వారా ఈ బిల్లు సహజంగా రూపొందించాలి ఈ బిల్లు విషయంలో మంత్రిగారు చెబుతూ చాలా సార్లు informal గా, ప్రతిపక్ష నాయకులతో, సభ్యులతో చర్చలు జరిగాయని చెప్పారు దానితోబాటు సెలెక్టు కమిటీలో, రీజియనల్ కమిటీలో చర్చలు జరిగినవి కాని ప్రారంభంలో క్రిందటి శాసన సభకు సమర్పించిన బిల్లుకు, అప్పడు జాయింట్ సెలెక్టు కమిటీ ఆమోదించి, అసెంబ్లీ ఆమోదించకుండ, మళ్ళీ ప్రవేశపెట్టబడిన ఈ బిల్లు, ఆనాటి నుంచి ఈనాటివరకు వచ్చిన పరిణామాలు చూస్తే, retrogressive గా పోయిందితప్ప progressive గా పోలేదని నా అభిప్రాయం తెలియజేస్తున్నాను అటువంటి క్లాజులు ఇందులో వున్నవి సహజంగా ప్రజాస్వామ్యంలో ఒక చట్టాన్ని సవరించేటప్పుడు progressive direction సవరించడానికి ప్రయత్నం చేస్తాము కాని దురదృష్టవశాత్తు ఈ బిల్లు చాల చిక్కులతో కూడినదై ఒక అడుగు వెనక్కు వేసే తీరున ప్రయాణం చేయుట జరుగుతోంది ఆంధ్ర ప్రాంతంవారిక, వారి చట్టంకంటె ఇది కొంత అభ్యుదయకరంగా కనబడటం సహజం కాని తెలంగాణాలో వున్న చట్టాన్ని, ఈ బిల్లులోని విషయాలను చూస్తే దానికంటె ఇది ప్రోగ్రెసివ్ అని చెప్పటకు నాకు సాహసంలేదు ఇప్పుడైనాసరే ప్రతిపక్షాలనుంచి, ప్రభుత్వ పక్షంనుంచి సభ్యులు చేసే సూచనలను కొన్నింటినైనా దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆమోదిస్తే

తప్ప లేకపోతే ఈ బిల్లు మన రాష్ట్రానికి, పంచాయితీ వ్యవస్థకు తీరని నష్టం కలిగిస్తుంది, ఈ బిల్లుద్వారా ఏర్పడే పంచాయితీ వ్యవస్థ మొత్తం తలక్రిందులు కాబోతుందని మనవి చేస్తున్నాను ఇదివరకువున్న పంచాయతీ యూనిట్స్, పంచాయతీ గ్రామాలు, ఈ చట్టం వచ్చిన తరువాత వుండవని మనవి చేస్తున్నాను తెలంగాణాలో ఇదివరకు వెయ్యి జనాభావున్న గ్రామానికి ఒక పంచాయతీ ఏర్పడాలని, దానికి అవసరమైన జనాభాను కేంద్రీకరించడంకోసం రెండు మూడు గ్రామాలను కొన్ని సందర్భాలలో కలిపారు కాని ఈ చట్టం వచ్చిన తరువాత ఎన్ని పంచాయతీ గ్రామాలు మారిపోతవో, అదేవిధంగా ఆంధ్రలో ఎన్ని గ్రామాలు మారిపోతవో చెప్పలేను ఈ బిల్లును శాసనసభ ఆమోదించకముందే, దీని ఆధారంగా కొన్ని జి ఓ లు ప్రభుత్వం ఇప్పటికే issue చేసిందని తెలుస్తోంది ఆ జి ఓ లు ఏమిటో నాకు తెలియదు కాని ఈ క్లాజుల ప్రాతిపదికమీద గ్రామాలను విభజించే కార్యక్రమం, కొన్ని సలహాలు, సంప్రదింపులు, జరిపే కార్యక్రమం, కలెక్టర్సు తుదిరూపం ఇచ్చే కార్యక్రమం, జిల్లా పరిషత్తు స్టాండింగ్ కమిటీలో పెట్టే కార్యక్రమం – process జరుగుతోంది ఈ ప్రాసెస్‌తో మామూలుగా ప్రజలకు ఎట్టి సంబంధంలేదు ఈ బిల్లుకు శాసనసభ ఇచ్చే తుదిరూపం ఏ విధంగా వుంటుందో తెలియకుండానే, జాయింట్ సెలెక్టు కమిటీ రిపోర్టు పైన ఆధారపడి జి ఓ లు ఇస్యూ చేయడం, మొత్తం పంచాయతీ వ్యవస్థను పునరాలోచించమని, ప్రపోజల్సు పంపమని, లేక ప్రకటించడానికి సిద్ధంగా వుండమని ఆదేశించే వాక్కు ప్రభుత్వానికి వున్నదా? శాసన సభను ఆ రూపంలో అగౌరవపరచడం కాదా అని అధ్యక్షులవారిని అడుగుతున్నాను తమరే ఈ విషయంలో నిర్ణయం చేయాలి దానివల్ల అనేకమంది ప్రజలు అడుగుతున్నారు - మా గ్రామం ఎక్కడికో పోతుందిట, మా గ్రామానికి పంచాయితీ వస్తుందిట – ఈ బిల్లులో ఏమి వున్నది చెప్పాలని ప్రజలు అడుగుతుంటే – నేను చెప్పలేను, నాకు తెలియదు అని చెప్తున్నాను కొంతమంది ప్రభుత్వ ఉద్యోగస్థులకు, ఆ ఉద్యోగస్థులకు అందుబాటులోవున్న ప్రభుత్వ పార్టీ సభ్యులకు ఆ విషయాలు తెలియవచ్చును ఇది ప్రభుత్వ పార్టీకి ఉపయోగపడినా, మొత్తం రాష్ట్ర ప్రజాస్వామ్యానికిగాని, మన శాసన సభ గౌరవానికిగాని అది ఉపయోగపడదని తిరిగి పునరాలోచించాలని కోరుతున్నాను ఏ బేసిస్‌లో ఇప్పుడున్న వ్యవస్థను రద్దుచేసి కొత్తగా ఏ బేసిస్‌మీద గ్రామాలు ఏర్పాటు చేస్తారు? సెలెక్టు కమిటీ చర్చలు, మినిట్సులో వున్నవి ఆ చర్చలకు సంబంధించి అనుకూలమైన ప్రొవిజన్సు ఇందులో వున్నవా అని చూస్తే నాకు కనబడుటలేదు వెయ్యి జనాభా వుంటేనే

వారైనా పంచాయతీ ఇవ్వవచ్చును అన్నారు ఒక గ్రామంలో ఒక భాగానికి పంచాయతీ ఇవ్వవచ్చునని రీజియనల్ కమిటీ సిఫార్సు చేసింది ఈ విషయాలన్నీ వుండగా ఈ బిల్లులో పెట్టిన విషయం ఒక్కటే ప్రభుత్వం, లేక కమిషనరు తమ ఇష్టం వచ్చినట్లు ఈ గ్రామాలను ఎటుబడితే అటు చేయవచ్చును అన్నారు అటువంటి అధికారం కమిషనరుకు ఇవ్వడం న్యాయమా? లేక ఆ కమిషనరుకు ఇచ్చే guidance ప్రభుత్వం ఇస్తుంది తప్ప శాసనసభా శాసనంద్వారా ఇవ్వడానికి లేదు అటువంటి ప్రావిజన్ లేదు అటువంటి ప్రావిజన్ కల్పించాలి ఒరిజనల్ బిల్లులోవున్నది-ఒక బేసిస్ వుండాలి 500 గాని, వెయ్యిగాని, జనాభా బేసిస్ లేకపోతే ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వంతోనో, లేక కమిషనరో చేస్తామనుట సరైనదికాదు ప్రభుత్వం రూల్సులో పెట్టినట్లు కొన్నిచోట్ల నాలుగయిదు గ్రామాలు కలిపిగాని, లేక కొన్ని గ్రామాలు రెండుమూడు చేసిగాని లేక ఒక గ్రామం ఒకేవిధంగా వుండవచ్చు అనేది చేయడంవల్లగాని సమితి రాజకీయాల్లో, పరిషత్తు రాజకీయాల్లో దీని ప్రభావం తప్పకుండ వుంటుంది ఆ ఉద్దేశంతో ఈ కార్యక్రమం జరుగుతోంది, కాబట్టి 500 అయినా జనాబా ప్రాతిపదిక పెట్టకపోతే ఎటువంటి గ్రామానికి పంచాయతీ వస్తుందో, ఎటువంటి గ్రామానికి రాదో తెలియదు ఆ షేడ్యూల్ ఇచ్చినట్లుగా 500 జనాభాలోపు గ్రామానికికూడ పంచాయతీ ఇవ్వవచ్చును రెవిన్యూ విల్లేజస్ చూస్తే 50, 60, 70 జనాభాగల విల్లేజస్ వున్నవి అందువల్ల ప్రభుత్వం సీరియస్ గా ఆలోచించాలని కోరుతున్నాను

విల్లేజ్ సర్వెంట్సును disqualify చేయుటకు ఈ బిల్లులో అవకాశం ఇచ్చారు రు 5, 6 consolidated fund నుంచి వారికి వేతనాలుండవచ్చును వారి వేతనం గ్రామ రాజకీయాల్లో వారి పాత్ర వుండటానికిగాని, లేక పంచాయతీ బోర్డును నాశనం చేయటానికిగాని ఉపయోగపడదు పటేలు, పట్వారీలను, వతందార్లను, మున్సబు వగైరాలను చేయవచ్చునుగాని village servant ను disqualify చేయకూడదని మనవి చేస్తున్నాను పంచాయతీ సర్ పంచ్ కు ఎమర్జెన్సీపవర్స్ ఇచ్చారు అసలు పంచాయితీకి వున్న అధికారాలు ఏమిటి అన్న విషయంలో నాకు సందేహం లున్నవి ఈ పంచాయితీ బోర్డుయొక్క తీర్మానాలను సర్ పంచ్ గాని, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గాని ఉల్లంఘించటానికి అనేకమైన ప్రావిజన్స్ కల్పించబడ్డాయి ఇది మన ప్రజాస్వామిక వ్యవస్థకు, పంచాయతీ వ్యవస్థకు సరైందికాదని అభిప్రాయపడుతున్నాను ప్రభుత్వ ఆర్డర్సును యీ సర్ పంచ్ గాని, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గాని - యీ ఎగ్జిక్యూటివ్ అధారిటీస్

బేషరతుగా పాటించాలి కాని ప్రజలచే ఎన్నుకోబడిన పంచాయితీలు చెసే నిర్ణయాలను మాత్రము అమలుజరిపే అవకాశం ఇందులో చాలా తక్కువగావుంది భద్రాచలం పంచాయతీ ఎన్నికల విషయం నేను మనవి చేస్తాను ఇందులో తాత్కాలికమైన ప్రొవిజన్ ఒకటి పెట్టారు – భద్రాచలం, విశాఖపట్నం ప్రాంతాల్లో యీమధ్య పంచాయితీలకు ఎన్నికలు జరిగాయి ఆనాడే మేము ప్రతిపక్షం వైపునుండి "ఆ ఎన్నికలు పాతచట్టం ప్రకారం జరపవద్దని, అందులో రహస్య ఓటింగ్ పద్ధతి లేదని" మనవి చేశాము కాని ప్రభుత్వం ఆలోచిస్తామని చెప్పి చివరకు ఏదో ఆలోచించి ఎన్నికలుమాత్రం జరిపారు ఎన్నికలు జరిపిననాడే ట్రయిబల్ పాపులేషన్‌కు రిజర్వేషన్ లేదని అందువల్ల అనేక గ్రామ పంచాయితీలలో వారు రాకుండాపోయే అవకాశం ఏర్పడిందని చెబితే, వాటిని వచ్చే బిల్లులో పెడతామన్నారు కాని ఈ బిల్లులో వాటికి 1969 దాకా ఎన్నికలు జరపటానికి వీల్లేదని చెబుతున్నారు ఆనాటి ట్రయిబల్ పాపులేషన్‌కు రిజర్వేషన్స్ అడిగితే వచ్చే బిల్లులో ఉన్నదన్నారు ఈ బిల్లుప్రకారం ఆ ప్రాంతంలో ఎన్నికలు జరపమంటే 69 దాకా ఆగాలి అంటున్నారు ఇదేమి న్యాయమని అడుగుతున్నాను వారు వ్రాసిన ఉత్తరంప్రకారం కూడా, మాకు అర్థమైంది ఏమిటంటే - మళ్ళీ కొత్తబిల్లు పాస్ అయిన తర్వాత ఆ ఏరియాల్లోకూడా ఎన్నికలు జరుగుతాయని అనుకొన్నాము కాని ఇందులో వాటి ఎన్నికలు 69 దాకా వాయిదా వేశారు అసలు 5 సంవత్సరాలేగాక, దానికితోడు ఇంకో రెండు సంవత్సరాలు వాటికి ఎన్నికలు వాయిదా వేయటం ఏమాత్రం న్యాయంకాదని మనవి చేస్తున్నాను టౌన్ షిప్స్‌గురించి, న్యాయ పంచాయితీలు గురించి యీ బిల్లులో పేర్కొన్నారు టౌన్ షిప్స్ ఏర్పాటు చేయటమన్నది కొత్త ఐడియా ఇది ఏ రూపంలో వచ్చిందో నాకు తెలియదు కొంతమంది సభ్యులు మాట్లాడుతూ కొత్తగూడెమునకు, విజయపురికి యీ టౌన్ షిప్ పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి వున్నట్లు వెల్లడిచేశారు ప్రభుత్వానికి ఆ ఉద్దేశం వున్నదో లేదో నాకు తెలియదు ఈ టౌన్ షిప్ ఐడియా - ఇప్పుడే మొదటిసారి ప్రభుత్వానికి వచ్చిన ఐడియా ఈ మొదటిసారి వచ్చిన ఐడియాను శాసనసభలో ఒక పెద్ద పంచాయితీ బిల్లులో తీసుకువచ్చి పెట్టటం అన్నది మొదటితప్పు దానికి కావాలంటే వేరే శాసనం చేయాలనే ఆలోచన శాసనసభకు వస్తే వేరే రకంగా ఆలోచించవచ్చును గాని - అది ఇందులో కలగా పులగం చేయటం సరైందికాదు అసలు యీ టౌన్‌షిప్ అనే ఐడియా మనకు అవసరంలేదు పైగా యీ రీజినల్ కమిటీ సవరించినదాని ప్రకారం ఏదైనా ఒక స్పెషల్ ఇంపార్టెన్స్

ఉన్నవాండ్లలో టౌన్ షిప్స్ పెట్టాలన్నారు ఏమిటీ స్పెషల్ ఇంపార్టెన్సు? అది నాకు తెలియకుండానే టౌన్ షిప్ ఐడియాకు నన్ను ఓటు వేయమంటే, నన్ను అంగీకరించమంటే, అది సాధ్యంకాదు ఇవ్వాళ మన రాష్ట్రంలో ఉన్న పంచాయితీల చట్టం క్రిందనో, మునిసిపాలిటీల చట్టంక్రిందనో కొత్తగా డెవలప్ అవుతున్న ఏరియాలుగాని లేక స్పెషల్ ఇంపార్టెన్సు వున్న ఏరియాలుగాని ఏర్పాటు చేయాలి వాటికోరకు మూడవయాక్టు మనకు అవసరంలేదు. టౌన్ కమిటీలు అన్నవి తెలంగాణా యాక్టులో ఉంటే, వాటినికూడా మనం రద్దుచేసుకొన్న పరిస్థితిలో - స్పెషల్ ఇంపార్టెన్సు పేరుతో టౌన్ షిప్స్ ఐడియాను యీ పెద్ద పంచాయతీ బిల్లులో ఇరికించి దానిని హాఠాత్తుగా పేజీలమధ్య పెట్టి పాస్ చేయించుకొనే ప్రయత్నం విరమించమని మనవి చేస్తున్నాను తెలంగాణా యాక్టులో న్యాయపంచాయితీలకు సంబంధించిన క్లాజులున్నవి కాని తెలంగాణాలో వీనిని అమలు జరపలేదు ఎందుకు అమలు జరపలేదంటే- వాటిని అమలు జరపగలిగిన పరిస్థితి - ఆ బేసిస్ యీనాడు గ్రామాలలో లేదు అసలే పంచాయితీలు నడపటానికి కావలసిన విజ్ఞానము, స్థాయి లేనటువంటి గ్రామాలలో ఇటువంటి న్యాయపంచాయితీలు పెట్టి, వాటికి యీ సివిల్, క్రిమినల్ జూరిస్ డిక్షన్ ఇచ్చి, వాటిపై ఇప్పుడే యీ బాధ్యత పెట్టినట్లయితే, దానివల్ల గ్రామాలలో వాతావరణం చెడిపోతుంది తప్ప బాగుపడదు ప్రభుత్వం గ్రామాలలోవున్న పరిస్థితులు అర్థం చేసుకోవాలి తెలంగాణా ప్రాంతంలో 5 సంవత్సరాలు న్యాయపంచాయితీలను అమలు జరపలేకపోయిన తర్వాత — ఇప్పుడు మళ్ళీ కొత్తగా మొత్తం రాష్ట్రమంతటా అమలు జరపాలనే ఉద్దేశంతో తొందరపడి న్యాయ పంచాయితీల జోలికి పోవద్దని మనవి చేస్తున్నాను తెలంగాణా యాక్టులో సర్ పంచ్ లను రహస్య బేలట్ ద్వారా ఎన్నుకొనే పద్ధతి వుంది - కాని ఇప్పుడు గవర్నమెంట్ నిర్ణయించిన పద్ధతిలో జరుగుతుంది అన్నారు, అట్లాగాక అదికూడ సీక్రెట్ బేలట్ ద్వారా నడపాలని దానికి మన చట్టంలోనో ప్రొవిజన్ కల్పించాలని కోరుతున్నాను ఇంకా ముఖ్యమైన విషయాలు ఉన్నా - టైం లేనందువల్ల విరమిస్తున్నాను

శ్రీ జి వెంకటేశ్వర్లు — అధ్యక్షా, ప్రణాళికా మంత్రిగారు ప్రవేశపెట్టిన గ్రామ పంచాయితీ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను నా నియోజకవర్గంలోని రామిరెడ్డిపల్లి పంచాయితీ - వెంకటాపురం, లింగగూడెం, కాకరవాయి, తొండగిడిపాడు - యీ పంచాయితీలో వెయ్యిమంది జనాభాగాని, వెయ్యి రూపాయల

ఆదాయంగాని లేనిపక్షంలో, ఇవి ఎందుకు తొలగించకూడదు? అనే ఆదేశం జిల్లా పరిషత్ నుండి సమితికి వచ్చినవెంటనే ఆ గ్రామాలలో, ఆ పంచాయితీ ఏరియాలలో ఉన్న గ్రామస్థులు, రైతాంగం చాలా ఆందోళన చెందింది ఇంతకుముందు ఉన్న పంచాయితీని యీరోజు రద్దుపర్చడమంటే చాలా కష్టమైన సమస్య ఈ గ్రామాలు తీసుకువెళ్ళి ఇంకో గ్రామంలో కలపటంవల్ల యీ రైతులు అభివృద్ధి చేసుకొనే కార్యక్రమాలు కుంటుపడతాయి అందువల్ల యీ వెయ్యి జనాభా ఉండాలనే నిబంధన గురించి ప్రభుత్వం తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను తెలంగాణాలో 500 జనాభాకు ఒక పంచాయితీ అంటూఉంటే – ఆంధ్రలో వెయ్యిమంది జనాబా ఉండాలనే నిర్ణయం ప్రభుత్వం తిరిగి ఆలోచించవలసిన పరిస్థితి ఉంది కనీసం ఆంధ్రలో ఒక్కొక్క పంచాయితీలో 750 జనాభా ఉంటే సరిపోతుందని మార్చేందుకు ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను

షెడ్యూల్డుకాస్టు, షెడ్యూల్డు ట్రయిబ్స్‌వారు గ్రామాలలో 50 మందికి పైబడి ఉంటే, పంచాయితీలలో వారికి సీట్లు ఇవ్వటానికి అవకాశం కలుగుతుందని యీ బిల్లులో సూచించారు అందుకు ప్రభుత్వానికి నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను ఈ సెన్సస్ లెక్కల ప్రకారం షెడ్యూల్ ట్రయిబ్స్ వారికి గ్రామ పంచాయితీలలో సీట్లు అందాలంటే చాలా కష్టమైన సమస్య 1951 సెన్సస్ లెక్కల ప్రకారం కృష్ణాజిల్లాలో షెడ్యూల్ కాస్ట, షెడ్యూల్ ట్రయిబ్స్‌వారు 2,799 మంది, 1961 సెన్సస్ లెక్కల ప్రకారం 37 వేల చిలర ఉన్నట్లు తేలింది షెడ్యూల్ కాస్టు షెడ్యూల్ ట్రయిబ్స్‌వారి జనాభా లెఖ్ఖలో కొంత గూడుపురాణీ ఉంది మా షెడ్యూల్డు ట్రయిబ్స్‌వారి లెక్కల సేకరణ సక్రమంగా చేయటంలేదు ఊరికి దాపులో అక్కడక్కడ గుడిసెలు వేసుకొని ఉండటంవల్ల, వీరిని సరిగా లెక్కలోనికి తీసుకోరు నా నియోజకవర్గంలో నవాబుపేటలో దాదాపు 100 మంది షెడ్యూల్డు ట్రయిబ్స్ ఉన్నారు కాని 61 సెన్సస్ లెక్కల ప్రకారం ఆ గ్రామంలో 8 మందే ఉన్నారని ప్రకటించారు అటువంటి అన్యాయాలు, అక్రమాలు మా షెడ్యూల్డు ట్రయిబ్స్‌వారికి జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. 61 సెన్సస్ లెక్కల ప్రకారం – రేపు పంచాయితీ ఎలక్షన్స్‌లో- ఆ గ్రామాలలో తగినంతమంది షెడ్యూల్ ట్రయిబ్స్ లేరని చెప్పి వారిని పంచాయితీలలోకి రాకుండా చూస్తే చాలా కష్టమైన పని అవుతుంది అందుచేత ముందు గ్రామాధికారులచే ఆయా గ్రామాలలో షెడ్యూల్డు ట్రయిబ్స్ ఎంతమంది ఉన్నారో లెక్క తేల్చుకొంటే తప్ప – లేకపోతే, రేపు రాబోయే పంచాయితీలలో

చాలామంది షెడ్యూల్డు ట్రయిబ్స్‌వారికి అన్యాయం జరుగుతుంది అందువల్ల ప్రభుత్వం దీనిని గురించి ఆలోచించాలని కోరుతున్నాను ప్రభుత్వంవారు మెట్ట తాలూకాలలో ప్రతి కుటుంబానికి 2000 రు॥ బావుల నిమిత్తం అప్పుగా యిస్తూ, బావి పూర్తి అయిన తర్వాత ఆ రైతుకు 750 రు॥లు సబ్సిడీ ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయము మెట్ట తాలూకాలలో ఉన్న రైతాంగం (మా నందిగామ జగ్గయపేట తాలూకాలు మెట్ట తాలూకాలు) యీ బావులు త్రవ్వుకొని, వాటిద్వారా నీరు భూములకు సప్లయి చేసుకొని, పంటలు పండించుకొనే స్థోమత ఇచ్చినందుకు హృదయపూర్వకంగా యీ ప్రభుత్వాన్ని నమస్కరిస్తున్నాను కనీసం 1-1/2 ఎకరాలుఉన్న షెడ్యూల్డు ట్రయిబ్స్ వారికి యీ బావి దొరికే సౌకర్యం కల్పించాలి అలాగే 2 ఎకరాలు ఉన్న షెడ్యూల్ కాస్టువారికి యీ బావులు ఇచ్చే ఏర్పాటు చెయాలి బావు లివ్వడానికి 5 ఎకరాలు, 10 ఎకరాలు ఉండాలంటే, యీ షెడ్యూల్డు ట్రయిబ్స్, యీ షెడ్యూల్డుకాస్టు వారికి చాలా కష్టమైన సమస్య అవుతుంది భూమి వేల్యూ మా ప్రాంతంలో ఎకరం 5 వేలు, 10 వేల రు॥లు ఉంది రైతాంగానికి 750 రు॥ సబ్సిడీ ఇస్తున్నారు కాబట్టి షెడ్యూల్డుకాస్టువారికి 10 వందల రు॥లు షెడ్యూల్డు ట్రయిబ్స్‌వారికి 15 వందల రు॥లు సబ్సిడీ ఇస్తే, వీరు అభివృద్ధిలోకి రావటానికి అవకాశం ఉంటుంది అదికూడా ప్రభుత్వం ఆలోచించమని కోరుతున్నాను

సమితులలో 200 కి మూడు రూపాయలు scheduled tribes వారికి యివ్వాలని, 100కి 13 రూపాయలు scheduled castesవారికి యివ్వాలని ప్రభుత్వం G O అమలు పరచినది కాని ఈ రోజున కృష్ణాజిల్లాలో ఏ పంచాయతీ సమితిలో అయినాసరే scheduled tribs వారికి ఒక్క నయాపైస అయినా ఖర్చుపెట్టలేదు నందిగామ పంచాయతీ సమితిలో 63-64 సంవత్సరమునకు రు 5,11,420 లు ఖర్చు పెట్టారు 100కి 3 రూపాయల చొప్పున scheduled tribes వారికి యిస్తే రు 15,342 చిల్లర నందిగామ బ్లాకులో దాదాపు 36 గ్రామాలకు వర్తించేది కాని scheduled tribs వారికి ఏమీ యివ్వలేదు వారిని చాల నష్టపరచడం జరిగింది 1961-62లో G O pass అయినది 61-62లో యివ్వలేదు 62-63లో యివ్వలేదు 63-64లో యింతవరకు scheduled tribs వారికి ఈ అవకాశం దొరకలేదు ప్రభుత్వంవారు వెంటనే ఆ సమితులకు ఆదేశాలు పంపించి తెలుసుకోవలసిందని కోరుతున్నాను పంచాయితీ గ్రామాలలో scheduled tribes, scheduled castes 50 మందికి పైబడి జనాభా ఉంటే ఒక reservation seat యిస్తున్నారని చెప్పారు న్యాయపంచాయతీలలోకూడ scheduled tribes

వారికి scheduled castes వారికి ఈ అవకాశం కలిగించే ఏర్పాట్లు చేయవలసిందని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను 1961 census లెక్కలలో scheduled tribes వారికి సంబంధించి కొన్ని గ్రామాలలో తేడాలు ఉన్నాయి పంచాయతీ ఎన్నికలు జరపబోయేముందు గ్రామాధికారులకు ఆదేశంయిచ్చి, ఆ జనాభా లెక్కలు సరిచేయించి ఎన్నికలు జరిపించవలసిందిగా కోరుతున్నాను ఈ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి హృదయపూర్వక ధన్యవాదాలు అర్పిస్తున్నాను

శ్రీ సి డి. నాయుడు — అధ్యక్ష మహాశయా, పరిపాలన అనేది ఒక్క రాజకీయాలతోనే కాదు, ప్రజలయొక్క ఆర్థిక పరిస్థితులతో కూడ సంబంధించి ఉన్నదని గుర్తించాలి. గత కొన్ని సంవత్సరాలుగా మనకు పంచాయతీల అనుభవం ఉన్నది మనం గ్రామీణులను కలుసుకున్నప్పుడు మీకు పంచాయతీలు ఏర్పరిచాము మీకు ఓటు యిచ్చాము, secret ballet కల్పించాము అని చెప్పుకుంటే మా ఆర్థిక పరిస్థితులు ఏవిధంగా ఉన్నవో గుర్తించారా అనే ప్రశ్న రాక తప్పదని నేను ఉద్దేశ్య పడుతున్నాను కొన్ని సందర్భాలలో మనకు నమ్మకం లేకుండానే కొన్ని పరిస్థితుల వల్ల కొన్ని విషయాలను ప్రవేశపెట్టడం జరుగుతూ ఉంటుంది మనకు అనుభవంలో నిష్ప్రయోజనంగా కన్పించినా పట్టుదలతో pursue చేయడం జరుగుతూ ఉన్నది మన ఆశయాలు ఆలోచనలు గొప్పవిగా ఉన్నా అవి theritical గానే ఉండిపోవడం జరుగుతూ ఉన్నది ఒక్కొక్కప్పుడు ప్రవేశపెట్టిన తరువాత ప్రతిష్టకు భంగమని ఉపసంహరించుకోకుండా ఉండడం జరుగుతుంది ఈ బిల్లులో కూడ ప్రభుత్వంవారు చక్కగా గుర్తించి యిటువంటి ఆశయాలకు ఉద్దేశ్యాలకు ప్రధానస్థానం యివ్వకుండా ప్రజలయొక్క ఆర్థిక పరిస్థితిని ఏవిధంగా మార్చగలమనే ఉద్దేశ్యాన్ని ఎక్కువగా గమనించాలని నేను కోరుతున్నాను ఈ బిల్లు pass చేసి దానికి ముందు మనం ఒక విషయం గట్టిగా ఆలోచించాలి మనం యిప్పుడు ప్రయత్నించేది, ఏదో ఒక substance నో ఒక matter నో మన నైపుణ్యాన్ని గొప్పతనాన్ని చూపి ప్రతిబింబం తయారు చేసేదికాదు ప్రజానీకాన్ని గుర్తుంచుకొని వారియొక్క tendencies వారియొక్క natural reactions గుర్తుంచుకొని మనం ఈ బిల్లును pass చేయాల్సి ఉన్నదనేది ప్రభుత్వం గుర్తించాలని నేను కోరుతున్నాను ఈ బిల్లులో గ్రామసభను ఏర్పరిచారు గ్రామసభగురించి తెలంగాణా ప్రాంతంలో ఉండేవారికి కొంతఅనుభవం ఉన్నది గ్రామసభ సంవత్సరానికి రెండు దఫాలు సమావేశపరచేదానికి సాధ్యం

అవుతుందా అని ఆలోచించాలి గ్రామాలలో ఉండే ప్రజలకు ప్రతిదినము ప్రతిగంట వారియొక్క కర్తవ్యాలను చూచుకోడానికి సరిపోతుంది కాబట్టి ఈ విధంగా రెండు దఫాలు ఓటర్లందరు సమావేశం కావడానికి అవకాశం లేదు ఇది సాధ్యంకాని విషయం అని మన అనుభవం చెప్తూనే ఉన్నది కాని ఒక సందర్భంలో మాత్రం అటువంటి సమావేశాలకు అవకాశం ఉన్నదని నేను అనుకుంటున్నాను పంచాయతీలలో రెండు rival parties ఉంటే ఆ రెండు rival parties ఉద్రేకంతో ఉత్సాహంతో వారి వారి మనుష్యులందరినీ ప్రోగుచేసి ఒకచోట చేర్పించవచ్చు కాని ఆ ఆశయాలకు, ఆ ఉద్దేశ్యాలకు తావులేకుండా ఉద్రేకాలకు ప్రమాదానికి దారి తీస్తుంది పంచాయతీలు, గ్రామసభ tyranny clubsగా తయారు కావచ్చు ఇటువంటి గ్రామసభలవల్ల పంచాయతీలలో ఉండే వివాదాలు, ద్వేషాలు గ్రామ సభలోని ప్రతి వ్యక్తికి చెందుతుంది గ్రామాలలో కక్షలు వ్యక్తులమూలంగా కూడ ఏర్పడే పరిస్థితి ఉన్నదని చెప్పకతప్పదు ప్రభుత్వంలోగాని Rulers and the ruled, అని రెండు మాటలు ఉన్నవి Ruled అనేది ఎక్కువమంది ఉంటారు Rulers అనేది తక్కువగా ఉంటారు ఈ విధంగా గ్రామసభలు ఏర్పరచి అందరిని రాజకీయాలలో పాల్గొనే విధంగా చేసినందువల్ల అందరు rulers అయి rule చేయబడే వారు తక్కువ మంది ఉంటారు కాబట్టి రాజకీయంగాకూడ ఈ పరిస్థితి దెబ్బతినే దానికి అవకాశం ఉన్నదని నేను అనుకుంటున్నాను Minimum Government, Maximum benefit to the people అనే శీర్షిక పైన ప్రభుత్వాన్ని నడిపించి ఎంతవరకు అవసరమో అంత జోక్యం కల్పించుకొని ఆర్థిక పరిస్థితిని ఎక్కువ చేసేదానికి ప్రభుత్వం ప్రయత్నం చేసినప్పుడే దేశంలో ముఖ్యంగా వెనుకబడిన జాతులలో పేదవారిలో కొద్దో గొప్పో శాంతి సౌఖ్యం సంతోషం ఏర్పరచే పరిస్థితి ఉంటుంది గాని ఈ విధంగా politicalగా ప్రతి ఒక విషయం కూడ పంచాయతీల మూలకంగా తమ పార్టీని బలపరచుకొనే దానికి ప్రయత్నించిన నాడు దేశంలో శాంతి ఉండదు దేశంలో సౌభాగ్యం ఉండదు అర్థికాభివృద్ధి చేకూరదనే విషయాన్ని నమ్మినవారందరు గుర్తుంచుకొని ఆ ఆశయంతో ప్రయత్నించాలని నేను అనుకుంటున్నాను ప్రభుత్వం నడపడానికి డబ్బు అవసరం అదేవిధంగా పంచాయతీ రాజ్యం ఏర్పడాలంటే పంచాయతీలను పెట్టాలంటే, పంచాయితీలు అభివృద్ధి కావాలంటే, వాటికికూడ డబ్బు అవసరం అనేమాట ఈ బిల్లులో కన్పించడంలేదు ఈ బిల్లులో యింకా అనేక కార్యక్రమాలు చేర్చబడినాయి 27 కార్యక్రమాలు ఒక పంచాయితీ చేయవచ్చునని కూడ యిందులో చేర్చ

బడి ఉన్నది అటువంటి కార్యక్రమాలు చేయడానికి ఎంత డబ్బు అవసరం అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని నేను అనుకుంటున్నాను Projects Evaluation Committee వారుకూడ గుర్తించారు సంవత్సరానికి 160 నుంచి 180 రూపాయలు వస్తుందని చెప్పారు ఈ 160 రూపాయలు 180 రూపాయలతో ఎటువంటి కార్యక్రమములు చేయవచ్చును ? పంచాయితీబోర్డు ఒక clerk ను పెట్టుకోనేదానికి కూడ అవకాశంలేదు ఇటువంటివి 27 కార్యక్రమాలు పెట్టి డబ్బు సహాయం చేయకపోతే, డబ్బు పంచాయితీలో లేకపోతే ఆ కార్యక్రమం ఏవిధంగా జరుగుతుంది ? పంచాయితీని నిందించినందువల్ల ఏమి ప్రయోజనం ఉన్నదనేదికూడ గుర్తించాలి

ఇందులోయింకా అనేక విధాలైనా పన్నులను చూపిస్తున్నారు హౌస్‌టాక్సు, లాండ్‌టాక్సు, స్టాంపు డ్యూటీ మొదలైనవి ఈనాడు సామాన్య ప్రజానీకం ఏమాత్రం కూడా భరించలేని స్థితికి యీ పన్నులు పెరిగి పోయాయనే విషయం అందరికే తెలిసినదే, పంచాయితీ లెవెల్‌లో యింకా యీ పన్నులు విధిస్తే, వారేవిధంగా బ్రతకగలరో ఒక్కసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను ఈ పన్నులన్నీ వసూలు చేసినా 40), 500 రూపాయిలకంటే ఎక్కువ ఆదాయం రాదని నావుద్దేశం అటువంటప్పుడు వీటిని యీ విధంగా చిన్న పంచాయితీలుగా నిర్ణయించే బదులు, పెద్ద పెద్ద పంచాయితీలుగా ఏర్పాటుచేసి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును నియమించి అనుభవంతో ఒక ప్రోగ్రాం ప్రకారం పరిపాలన సాగించుకుంటూ వెడితే కొద్దోగొప్పో ప్రయోజనకరంగా వుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను ఈ విషయాన్ని గుర్తించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను, ఈనాడు ప్రపంచములోని అన్ని దేశాలలోను పంచాయితీ విధానం అమలులోవున్నది అన్ని దేశాలలోను లాండ్ రెవిన్యూను పంచాయితీలకే యిస్తున్న విషయం మన ప్రభుత్వానికి తెలుసుననుకుంటాను క్రిందినుండి అభివృద్ధి జరగాలంటే లాండ్ రెవిన్యూ తప్పక పంచాయితీలకు యివ్వవలయునని ఈమధ్య లండన్ 'స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్' నుండి ఒక లేడీ ప్రొఫెసర్ ఆర్థికశాస్త్రవేత్తగా తన అభిప్రాయాన్ని వ్రాసినది Local Self Government Ministers Conferenceలో ఇదే విధంగా అభిప్రాయపడ్డారు టాక్సేషన్ ఎంక్వయిరీ కమిటీవారు కూడా 1951లో జరిగిన సమావేశంలో యీ విధంగా అభిప్రాయపడ్డారు Local finances representing 15 per cent of the land revenue should be allotted to the Panchayats

ఈ విధంగా అనేక పెద్దపెద్ద కమిటీలు లాండ్ రెవిన్యూ నుండి 15% పంచాయితీలకు యిస్తేనేతప్ప అభివృద్ధి జరగదని గుర్తించాయి. సిఫార్సు చేశాయి ఇది కొన్నిచోట్ల అమలు జరుగుతున్నదికూడా ఉదాహరణగా చెప్పాలంటే బొంబాయి రాష్ట్రములో 30% పంచాయితీలకు యివ్వబడుతున్నది మైసూరులోకూడా లాండ్ రెవిన్యూ పంచాయితీ కలెక్టు చేసె కొంత పర్సంటేజ్ తీసుకుంటున్నది కాబట్టి పెద్ద పంచాయితీలను ఏర్పాటుచేసి, వారికి ఆదాయాన్ని చూపించి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ని నియమించి యీ కార్యక్రమాలను కొనసాగించినట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను లేదా లాండ్ రెవిన్యూనుండి కనీసం 15% అయినా పంచాయితీకు యిచ్చి యీ కార్యక్రమాలను నిర్వహించమంటే కొంతవరకు బాగుంటుందిగాని, ఆదాయం లేకుండా నిర్వహించవలసిన కార్యక్రమాలను మాత్రం ఎన్నో చూపించడం సమంజసం కాదని నేను అనుకుంటున్నాను.

ఇంకొకవిషయం. ఇందులో న్యాయపంచాయితీల స్థాపనగూర్చి కూడా వున్నది న్యాయస్థానాన్ని ప్రత్యేకంగా వుంచాలి జుడిషియరీని 'above all parties and persons'గా వుంచాలి జుడిషియల్ జడ్జిమెంటును without fear or favour, without ill-will or affection should be tendered. అనే విషయాన్ని ప్రభుత్వం చక్కగా గుర్తించి ఆ విధంగా ఏర్పాటు చేయబడేట్లు చూడాలి అనేక పార్టీలకుచెంది ప్రజలచే ఎన్నుకొనబడి వచ్చినవారు ఏవింగా యిందులోవుంది న్యాయాన్ని చెకూర్చగలర నే విషయం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను ప్రభుత్వం అసలు అక్కడ న్యాయం చేకూరుతుందని భావిస్తున్నదా అని నేను అడుగుతున్నాను ప్రతి రోజూ మేము యిటువంటి ఉదహారణలు అనేకం చూస్తున్నాం పంచాయితీనుండి మాజిస్ట్రేటు కోర్టుకు మార్చడం, అక్కడనుండి మునిసిఫ్ కోర్టుకు మార్చడం ప్రతిదినం జరుగుతూనే వున్నది కాబట్టి ఈ అనుభవంతో చూసినప్పుడు రాజకీయవాదులతో న్యాయస్థానాలు ఏర్పాటు చేయడం న్యాయంకాదని మనవి చేస్తున్నాను కొన్నిదేశాలలో న్యాయస్థానాలు వుండేచోట ఒక చిహ్నం వుంటుంది ఒక గుడ్డివాడు, అతని ఒక చేతిలో కత్తి మరొక చేతిలో బాలెన్స (త్రాసు) వుంటాయి దీని అర్థం — న్యాయస్థానంలోవుండే వాడు గుడ్డివాడుగా, ఎవరితోనూ సంబంధం లేనివాడుగా వుండాలి, వ్యక్తులకు పార్టీలకు అతీతంగా

న్యాయాన్ని, ధర్మాన్ని నెలకొల్పడానిని న్యాయస్థానం వున్నదని సూచన, కనుక యీ విధంగా న్యాయాన్ని చేకూర్చాలంటే యిది పార్టీవిధానాలకు అతీతంగా వుండే పద్ధతిలో వుండాలని కనుక యీ విషయాన్ని ప్రభుత్వం తిరిగి పరిశీలించాలని మనవి చేస్తున్నాను

పంచాయితీల జనాభాను అనుసరించి యీ అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాలను ఏర్పాటు చేస్తున్నారు మన రాష్ట్రంలో తిరుపతి హిల్స్‌పై ఒక పెద్ద గ్రామం వున్నదనే విషయం అందరికీ తెలుసు దాని పేరు తిరుమలై గ్రామం అక్కడవున్న నాలుగువేల జనాభాలో రెండువేల వోటర్సు వుంటారు మరి, అక్కడ పంచాయతీని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి ఏమి అభ్యంతరము వున్నదో నాకు అర్థం కావడం లేదు అనేకసార్లు ఈ ప్రభుత్వానికి పెటిషన్లమూలంగాను, యితర విధాలుగాను తిరుమలై హిల్సుపై గ్రామస్థులందరూ చేరి తెలుపుకొనడం, గవర్నరుగారికి కూడా అక్కడ పంచాయితీని ఏర్పాటు చేయమని పెటిషన్ యివ్వడం జరిగింది— కాని, యింత వరకు అక్కడ పంచాయితీని ఏర్పాటు చేయలేదు. నిజంగా పంచాయితీ పరిపాలనా విధానంలో నమ్మకంవుంటే, మరి ఎందువలన అక్కడ ఏర్పాటు చేయడంలేదో తెలియడంలేదు మంత్రిగారు ఈ విషయంపై దీర్ఘంగా యోచించమని, అక్కడ కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో వారు పరిపాలన సాగించుకొనడానికి అవకాశము నివ్వమని కోరుతూ, ఈ అవకాశము నిచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలియజేస్తూ యింతటితో శెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఇ బసప్ప — (మదూర్) అధ్యక్షమహాశయా, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన ఏడుసంవత్సరముల తర్వాత ఈనాడు యీ సమస్య యీచట్టమును తీసుకువస్తున్నందుకు ప్రభుత్వమునకు ధన్యవాదములు తెలుపుతూ, ఈ సందర్భములో కొన్ని సూచనలు చేయదలచుకున్నాను ఈ చట్టంద్వారా గ్రామ పంచాయితీలకు ఎక్కువ అధికారాలు, ఎక్కువ కార్యక్రమాలు వస్తాయి, అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపున్నాను ఇందులో గ్రామ పంచాయితీలు, న్యాయపంచాయితీలు, గ్రామసభల ఏర్పాటు వున్నది మరియు రెవిన్యూలో 30% వసూలుచేసే అధికారముకూడా పంచాయితీ కమిటీలకు యివ్వడం జరుగుతున్నది గ్రామంలోని చిన్న పెద్ద నేరాలకు న్యాయపంచాయితీల ద్వారా తీర్పు యిప్పించడానికి ప్రయత్నిస్తున్నారు వికేంద్రీకరణ సిద్ధాంతముపై

ఆధారపడి యిందులో ఎక్కువ అధికారాలు పంచాయితీలకు యివ్వడం జరుగుతున్నది అందువల్ల కూడా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను

ఆయా గ్రామపంచాయితీలో సర్పంచులుగాని, యితరులుగాని యీ చట్టములోని సూత్రాలను అర్థంజేసుకొనడానికి అధికారులయొక్క సహాయం, సలహాకూడా అవసరం ఎందుకంటే పంచాయితీ సమితులలో ఎన్నుకొనబడేవారిలో ఎక్కువమంది చదవుకొన్న వారు కాదు కాబట్టి యీ సూత్రాలను అర్థంచేసుకునే సందర్భంలో ఆఫీసరుయొక్క సలహాసహాయం ఎంతయినా అవసరమని నేను మనవిచేస్తున్నాను సరియైనపద్ధతిలో సలహాలుయిస్తూ అధికారులు మార్గం చూపించిననాడే యీచట్టంలో మనంపొందుపరచే సూత్రాలన్నీ జయప్రదంగా అమల్లోకి వస్తాయని భావిస్తున్నాం

అలా చేయలేకపోతే ఇందులోవున్న పనులు, అధికారాలు, అన్నీకూడ నిష్ప్రయోజనం కాగలవని నేను భావిస్తున్నాను ప్రభుత్వం అప్పుడప్పుడు సలహాలిచ్చుటకు అధికారులను తగిన సంఖ్యలో వుంచాలని నేను భావిస్తున్నాను అధికారులు అనధికారుల మధ్య సన్నిహితత్వము, సహకారము వుండాలి అధికారులు ఒకవిధంగా అనధికారులు యింకొక విధంగా వ్యవహారాలు చేస్తే బాగుండదు అధికారుల సలహా ఎక్కువ అవసరమని నేను గ్రహిస్తున్నాను అది వికేంద్రీకరణ అమలుచేయడానికి మార్గం అవుతుంది నిన్న మంత్రిగారు తమ ప్రసంగంలో బ్లాకుల పునర్విభజనకొరకు హై పవర్ కమిటీని వేసేటట్లు చెప్పారు. వికేంద్రీకరణ ప్రాతిపదికపైన యీ సూచన చేసినట్లు కనబడదు. హై పవర్ కమిటీద్వారా అధికారం కేంద్రీకరించడానికి – ప్రభుత్వం మార్గం తప్పిపోతున్నదని నేను గ్రహిస్తున్నాను. వికేంద్రీకరణ ప్రాతిపదిక ననుసరించే కదా 60 వేల జనాభాకు ఒక బ్లాకు ఏర్పాటు చేసినది గ్రామ పంచాయతి కమిటీలకు, బ్లాకు సమితులకు అధికారులు చట్టాన్ని ననుసరించి, రూల్సు ననుసరించి, వ్యవహారాలు జరిపించడానికి సలహాలు యిస్తున్నారు బ్లాకులను తగ్గించి అధికారుల సంఖ్యను తగ్గిస్తే ఎట్లా జరుగుతుంది? తాలూకాలో 150 గ్రామాలకు, లక్ష, 80 వేల జనాభాగల ప్రాంతాలకు ఒకే బ్లాకు వుంచినట్లయితే అన్ని గ్రామాలలోవున్న పంచాయతీ కమిటీలకుగాని, బ్లాకు సమితులకుగాని అధికారులు ఏవిధంగా సలహా యివ్వగలుగుతారో నాకు అర్థం కావడంలేదు అధికార కేంద్రీకరణ ధోరణిలో ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అనే సందేహం దీనినిబట్టి కలుగుతోంది ఎప్పటికీ అట్లా చేయకూడదు ఈ బ్లాకులు 4-6 సంవత్సరాలనుంచి వచ్చాయి తాలూకా హెడ్‌క్వార్టర్సులో కొన్ని, తాలూకా హెడ్ క్వార్టర్సు లేనిచోట కొన్ని బ్లాకులు వున్నాయి హెడ్ క్వార్టర్సులోవున్న బ్లాకులు కావలసిన సౌకర్యాలు కలుగజేసుకున్నాయి తరువాత ఏర్పడిన బ్లాకులు ఇంకా పనులు

చేసుకోలేక పోతున్నాయి. ప్రభుత్వం ఏ దృక్పథంతో, ఏ ప్రాతిపదికతో యీ బ్లాకులను తగ్గించే ఆలోచన చేస్తున్నది? తాలూకా హెడ్ క్వార్టర్సులో తహశీలు ఆఫీసు సిబ్బంది వున్నది సమితులు ఏర్పడకముందు సంవత్సరాలనుంచీ అన్ని పనులూ వారే చేసేవారు హెడ్ క్వార్టర్సులో లేని బ్లాకులు తీసేయాలంటే నాకు అర్థం కనబడుట లేదు ఇది వికేంద్రీకరణమో లేక కేంద్రీకరణమోనాకు తెలియడంలేదు ఈ బ్లాకులను తగ్గించాలన్న సూచన సమంజసమైనది కాదని నేను భావిస్తున్నాను ఇప్పుడున్న బ్లాకులను, సిబ్బందిని యథాతథంగానే వుంచాలి పంచాయతీ కమిటీలకు, సభ్యులకు, సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు సరైన మార్గాలు చూపించటానికి సలహాలు యిచ్చి సక్రమమైన మార్గాలలో నడపడానికి ఆఫీసరుల అవసరం వున్నది పంచాయతి కమిటీలలో చదువుకొన్న వారు కొంతమంది వుంటారు అటువంటిచోట సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు పనూలు చేసిన ధనమంతా వారే కాజేస్తున్నారు కొన్ని పంచాయతీ కమిటీల అధ్యక్షులపై శికాయతు వున్నది నేను ప్రభుత్వ దృష్టికి తెచ్చాను ఆలోచిస్తున్నట్లు ప్రభుత్వంనాకు, సూచన యిచ్చింది చదువుకోనివారు వచ్చే కమిటీలలో పనులు సక్రమంగా జరుపుకోలేకపోయే సమస్య వున్నది అధికారులు సరైన మార్గంలో నడపడానికి సలహాలిస్తుంటేనే కదా యీ పంచాయతీ రాజ్యం సక్రమంగా నడిచి దేశం అభివృద్ధి చెందుతుంది? అట్లా వుంటేనే యీ చట్టం జయప్రదం అవుతుంది, ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదా లర్పిస్తున్నాను

శ్రీ కె రాఘువులు - అధ్యక్షా! 1963 నవంబరులో ఆంధ్రప్రదేశ్ కంతకు విస్తరింపజేసే యీ బిల్లును చర్చిస్తున్నాము ఈ బిల్లులో కొన్ని లోపాలున్నాయి ఇప్పుడు మాట్లాడిన గౌరవసభ్యులు కొన్ని చెప్పారు నేనుకూడ కొన్ని లోపాలు ప్రభుత్వం ముందుకు తేదలచుకున్నాను మొదటి ఛాప్టరు, ఒకటవ క్లాజులో ఆంధ్రప్రదేశ్ విలేజ్ పంచాయత్స్ ఆక్టులని వ్యవహరింపబడుచున్నది అయితే అట్లా అనుటకు బదులు ఆంధ్రప్రదేశ్ గ్రామ పరిపాలన సంఘాల చట్టము అని వ్యవహరించడం మంచిదని నేను భావిస్తున్నాను నిజాముకు ముందు కాలములోకూడ ఇక్కడ పంచాయతీ కమిటీలని వుండేవి నలుగురున్నచోట న్యాయం జరుగగలదని వుండదని — 5 మందితో కమిటీవేసి గ్రామాలలో పంచాయతులు, తగాదాలు పరిష్కారం చేయడానికి ఏర్పాటు చేశారు. పంచాయతీ కమిటి అంటే ఆ కమిటీలో 5 మంది వుండాలనే అర్థం వున్నది కాని యీ బిల్లు ప్రకారం 5 మంది సభ్యులు వుండుటలేదు 5 నుంచి 17 మంది సభ్యుల

వరకు వుంటున్నారు అలాంటప్పుడు పంచ్ అనే అర్థం వర్తించదని నేననుకుంటున్నాను పంచాయతి కమిటీ ఎక్కువగా పంచాయతులు చేసేదికాదు గ్రామాభివృద్ధి కార్యకలాపాలు చేయవలసివుంటుంది అందువల్ల పాంచ్ అనే అర్థం తీసేసి ఆంధ్రప్రదేశ్ గ్రామ పరిపాలన సంఘాల చట్టము అని సవరిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను గౌరవ మంత్రిగారు విలేజి అనేది తీసేశాము అన్నారు కాని పంచాయత్ అనేది వుంచారు అదికూడ వారు యిప్పుడైనా తీసేస్తే మంచిది 5 నుంచి 17 మంది వరకు మెంబర్సు వస్తే ఆ అర్థం స్పుట్నిక్‌లా చంద్రలోకంలోకి ఎగిరిపోయే అవకాశం వుంది అట్లా కాకుండా వారే ఎగరగొట్టడం మంచిదని నేను భావిస్తున్నాను

ఛాప్టర్ 2 క్లాజు 9 (1) (a) లో పంచాయతీ సభ్యుల సంఖ్య 7 వుంటే అందులో ఒక స్త్రీకి రిజర్వేషన్ వుండాలని అన్నారు ఇప్పుడు 500 జనాభావున్న గ్రామాలలోకూడా పంచాయతీ కమిటీ ఏర్పడాలని అంటున్నారు జాయింటు సెలక్టు కమిటీ రిపోర్టు తరువాతనే 500 లకు తక్కువ అని అన్నారు కాని 500 ఖచ్చితంగా వుంటే 5 గురు సభ్యులతో ఒక కమిటీ ఉండాలంటున్నారు ఇందులోకూడా ఒక స్త్రీకి రిజర్వేషన్ ఇవ్వడం మంచిదని భావిస్తున్నాను స్త్రీలకుకూడా సమానమైన ప్రాతిపదిక ఉండాలనుకుంటున్నాను అయిదుగురిలోను ఒక స్త్రీ ఉంటే వారి అభిప్రాయాలను కూడా కమిటీలో పెట్టి లాభపడేందుకు అవకాశం కలిగించేటట్లు వుండాలని కోరుతున్నాను అయిదుగురిలో ఒక మెంబరు స్త్రీ వుండాలని నేను మనవి చేస్తున్నాను అయిగుగురినుండి ఏడుగురివరకు సభ్యులుంటే ఒక స్థానం, ఏడుగురినుంచి 9 మంది వరకయితే రెండు స్థానాలు, 9 నుంచి 17 వరకు అయితే మూడు స్థానాలు స్త్రీలకు రిజర్వేషన్ చేయడం మంచిదని నేను సూచిస్తున్నాను క్లాజు 6 (5) లో గ్రామ సభ అధ్యక్షతి గ్రామ సర్‌పంచ్ నిర్వహించాలని ఉంది సర్‌పంచ్ లేని రోజుల ఉపసర్‌పంచ్ నిర్వహించాలనికూడా ఉంది కాని సర్‌పంచ్, ఉపసర్‌పంచ్‌లు లేని పరిస్థితులలో గ్రామ సభకు ఎవరు అధ్యక్షత వహించాలనేది ఇందులో నిర్దుష్టంగా లేదు పంచాయితీలో నుండే ఒక సభ్యున్ని గ్రామ సభకు అధ్యక్షత వహించే విధంగా ఎన్నుకునే అవకాశం ఉండాలని నేను కోరుతున్నాను గ్రామాలలో నియోజకవర్గాలను ఏర్పాటు చేసేటప్పుడు ఒకే యింటిలోని వారు కొంతమంది వేరొక నియోజకవర్గంలోను మరికొంతమంది వేరొక నియోజకవర్గంలోను ఉండేట్లు ఇదివరకు ఉంటూండేది భార్య మూడవ నియోజకవర్గంలో వోటుచేస్తే భర్త 8వ నియోజకవర్గానికి వోటుచేసిన సందర్భాలు ఇదివరకు ఉన్నవి ఒకే యింటిలోనివారు ఒకే నియోజకవర్గంలో వోటుచేసే విధంగా ఉండాలని నేను సూచిస్తు

న్నాను లేబర్ బ్యాంకు విషయమైకూడా ఈ బిల్లులో ఉన్నది ఒక మనిషి నెలకు ఒక రూపాయి అయినా ఇవ్వాలి, లేదా ఒకరోజు పని అయినా చేయాలని ఇందులో ఉంది వారు రోడ్లు, పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు, పంటల అభివృద్ధి చేయాలని ఉంది లేబరు బ్యాంకు దళపతి దళాన్ని తీసుకుపోయి పంటలు అభివృద్ధి చేయాలంటే ఏ భూస్వామి పొలంలోనికి పోయి మందులు కొట్టి నాట్లు వేయాలనే సమస్య ఉంది భూ సంస్కరణలు లేకుండానో అధికోత్పత్తి చేయాలంటే పరోక్షంగా వెట్టి చేయించడమే అవుతుందని అనుకోవలసి ఉంటుంది ఉదాహరణకు చెబుతున్నాను రక్షణ నిధి వసూళ్ళు చేసినప్పుడు కొన్ని గ్రామాలలో ధనవంతులనుంచి వందలు, వేలు తీసుకునే పద్ధతిలో కాకుండా మనిషికి ఒక రూపాయి ఇస్తే ఊరికి వెయ్యి రూపాయలవుతాయంటూ వసూలుచేశారు పేదవాడు, ధనికుడుకూడా ఒక్క రూపాయే కట్టాడు అట్లే ఈ లేబరు బ్యాంకు పేదవాడు, ధనికుడుకూడా ఒక్క రూపాయి ఇవ్వాలనడం సరియైనది కాదు శ్రమదానం అనేది ఐచ్ఛికంగా ఉండాలి, లేకపోతేలేదు అనేపద్ధతి ఉండాలని నేను కోరుతున్నాను

శ్రీ కె సూర్యనారాయణ – (అమలాపురం) అధ్యక్షా, ఇన్ని సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న గ్రామ పంచాయతీ చట్టం నేటికి రూపొందించడం చాలా సంతోషాన్ని సంతృప్తిని కలిగిస్తోంది సెలక్టు కమిటీ స్టేజిలోకూడా మంత్రిగారు ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు అనుగుణంగా కొన్ని మార్పులను అంగీకరించారు అందుకు వారు అభినందనీయులు ఎన్ని చేసినా ఏదీ perfect కాదు కాబట్టి నేనూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను పంచాయతీ ప్రశిడెంటును సర్ పంచ్ అనాలి అన్నారు సర్ పంచ్ అనేమాట ఆంధ్ర ప్రాంతానికి క్రొత్తగాను ఎబ్బెట్టుగాను ఉంటుంది సర్ పంచ్ అనడానికి బదులు అందరికి తెలిసిన గ్రామ ప్రశిడెంటు అనే పదాన్ని కాని గ్రామ పెద్ద లేక గ్రామాధ్యక్షుడు అనే పదం కాని ఉపయోగిస్తే సర్వత్రా అంగీకారంగా ఉంటుందని నాఅభిప్రాయం సభ్యుల అనర్హతలలో Moral delinquency అనేది ఒకటి చేర్చినారు అది బాగానే ఉంది, దానిని సర్వేసర్వత్రా నిష్పక్షపాతంగా వ్యవహరించినట్లు అవుతుంది కాని ప్రభుత్వం ఒక power reserve చేసుకుంటున్నది వారికిత్తోస్తే దానినుండి exempt చేయవచ్చును ఒకరిని ఎందుకు exempt చేయాలో, మరొకరిని ఎందుకు exempt చేయకూడదో నాకు అర్థం కావడంలేదు ఇది abuse చేయడానికే అవకాశం ఉంటుందికాని నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి అవకాశం ఉండదని మనవి చేస్తున్నాను ఇదివరకు వార్డులు విభజించినప్పుడు

బ్లాక్సు క్రింద వార్డుల క్రింద ఉండేవి ఆ system ను మార్చి serial member ను ప్రధానంగా పెట్టి equitable distribution కు అవకాశం ఇస్తూ ఏర్పాటు చేస్తామనడం సమంజసంగా ఉన్నది ఇదివరలో 250 మంది వోటర్లకు ముగ్గురు సభ్యులొకచోట, 190 మంది వోటర్లున్నా ఒక్క సభ్యుడే మరొక్కచోటా కేవలం favouritism చూపించే పద్ధతిలో బ్లాక్సు తయారుచేశారు పలుకుబడి కలవారు తమకు అనుకూలంగా తక్కువ వోట్లతో ఎక్కువ సీట్లు వచ్చేట్లు బ్లాక్లు ఏర్పాటు చేసుకోడానికి అవకాశం ఉంటోంది ఇటువంటి అన్యాయం లేకుండా serial number ఆధారంగా పెట్టి equitable distribution చేసి విభజిస్తామనడం బాగానే ఉంది ఎలక్షన్లకు మార్కింగ్ సిస్టమ్ పెట్టాలని సూచించారు మనదేశంలో చాలా మంది నిరక్షరాస్యులున్నారు మార్కింగ్ సిస్టమ్‌వల్ల చాలామందికి వోటు వేయడానికి అర్థంకాకుండా పోతుంది అది అనుకూలమైనది కాకపోవడంవల్లనే గత ఎన్నికలలో stamping system పెట్టారు పంచాయతీ ఎలక్షన్లలో కూడా symbols పెట్టి marking system ఏర్పాటుచేస్తే నిరక్ష్యరాసులుకూడా వోటు చెయడానికి అవకాశం ఉంటుంది లేకపోతే చాలా వోట్లు invalid ఆయే అవకాశంఉందని మనవి చేస్తున్నాను ఒక గౌరవ సభ్యుడు symbols బదులు ఫొటోలు పెడితే బాగుంటుందని అన్నారు ఫొటో ఉన్నంతమాత్రంచేత అందరికి తెలిసే ఉంటుం దనుకుందుకు వీలు లేదు స్త్రీలకు candidate ఎవరో తెలిసే అవకాశంలేదు కాబట్టి ఫొటోలు కష్టసాధ్యమైనది ఆమోదయోగ్యమైనది కాదని నా అభిప్రాయం Symbols పెడితేనే బాగుంటుందని నా అభిప్రాయం

శ్రీ కె సూర్యానారాయణ — పోరంబోకులన్నీ పంచాయతీలకు అప్పగిస్తున్నామని చెప్పారు కొంత definition ఇచ్చారు దానిలో పుంతలను చేర్చలేదు ఆంధ్రలో పుంతలు ఎక్కువగా వుంటాయి అవి మార్గాలు ఏర్పాటు చేయడానికి గాని, రోడ్లువేయుడానికిగాని ఉపయోగపడుతాయి కాబట్టి ఈ పుంతలను కూడా చేర్చాలని సూచిస్తున్నాను గ్రామాలలో vehicles tax వేయాలని ఒక క్లాజువుంది సర్వసాధారణముగా ఈ vehicles ని వుంచుకొనేవారు రైతాంగము రెండెడ్ల బండ్లు వుంటాయి అవి రైతాంగానికి చాల అవసరము రైతాంగము ఇప్పటికే పన్నులభారముతో క్రుంగిపోతోంది కాబట్టి వారిపైన ఇంకా ఎక్కువ పన్ను వేసి క్రుంగ

తీయడముకంటె రైతాంగానికి సంబంధించిన vehicles పైన పన్ను లేకుండా exempt చేసినట్లయితే చాల బాగుంటుందని నా అభిప్రాయం పంచాయతీకి వ్యతిరేకముగా వాదించే legal practitionerను అనర్హులుగా చేయాలని ఒక క్లాజువుంది గవర్నమెంటుకు వ్యతిరేకముగ వకాల్తా file చేసి వాదించే legal practitionersని debar చేయకుండా కేవలము పంచాయతీలకే apply చేయడము సమంజసముకాదు. కాబట్టి పునరాలోచించాలని కోరుతున్నాను ఓటర్సుగా enlist అయిన ప్రతి adult male member compulsoryగా పని చేయాలని సూచన చేశారు అంటే అర్థము ఏమిటి? 70 సంవత్సరాలు వచ్చినవారు కూడ adult male member అవుతారు, అతడేమైనాపని చేయగలడా? Generalగా adult male member అనడమువల్ల అధికారములో వున్నవారు కక్షలను మనస్సులో పెట్టుకొని పనిచేయించడానికి ఎక్కువ అవకాశం వుంటుంది రెక్క ఆడితే గాని డొక్క ఆడని పేద ప్రజలు కూడ 1, 2 రోజులు ఉచితమైన పని చేయాలంటే వారు బ్రతకడానికి మార్గము ఏమివుంది అందుచేత కక్ష తీర్చుకోనడానికి అవకాశం వుంటుంది కాబట్టి దీనిని ఉపసంహరిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను గ్రామాధికారులను పంచాయతీ ఎన్నికలలో పాల్గొనడానికి అవకాశము ఇవ్వడము మంచిదాకాదా అనే విషయము చూస్తే ఇదివరలో వారికి వారసత్వపు హక్కువుండేది వారికి ఇచ్చే remuneration కూడ ఆనరోరియమ్ మాదిరిగా వుంది కాని మరొకటి కాదు ఇండియన్ కాన్స్టిట్యూషన్ ప్రకారం వారికి హెరిడిటరీ రైట్సు పోయినవి వారు కేవలము గవర్నమెంటుయొక్క తాబేదారులు అయినారు కాబట్టి pressure tactics కి లోను కావలసి వస్తుంది అందుచేత వారు ఎన్నికలలో పాల్గొనడానికి అవకాశము ఇవ్వడము అట్టే మంచిదికాదని నా అభిప్రాయం. ఓటర్సులిస్టు విషయము ఒక ప్రక్కన ఎన్నికలు జరుగుతూ వుండగా ఏ 12 గంటలకో కొన్ని పేర్లు చేర్చామని list తీసుకొని వస్తున్నారు అపొజిషన్ అభ్యర్థికి కొత్తగా ఏ ఓటర్సు చేరారో తెలియని పరిస్థితులలో తీసుకొనివచ్చి వారిచేత ఓటు చేయించుకొంటున్నారు కాబట్టి ఒక limit ఏర్పాటుచేసి, నామినేషనుకు ముందుగా ఎవరైతే enlist అయి publish చేయబడుతారో వారిని మాత్రము పంచాయతీ ఎన్నికల ఓటర్సుగా పరిగణించాలనే విధముగా ఈ బిల్లులో చేర్చాలని సూచిస్తున్నాను No confidence motion Simple majority తో ప్రెసిడెంటును తొలగించడానికి అవకాశము కల్పించాలని కొందరు సూచించారు ఈ విధముగా చేసినట్లయితే ప్రతి సంవత్సరము ప్రెసిడెంటు మారిపోవలసిన దుస్థితి ఏర్పడుతుంది గ్రామాలలో అనేకవిధాలైన కక్ష

ఉంటాయి ప్రతిపక్షములో డబ్బున్నవారుంటే ప్రెసిడెంటు పక్షములోవున్న ఏ ఒక్క మెంబరునో లాంగ తీసుకోవడానికి అవకాశము వుంటుంది ఒక మెంబరు అటు cross చేశాడు కనుక ఆ ప్రెసిడెంటు పనికిరాడన్నట్లయితే ఇది ఒక farce గా తయారవుతుంది కక్షలున్న గ్రామాలలో ప్రతి సంవత్సరం ప్రెసిడెంటును ఎన్నుకో వలసిన దుస్థితి ఏర్పడుతుంది కాబట్టి 2/3 rds మెజారిటీతో no confidence motion నెగ్గాలనే క్లాజును retain చేయడము చాలఅవసరమని మనవి చేస్తున్నాను

శ్రీ కె అప్పారావు - అధ్యక్షా, ఈ పంచాయతీ బిల్లు సెలక్టు కమిటీలో చాల మార్పులుచెంది ఈనాడు మనముందు వున్నది సుదీర్ఘమైన ఈ బిల్లు మీద క్లుప్తముగా వివరించి చెప్పాలంటే చాల కష్టము మంత్రిగారుచాల ఉత్సాహముగా — ఈ పంచాయతీ కాని, ప్లానింగుకాని — ఈ విషయాలలో కృషిచేసినట్లుగా కనిపిస్తున్నది అందులో అపొజిషన్ పార్టీలకు కూడ ప్రాధాన్యము ఇచ్చి వారుమెచ్చే ఎన్నో నిబంధనలను రూపొందించినట్లు, ఎన్నో మార్పులు చేసినట్లు తెలుస్తున్నది. అందులో ముఖ్యముగా secret ballot విధానము single member constituency, vote of no confidence Lady Members ప్రత్యక్షముగా ఎన్నుకోబడడము, cessation of Presidentship, కొన్ని మీటింగులకు హాజరు కాకపోతే 3 మాసాలలో ఆటోమేటిక్‌గా ప్రెసిడెంటుషిప్ రద్దు అవడము, ఫెరీస్, మార్కెట్సు, పోరంబోకులు—వీటిపైనవచ్చే ఆదాయాలు పంచాయతీలకు రాబట్టడము, వీటి విషయములో చాల మార్పులు చేయడము జరిగింది చాల ముదావహమైన విషయము ఇవన్నీ కూడ అపొజిషన్‌వారు మెచ్చి వున్నారు ఎప్పుడూ విమర్శ వుంటూనే వుంటుంది. అది చాల పరిమితమైన విమర్శ ఈ బిల్లులో ముందుగా గ్రామసభ కన్పిస్తున్నది ఇదివరకు ఆంధ్రప్రాంతములో గ్రామసభను ఎరుగము చోళులకాలములోనో, అంతకు పూర్వమో గ్రామసభలు వుండేవని, వారు తీర్పులు చేస్తూవుండేవారు అని, చాల న్యాయము జరుగుతూవుండేదని చరిత్రలో చదువుకొన్నాము గ్రామసభను సమావేశపరచాలి, వారిచ్చిన సలహాలకు weight ఇవ్వాలనీ ప్రప్రథమముగా దీనిలోచూశాము ఇది చాల సంతోషించ తగ్గ విషయము ఆ తరువాత చిన్న పంచాయతీల విషయములో ఒక సవరణ చేశారు. 500 జనాభావున్న పంచాయతీలకు 5 మంది మెంబర్లు వుండాలని ఒక మార్పు చేయడం జరిగింది. చాల హర్షించాము. అగ్రహారాలు కానివ్వండి, లేక రెవెన్యూ గ్రామాలు కానివ్వండి అటువంటి చోట్ల 25, 30 సంవత్సరాలనుంచి పంచాయతీలు వున్నవి ఆదాయము తక్కువగా వున్నప్పటికి

compact unitగా వుంటూ చక్కగా పనిచేస్తున్నది మనకు ఏమీ ఖర్చులేదు అక్కడి ప్రెసిడెంటు, అక్కడున్న సిబ్బంది చక్కగా పనులు చేసుకొంటున్నారు అటువంటి చిన్న పంచాయతీలను ప్రక్కనవున్న పంచాయతీలలో కలుపుతారనే ఆందోళనను చెందివున్నారు 500 జనాభాకు తక్కువవున్న గ్రామాలకు కూడా పంచాయతీలు ఏర్పాడే అవకాశము వున్నందుకు చాల సంతోషించాము అయితే 7 మంది సభ్యులున్న పంచాయతీకి ఒక స్త్రీ సభ్యురాలు అని, 9 మందిపైన సభ్యులున్న పంచాయతీకి ఇద్దరు స్త్రీ సభ్యురాండ్రు అనివుంది అయిదుగురు సభ్యులుకల్గిన పంచాయతీలకు స్త్రీ సభ్యుల విషయములో అవకాశము కల్పించడములేదు. ఎందుచేత అలా వున్నదో మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను ఇప్పటికీ కో ఆప్టడ్ మెంబరుగా స్త్రీ సభ్యురాలు ఆ పంచాయతీలలోవుంది. ఒకటికి రెండు చేసుకొంటూపోతూ, ఒక పంచాయతీకి స్త్రీ మెంబర్నును ఒప్పుకొంటూ, 500 జనాభాలోపు వున్న గ్రామాలకు కూడ 5 మంది సభ్యులతో పంచాయతీని ఏర్పాటుచేసుకొంటూ, మరల స్త్రీ ప్రాతినిధ్యము లేదని చెబుతున్నారు అదికూడ పునః పరిశీలించాలని కోరుతున్నాను Secret ballot ఇది రేపు రాబోయే ఎన్నికలకు నాందిగా నేర్పుతున్నాము ఇది మంచి విషయము సందేహములేదు అధ్యక్షుడు తన భార్యను కో ఆప్టెడ్ మెంబరుగా పెట్టుకొన్నాడనే విమర్శలేకుండా మహిళా సంఘమునుంచిగాని, లేక గ్రామములో వున్న ఏ స్త్రీ అయినాగాని మెంబరుగా రావడానికి అవకాశమువుంది ఇదికూడ చాల బాగుగావుందని మనవిచేస్తున్నాను

Division of constituencies విషయంలో, electoral rolls విషయంలో కొన్ని ఇబ్బందులు వున్నాయి అయితే electoral rolls ప్రాతిపదిక మీద ఎన్ని seats వున్నాయో ఆ ప్రకారం constituenciesను విభజించి, ఒక్కొక్క constituency కి ఒక్కొక్క memberను ఎన్నుకోవాలనటం గణనీయమైన మార్పు గతంలో అనేకవిమర్శలకు గురి అయ్యాము అనేక ఇబ్బందులు పడ్డాము. ఆ ఇబ్బందులను తొలగించి, ఈ పద్ధతిని ప్రవేశపెట్టినందుకు సంతోషం Preparation of electoral roll విషయంలో ఒక ఇబ్బందివుంది చివరి క్షణంవరకు జరుగుతూ నామినేషన్స్ నాడు ఒక full stop పెట్టుకొన్నాము నామినేషన్కు ముందు రోజు కూడా preparation of electoral rolls జరుగుతూనే వుంటుంది చేర్పులు, కూర్పులు ఆఖరున వస్తూవుంటాయి ఇక ఇంట్లో 6 మెంబర్సు వుండి ఇద్దరిని చివరి క్షణంలో electoral rolls లో చేర్పించినప్పుడు మొదటి నలు

గురు ఒక constituencyలో చివరి ఇద్దరు యింకో constituencyలో వుండటం జరుగుతుంది అందువల్ల final publication of electoral rolls అయిన తరువాత constituencies విడదీయటం అవసరం ఇక disqualifications of condidates అనే క్లాజులో (h) లో dues otherwise than in a fiduciary capacity అని అన్నారు a bill or notice has been duly served upon him అని అన్నారు దానిని clarify చేయాలి రెండుమూడుసార్లు హైదరాబాదులోవుండి కాని, లేక అక్కడే వుండి అందుచేతనే సభ్యత్వాలు కోల్పోయిన సంఘటనలు కొన్ని నాకు తెలుసు అందువల్ల notice has been duly served upon him అనే దానిలో తగిన నిబంధనము రూపొందించవలసి అవసరంఉంది అదికూడా మంత్రిగారు ఆలోచించాలని మనవి చేస్తున్నాను Disqualifications of members కు సంబంధించిన క్లాజులో ceases to reside in the village అని అన్నారు చదువుకొనే బిడ్డలు వున్నప్పుడు ప్రక్క గ్రామంలో కాపురం వుంటారు మీటింగ్ లు జర్గుతూ వుంటాయి గ్రామసభలు జరుగుతూ వుంటాయి దైనందిన కార్యక్రమాలలో రాకపోయినా నాల్గురోజులకు మూడురోజులకు వచ్చి వెడుతూ వుంటాడు అందువల్ల ceases అనే దానిని గురించి జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను గ్రామంలో లేడని disqualify చేస్తే దానివల్ల చిక్కులు ఉత్పన్నం అవుతాయి Restoration of members to office అనే క్లాజుకు సంబంధించి సెలక్టు కమిటి చక్కని మార్పులు చేశారు మెంబర్ కు 30 రోజులలో ఇంటిమేట్ చేస్తే ఆటోమాటిక్ గా సభ్యత్వంవస్తుందని చెప్పారు, Resignation of members కు సంబంధించిన క్లాజులో చక్కని మార్పులు చేయబడ్డాయి Functions of the Sarpanch కు administartive control executive officers పై ఇవ్వడం చాలాబాగుంది For the purpose of implementation of the resolutions కు సంబంధించి అతనికి ఇవ్వటం మరీ బాగుంది అయినా మిగిలిన అన్నిటి మీద చూసేటప్పటికి మళ్ళీ చిక్కులు వచ్చే పరిస్థితివుంది Exective officers for group of Panchayats కు కలిపి వేయవలసిన అగత్యంవుంది ఏవో కొన్ని కారణాల చేత కొంతమంది ప్రెసిడెంట్లు కొన్ని ఇబ్బందులకు గురి అవుతున్నారు అనేకపనులవల్ల అక్కడవున్న records సరిగా maintain చేయలేక పోవటంవల్ల కాని check, super check వచ్చేటప్పుడు కొన్ని ఇబ్బందులకు గురి అవుతున్నారు అందువల్ల 2, 3 పంచాయతీ

లను club చేసి ఒక ఆఫీసర్ నేస్తే ఆ ఇబ్బందులు తొలగుతాయని నేను ఆశిస్తున్నాను Members కు records call for చేసే power ఇచ్చినందుకు చాలా సంతోషం Removal of Sarpanch విషయంలో కాని, dissolution and supersession of Panchayats విషయంలో కాని కలెక్టరుకు అధికారం ఇచ్చాము కలెక్టర్లు I A S ఆఫీసర్లు సునిశితమైన మేధాశక్తితో న్యాయ శీలంతో వారి పని చేస్తారనటంలో సందేహంలేదు. కాని మనం ఇప్పుడు శైశవదశలో వున్నాము ఈనాడు ఈ వ్యవస్థ వేళ్ళు పాతుకుంటున్నది అది ఈ మంత్రిగారి time లో మొగ్గై పుష్పించి ఫలించాలని ఆశతోవున్నాము కనుక పంచాయితీలను రెవెన్యూ సంబంధంగా గాక ప్రత్యేక దృష్టిలో పూర్వం కమీషనర్ I G Social Administration, యింకా దీనిలోఅనుభవంవున్న ఉద్యోగుల పంథాలో కలెక్టర్లు కూడా నడుస్తారని ఆశిస్తున్నాను Cattle pounds పేరుకు వున్నా ప్రహరీలు లేవు, గోడలు తలుపులులేవు వీటిని పంచాయితీలకు ఇవ్వటం బాగుగానేవుంది

Require any male person included in the electoral roll for the Panchayat prepared for the purposes of this Act to perform such compulsory service — అని ఒక clause పెట్టారు అదికొంత బాధగావున్నా in consultation with the Gram Sabha, a panchayat may by order అని male person అని కొన్ని safe guards పెట్టినందుకు కొంత ఫరవాలేదనిపిస్తున్నది ఇప్పటికే చాలా చోట్ల శ్రమదానం చేసుకొంటున్నాము కొన్ని వందలమంది శ్రమదానంతో రోడ్లు వేసుకొంటున్నారు వారంతటవారు voluntaryగా వచ్చి ఉత్సాహంగా చేయటంవేరు ఇప్పుడు శాసనబద్ధం చేసి compulsory service అని పెట్టటం నాకు కొంత బాధగావుంది దీనిని మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను బడ్జెటు శాంక్షన్ విషయంలో స్టాండింగ్ కమిటికి అప్పీలుచేసే అధికారం ఇవ్వటం ముదావహం Water supply విషయంలో raising of seed beds కు ఇవ్వటం అనేది ఒక చిక్కు సమస్య ఇర్రిగేషన్ చెఱువు లేక కమ్యూనల్ చెఱువు, 10 మంది benifit కోసం నిర్దేశింపబడిన చెఱువును ఒక వ్యక్తి తీసికొన్న నిదర్శనలువున్నాయి. 10 మందికి ఉపయోగపడేవి అట్లా జరుగకుండా పది మందికీ ఉపయోగపడే seed beds కాని, యింకేమైనా కాని ఎబ్యూస్ కాకుండా చూడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ డి. శీతారామయ్య – (మదనపల్లి) అధ్యక్షా, గ్రామపంచాయతీ బిల్లులో శిస్తు విధింపుకు సంబంధించిన క్లాజు మద్రాసు మునిసిపాలిటీ యాక్టు 1920 దానిలో వున్నదానికి నమూనాగా వున్నందుకు నేను చింతిస్తున్నాను పట్టణాలలో అయితే చదువుకొన్నవారు వున్నారు హెచ్చు ఆదాయం పొందగల్గినవారు వున్నారు కాని గ్రామకులలో చాలామంది బీదవారే వున్నారు వారి స్థాయిని ప్రభుత్వం అర్ధం చేసుకోలేదని చెప్పవలసి వస్తున్నది ఇప్పటికే గ్రామ ప్రజలు పన్నుల భారంతో చాలా బాధలు పడుతున్నారు గత సంవత్సరమే ప్రభుత్వం అదనపు భూమిశిస్తును కూడ విధించింది దానివల్ల వారు ఇదివరకు కడుతున్నదానికి మూడురెట్లు, నాలుగురెట్లు ఎక్కువగా కడుతూ అధోగతి పాల్పడవలసి వస్తున్నది

అంతేకాకుండా వివిధ రకాలైన పన్నులను కేంద్ర ప్రభుత్వము విధించడంవల్ల, ధరలు పెరిగిపోతూ ఉండడంవల్ల, గ్రామ ప్రజలు సతమతమౌతుంటే, దీనికితోడు ఈ బిల్లుద్వారా కొత్త కొత్త పన్నులను ప్రవేశపెట్టడం చాలా శోచనీయంగా వుంది ప్రభుత్వం ఏమాత్రం ప్రజలయొక్క స్థితిని, వారి ఆర్థిక పరిస్థితిని అర్థము చేసుకున్నట్లు లేదు ఈ బిల్లులో ప్రవేశపెట్టిన పన్నులను ఒకతూరి చూద్దాం – House-Tax ను ప్రవేశపెట్టారు అది Annual rental value లేక Capital value పద్ధతిపైన నిర్ణయించబడాలని అందులో చేర్చబడింది మున్సిపాలిటీలు ఈ పద్ధతి పైననే పన్నులు వేస్తూవుంటే ప్రజలు భరించలేక High-Court కు వెళ్ళి Writ-Petitions కూడా దాఖలు చేస్తూఉంటే, గ్రామ ప్రజలపైన ఈ పద్ధతిపైన పన్నులు విధించడం అంటే, అది దుర్భరం అవుతుంది కట్టలేరని తెలియజేస్తున్నాను

అంతేకాకుండా Professional Tax వుంది దీనిని కూడా సంవత్సరానికి రు 600/–లు సంపాదించేవాడిని కూడా విడిచిపెట్టకుండా వేస్తున్నారు అయితే గ్రామ పంచాయతీలకు దీనిని మినహాయించే అధికారం ఇచ్చినప్పటికి, ఎప్పుడైతే Provision పెట్టారో అప్పుడు కొన్ని పంచాయితీలు దానిని కొంతమందిపైన చలాయించడానికి ప్రయత్నం చేస్తాయి, తమ కక్షలు సాధించుకోడానికి అందువల్ల ఇటువంటి Professional Tax ను కొంతవరకు తగ్గించేదానికి ప్రయత్నం చేయాలి ఇందులో ఉన్నటువంటి percent ప్రకారముగా వేయటం అంటే చాలా బాధాకరంగా వుంటుంది, ప్రజలు కట్టలేని పరిస్థితిలో ఉంటారు

అదీకాకుండా Vehicle tax వేశారు ఇదివరకు గ్రామాలలో వేయవలసిన పని లేదు, ఇప్పుడు వేయాలని clause పెట్టారు దీనివల్ల గ్రామాలలో వ్యవసాయా

నికి ఉపయోగించుకునేటటువంటి రెండు ఎద్దులబండ్లు, ఒంటెద్దు బండి, వీటన్నిటిపైన పన్ను పడుతుందంటే వ్యవసాయం ఎంత భారం అయిపోతుంది? కనీసం అతను పడిన కష్టానికి ఫలితం దక్కుతుందా అని యోచన చేయమని తెలియజేస్తున్నాను

అంతేకాకుండా Tax on Agricultural Land అనేది ఇంకొకటి ప్రవేశపెట్టబడింది Duty on transfer of Property అనేది ఇంకొకటి. 5% వరకు నిర్ణయించేదానికి ప్రభుత్వము అధికారాన్ని తన చేతులలో పెట్టుకుందన్నమాట ఎప్పుడైనా ప్రకటించవచ్చు 5% 4%, 3% వరకు ఈ Duty on transfer of property విధించేదానికి ఉత్తర్వు జారీ చేయవచ్చునన్నమాట దీనివల్ల గ్రామ ప్రజలకు చాలా బాధ కలుగుతుందని అనుకుంటున్నాను ఇంకొకటి Land cess of 2 N P per Rupee on Annual Rental Value అని ఒకటి పెట్టారు వీటన్నింటికి తోడు రైతు తాను పండించిన ధాన్యాదులను అమ్ముకోడానికి పోతే 'కాటా రుసుము' వేయవచ్చునని ఇంకో clause ప్రవేశపెట్టారు అమ్ముకోడానికి పోతే Sales Tax, Purchase Tax, కాటా రుసుము ఇంకొకటి ఈవిధముగా మీరు పన్నులను ఆంజనేయ తోకలాగా పెంచుకుంటూ పోతుంటే ప్రజలు ఏవిధంగా భరిస్తారు యోచించండి కట్టకుండా తిరుగుబాటు చేసే పరిస్థితిలో మా ప్రజలను నెట్టివేస్తారా? లేకపోతే వారి ఆర్థిక పరిస్థితిని గమనించి ఈ పన్నులను తగ్గించడానికి ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను ఇదివరకు రాయలసీమలో ముఖ్యంగా కరువు ప్రాంతాలలో – ఇంటి పన్ను కట్టలేక రెండు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు బకాయీలుపడి ఉంటే, ప్రసిడెంటులు ఇంటింటికి తిరిగినప్పటికీ వసూలుకాని సందర్భాలు ఉంటాయి ఆ పన్నులే సక్రమంగా వసూలు అయితే మనము ఎంతో సంతోషించవలసిన ఉండేది దీనిని విస్మరించి ఈ పన్నులు విధించడం అంటే ప్రజల పరిస్థితిని దుర్భరం చేయడం తప్ప ఇంకొకటి కాదని తెలియజేస్తున్నాను వీటిలో కొన్నిటిని పంచాయతీ వేయవచ్చునని పెట్టారు – వేయవచ్చును కాబట్టి ప్రజల ఒత్తిడికి లొంగితే వేయకుండా పోవచ్చును అనే అర్థాన్ని తీయవచ్చును ఒకతూరి మీరు ఇటువంటివాటికి అధికారాన్ని ఇచ్చారంటే వారు తప్పకుండా వీటన్నిటిని ఉపయోగిస్తారనే భయం మాత్రం ప్రజలలోవుంది అందువల్ల ఈ అవకాశం ఇవ్వకుండా, రద్దు చేయాలని కోరుతున్నాను Township విషయంలో ఒకమాట చెప్పవలసిన అవసరం ఉంది ఈ బిల్లుద్వారా Township అనేదానిని ఒకటి ఏర్పాటు చేస్తుంది ప్రభుత్వం- ఇదివరకు Select Committee Report ను అనుసరించి Industrial

Labour, Institutional colonies, Health Resorts etc, అని పెట్టారు వీటికి కమీషనర్ ఇష్టపడితే అతను Township గా declare చేయవచ్చునని అన్నారు ఇట్లా చేస్తే దీనికి శాసన సభలో చాలా వ్యతిరేకత వస్తుందని, Regnioal committee లో దానికంతా ఒక ముసుగువేసి - ప్రాముఖ్యం కలిగిన ఒక village కు కమీషనర్ అనుకుంటే Town ship ఇవ్వవచ్చును అనేటటువంటి ముసుగువేసి–ఇక్కడ ప్రవేశపెట్టడం ద్వారా ఎవరూ మోసపోరని తెలియజేస్తున్నాను ఈ Town ship ను Private Industries కు Public sector లో ఉన్న Industries కు కొన్ని Institutions కు ప్రవేశపెట్టాలన్న అభిప్రాయం మీలో ఖచ్చితంగా ఉంది ఇది మరుగుపరచడం భావ్యంకాదు ఇట్లా పెట్టడం అంటే కొంత మందికి ప్రత్యేకించి ఈ చట్టం వర్తించదు – పట్టణాలలో ఉన్నటువంటి ప్రజలకు మున్సిపల్ చట్టంద్వారా, గ్రామాలలో ఉన్నటువంటి ప్రజలకు village పంచాయతీ చట్టంద్వారా వర్తిస్తుంది గనుక Industriesకు గాని Private Institutionsకు గాని వర్తించదు అని మీరు చెప్పడం అంటే అది state within state create చేయుడం తప్ప ఇంకొకటి కాదని నేను భావిస్తున్నాను-- ఎందుకంటే ఇప్పుడు ఒక వ్యక్తి ఉన్నాడు మున్సిపాలిటీలోనో లేక గ్రామ పంచాయతీలోనో ఉన్నాడు – పెద్ద బంగళా కట్టుకొని ఉంటాడు అందులోనే నీటి సౌకర్యాలు, వైద్య సౌకర్యం, Lighting సౌకర్యం అన్నికూడా తానే పెట్టుకుంటున్నాడు పంచాయతి సమితి పైనగాని మున్సిపాలిటీపైనగాని ఏమాత్రం ఆధారపడకుండా చేసుకుంటుంటే అతనిని ప్రత్యేకించి ఆ పంచాయతీలో నుండిగాని, మున్సిపాలిటీ నుండిగాని తీసివేసి ప్రత్యేకమైన ఏర్పాటు చేస్తున్నారా? లేకపోతే ఆ పంచాయతీ అధికారంనుండి, మున్సిపాలిటీ అధికారంనుండి అతన్ని తొలగిస్తున్నారా? అట్లా తొలగించడంలేదు - అలాగైతే ఎందుకుగాను ఈ Industries కు గాని, Institutional colonies కు గాని Health Resorts కు గాని తీసివేయలేదు ? వారు సామాన్య గ్రామ ప్రజలకన్న సామాన్యమైన పట్టణ ప్రజలకన్న ఎక్కువ స్థాయిలో ఉన్నవారని మీరు భావిస్తున్నారా? అలా కాకపోతే ఎందుకుగాను వారికి ప్రత్యేకమైన Status ను కలుగజేస్తున్నారు? కాబట్టి ఈ Town ship ను రద్దు చేయవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను ఈ Town ships ఎక్కడైతే ఉన్నాయో అక్కడ వాటికిదగ్గరలో ఉన్న పంచాయతీలకు గాని మున్సిపాలిటీలకు గాని అనుబంధించాలని కోరుతున్నాను – ఇంతవరకు Local Authorities Act అనేది ఉంది మదనపల్లి దగ్గర ఉన్న ఆరోగ్యవరానికి Local Authorities Act ఉంది అదేవిధంగా చిత్తూరుజిల్లాలో

ఉన్న తిరుమలకుకూడా ఈ Local Authorities Act ఉంది నాకు తెలిసినంత వరకు - ఈ Act ద్వారా ప్రజలకు చాలా అన్యాయం జరుగుతుంది ప్రజలకు ఏమాత్రం కూడా తమ అభిప్రాయాన్ని తెలియజేసుకోడానికి అవకాశం లేదన్నమాట – కొన్ని ఇండ్లు కూలిపోతే వాటిని తిరిగి కట్టుకోడానికి Permission కు ప్రాస్తే ఆరు నెలల వరకు అయినా ఆ Permission లేకపోతే, వానలు వచ్చి అవి నెత్తిన పడుతూఉంటే పడిపోయినవాటికి మళ్ళీ కప్పు వేసుకుంటే, నీవు చట్టాన్ని ధిక్కరించావు మా permission లేనిదే, ఈ కప్పు వేసుకున్నావు అని Sub-Magistrate Court లో case లు పెట్టారు ఆరోగ్యవరంలో ఉన్న Local Authorities వారిపైన జుర్మానాలు విధించారు ఆంధ్ర మున్సిపాలిటీ Act ను రద్దుచేశారు తెలంగాణాలో ఉన్నటువంటి మున్సిపాలిటీ Act ను రద్దుచేశారు కాని ఈ Local Authorities Act ను రద్దు చేసినట్లు ఎక్కడా లేదు – దానిని రద్దు చేయాలని కోరుతున్నాను.

అంతేకాకుండా ఇంకొకటి forced labour అనేది 74 వ clause లో ప్రవేశపెట్టారు ఈ forced labour అనేది ఒక విచిత్రమైన గాథ – గ్రామంలో పెత్తందార్లు తమ చేతిక్రింద ఉన్నటువంటి రైతులను కూలీలను దబాయించి వెట్టిచాకిరీ నిర్బంధంగా చేయించుకుంటూ ఉంటారు - ఇది వారియొక్క సాంప్రదాయం అలా చేయడం వారికి సంతోషం, గౌరవం అన్నమాట ఇటువంటి నీచమైన పద్ధతులను ఈ బిల్లులో ప్రవేశపెడుతుంటే ఏవిధంగా మీరు ప్రజాస్వామ్యమును కాపాడుతారనే అనుమానం గొప్పగా కలుగుతోంది ఈ forced labour నే Slave labour అంటాము - దీనికిబదులు Voluntary Service ఎవరైనా చేసేటట్లుగా ఉంటే దానిని తీసుకుంటే చాలా బాగుంటుంది అది గ్రామంయొక్క శ్రేయస్సుకొని పంచాయతీ శ్రేయస్సుకొని లాభకరంగా ఉంటుంది దానిద్వారా ప్రజలలో ఉత్సాహం కలుగుతుంది కాని నిర్బంధంగా ఈ forced labour ను ఉపయోగించుకోవడం సరికాదని మనవి చేస్తున్నాను

శ్రీ యస్ చిన అప్పలనాయుడు – (పర్వాడ) అధ్యక్షా, గౌరవనీయులైన ప్లానింగ్ పంచాయితీ రాజ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ పంచాయితీ బిల్లును బలపరుస్తున్నాను ఉమ్మడి మద్రాసు రాష్ట్రంనుంచి విడివడిన తర్వాత, ఆంధ్ర ప్రదేశ్ కూడా అవతరించిన తర్వాత మద్రాసుచట్టం, తెలంగాణాచట్టం— ఈ రెండు చట్టాలద్వారా మన పరిపాలన సాగుతోంది అయితే ప్రభుత్వానికి ఏనాటినుంచో,

ఈ రెండు చట్టాలను కలిపి, ఒక విధంగా క్రోడీకరించి, సమగ్రమైన చట్టం చేయాలనే ఉద్దేశ్యం ఉంది అది ఈనాటికి సఫలమైనందుకు ఎంతైనా సంతోషించవలసిన విషయము ఇందులో గ్రామసభ సంవత్సరానికి రెండుమార్లు జరిపించాలని ఉంది. పూర్వపు పంచాయితీచట్ట ప్రకారం – ఎలక్షన్‌లు అయిపోయిన తర్వాత, మరల క్రొత్త ఎలక్షన్‌లు వచ్చేవరకు కూడా—అందులో ప్రజల తాలూకు ఉద్దేశ్యాన్ని వ్యక్తపరుచుకోడానికి అవకాశం ఉండేది కాదు కాని ఈనాడు మాత్రం ప్రతి 6 మాసాలకు ప్రజల తాలూకు ఉద్దేశ్యాన్ని ఎప్పటికప్పుడు బైట పెట్టడానికి అవకాశం ఉంది రెండవది ఏమిటంటే, పంచాయితీలలో జరిగే అవకతవకలు అన్నింటిని కూడా అరికట్టటానికి, ఇది అవకాశం ఇస్తుందని నా అభిప్రాయం. అలాగే రహస్య ఓటింగు పద్ధతి కూడా గ్రామాల్లో 90% వరకు అందరూ బీదవారే ఉంటారు ఏ ఇద్దరు, ముగ్గురు వ్యక్తులో గ్రామాన్ని dominate చేస్తారు అటువంటి వ్యక్తులే Presidentship కొరకు తాపత్రయ పడతారు గనుక— ఇది Secret ballot ద్వారా ఓటింగు హక్కు ఇచ్చినందువల్ల, వారి తాలూకు వ్యక్తిగత హక్కును స్థిరీకరించుకొని, వారి తాలూకు వ్యక్తులను ఎన్నుకోడానికి అవకాశం కల్పించారు ఇది చాలా ముఖ్యమైన పద్ధతి అని అనుకొంటున్నాను అంతేగాకుండా ఇందులో ఎప్పుడు అయితే, ఈ పంచాయితీ మెంబర్లుగాని, పంచాయితీ అధ్యక్షుడుగాని, గ్రామాన్ని నిర్లక్ష్యంచేసి, ఒక Dictatorగా ప్రవర్తించినప్పుడు అతని మీద విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి, ఇందులో చక్కటి అవకాశం కల్పించారు విశ్వాసరాహిత్య తీర్మానానికి 2/3 మెజారిటీ ఉండాలని అన్నారు అది మాత్రం సరికాదని నేను అనుకొంటున్నాను కారణం ఏమిటంటే, ఇప్పుడు ఎలెక్షన్‌లలో సింగిల్ ఓటు మెజారిటీ వచ్చినప్పుడు, దానిని ఒక ఓటు ఎక్కువగా వచ్చిందని చెప్పి, ఆ ఎక్కువ వచ్చిన వ్యక్తి గెలిచినట్లుగా declare చేసినప్పుడు – అదేవిధంగా విశ్వాసరాహిత్య తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు, ఒక ఓటు ఏ వైపు అయితే ఎక్కువ వస్తుందో ఆ ప్రకారంగా నిర్ణయించడం చక్కటి మార్గం అని — నేను భావిస్తున్నాను తరువాత Recall of Members గురించి చాలామంది మెంబర్లు వారి తాలూకు అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఇది సరి అయినది కాదని నా అభిప్రాయం కారణం ఏమిటంటే, ఒక ప్రక్క రహస్య ఓటింగు పెట్టాం రెండవది విశ్వాసరాహిత్య తీర్మానంకూడా ఉంది

(Sri K. Punnaih in the Chair)

గ్రామసభ్యులుకూడా ఎప్పటికప్పుడు పంచాయితీ పరిపాలనను పునర్ విమర్శ చేసుకోడానికి చక్కటి అవకాశం ఉన్నది గనుక — ఈ Recall of Members అనేది గ్రామస్థాయిలో పెట్టడం బాగాలేదు అంతేగాకుండా శాసనసభల్లో Higher bodies లో పెట్టి, ఇది ఏ విధంగా పని చెస్తున్నదో చూసి — అప్పడు అట్టడుగున ఉన్న గ్రామస్థాయికి పంపించడం చక్కటి మార్గం అని, నా అభిప్రాయం పంచాయితీల పునర్నిర్మాణం గురించి ఈ చట్టంలో ప్రత్యేకంగా చెప్పారు మా జిల్లాలో ఒక మాసం క్రిందట — పంచాయితీలకు ఒక వెయ్యి జనాభా అయినా ఉండాలి లేక ఒక వెయ్యి రూపాయల రాబడి అయినా రావాలి — అని చర్చ చేసినప్పుడు — ఆ సమయంలో పంచాయితీ సమితులకు నిర్ణయం తీసుకోడానికి అవకాశం కల్పించవలసిందని మేము అందరం కోరినాం పంచాయితీ సమితులలో ఈ తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు—ప్రతి గ్రామం తాలుకు పంచాయితీ ప్రతినిధే గాకుండా, గ్రామస్థాయిలో ఉన్న ప్రజలు యావన్మంది కూడా, పంచాయితీ సమితి level లో వచ్చి, అయ్యా, మాకు ఉన్న పంచాయితీలలో గత 5, 6 సంవత్సరాలుగా గ్రామస్థాయిలో మా సమస్యలను మేము పరిష్కరించుకోడానికి, మా తాలుకు ప్రతినిధిని పంపించుకోడానికి చక్కటి అవకాశం కలుగజేసిన ప్రభుత్వం — ఈనాడు దీనిని వెయ్యి రూపాయిల రాబడి అయినా ఉండాలి, లేక వెయ్యి జనాభా అయినా ఉండాలనే ప్రాతిపదికపై — ఈనాడు మాకుఉన్న హక్కులను తిరిగి వెనక్కు లాక్కొంటోందని ఘోషించారు ఒక విధంగా ఏమంటున్నారు అంటే - lower bodies ఎంత చిన్నగా ఉంటే అంత సూక్ష్మంగా పంపాలని, పని జరుగుతుందని ప్రభుత్వం చెపుతోంది రెండవ ప్రక్కనుంచి ఈ విస్తృత bodies చేస్తున్నారు అందుచేత దూరం కూడా ఎక్కువ అయిపోతోంది ప్రజల దగ్గరనుంచి, ప్రతినిధుల దగ్గరనుంచికూడా, Schemes సరిగ్గా వేయటం లేదని, అన్యాయం జరుగుతోందని ఆందోళన బయలు దేరింది దీనిని గురించి పంచాయితీ సభ్యులు ప్రత్యేకంగా కలక్టరు వారిని కలుసుకొన్నారు విధిలేదంటె, 500 జనాభా అవనివ్వండి,—వెయ్యి రూపాయిల జనాభాకు ఎక్కువ ఇచ్చుకొంటాము కాని - ఈ పరిస్థితులను మాత్రం మార్చడానికి వీలు లేదని అన్నారు పంచాయితీలను కలపడాన్ని ఏవిధంగాను హర్షించమని, వ్యతిరేకిస్తామని కూడా తెలిపారు ప్రతి పంచాయితీ సమితికూడా తీర్మానాలు పాస్ చేసి పంపించింది అందువల్ల ప్రభుత్వం మాత్రం 500 జనాభా, 500 రూపాయిలు రాబడిని ప్రాతిపది

కలు లెక్కలోకి తీసుకోకుండా పంచాయితీలను ఏర్పరచిననాడు చాలా బాగుంటుంది గత 5, 6 సంవత్సరాలనుంచి ఈ చిన్న పంచాయితీలు ఎంతో చక్కగా వాటి తాలూకు పరిపాలనను నిర్వహిస్తున్నట్లు, గవర్నమెంటు రికార్డులే తెలుపుతున్నాయి అవి ఒకసారి చూచినట్లయితే ప్రభుత్వానికి తెలియక పోదు ఇకపోతే మార్కెట్లు ఉన్నాయి ఈ మార్కెట్లన్నీ జమీందార్లు, ముఖాసాదార్లు, ఇతర వ్యక్తుల చేతుల్లో ఉన్నాయి అవి ఇంతవరకు పంచాయితీల చేతుల్లోకి రాలేదు కాని చట్టంలో మాత్రం మార్కెట్లన్నీ కూడా పంచాయితీలకు వస్తాయని చెబుతున్నారు జమీందారులు కానివ్వండి, ఇతరవ్యక్తులు కానివ్వండి - వారు నిర్వహించే మార్కెట్లకు మాత్రం నష్ట పరిహారం ఇవ్వకుండా పంచాయితీలకు hand over చేయటం కష్టతరం అని ప్రభుత్వం భావిస్తున్నది ఏది ఏమైనా చట్టం పాస్ అయన మరునాటినుంచి పంచాయితీల పరం అయ్యేట్లు చూడాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను అంతేగాకుండా పోరంబోకు, భూములు బంజరులు పంచాయతీలకు వెంటనే స్వాధీనం చేయాలి మీకు స్వాధీనంచేస్తాం అని నామమాత్రంగా అంటున్నారు P C accounts ఉన్నాయి వేలంకూడా ప్రభుత్వమే వేస్తోంది అందుచేత డబ్బు కూడా సమంగా జమకట్టడం లేదు అందుచేత ఇటువంటి వన్నీ కలిపి ఈనాటినుంచే ప్రభుత్వం పంచాయితీలను అప్పగించాలని మనవి అంతేకాకుండా ప్రతి గ్రామంలోకూడా జనాభా పెరుగుతోంది ఇండ్లు కట్టుకోడానికి స్థలాలులేక, ప్రక్కన ఉన్న పట్టా భూముల్లో ఇండ్లు కట్టుకోవటం జరుగుతోంది దాని మీద తహసీల్దారుకు petitionలు పెట్టుకోవటం, లేకపోతే penalty లు చెల్లించుకోవటం జరుగుతోంది అందువల్ల ఇండ్లకు స్థలాలను కేటాయించవలసి వచ్చినప్పుడు, పంచాయితీలకు పూర్తి అధికారాలు ఇవ్వాలని మనవి చేస్తున్నాను న్యాయ పంచాయితీలను గురించి కూడా ఇందులో ఒకటి పొందుపరిచారు న్యాయపంచాయితీలకు పంచాయితీ సభ్యుల నుంచిగాని, గ్రామం నుంచి గాని ఒక మెంబరును delegate గా పంపించాలి ఇది సరిఅయిన పద్ధతికాదు కారణం ఏమిటంటే గ్రామపంచాయితీలు 5 సంవత్సరాలపాటు పరిపాలన చేస్తాయి న్యాయపంచాయితీలు మాత్రం 3 సంవత్సరాలు పరిపాలిస్తాయి Final term అయిపోయినతర్వాత, Second termలో ఒక సంవత్సరం తక్కువ వస్తుంది కాబట్టి వీరికి ఆ అధికారంలేదు గ్రామ ప్రజలు న్యాయపంచాయితీల Delegateలను పంపడానికి మాత్రమే ఓటుచేయాలి వారు ఎన్నుకొన్న ప్రతినిధులే సక్రమమైన ప్రతినిధులు ఇక accountలు ఉన్నాయి ఇవి అన్నీ చాలా చిందర వందరగా

ఉన్నాయి. Account పుస్తకాలలో పావలా డబ్బులు జమ వ్రాయడానికి, అర్ధరూపాయి ఖర్చు అయే కాగితాలు కనబడుతున్నాయి ఈ నాటి ప్రెసిడెంట్లలో చదువుకొన్నవారు అంత ఎక్కువగాలేరు కాబట్టి account లు అన్నీ చాలావరకు simplify చేసి, అర్థం అయ్యేట్లు చూడాలి అప్పుడు ప్రెసిడెంటులను నిలదీసి అడగడానికి అవకాశం ఉంటుంది ఇది ఎందుకయ్యా ఖర్చు పెట్టారు అంటే, ప్రెసిడెంటు చెప్పడానికి అవకాశం ఉండాలి ప్రజలకుగాని, మెంబర్లకుగాని అర్థంచేసుకునే capacity ఉండాలి ఇప్పుడు ఉన్న పరిస్థితులలో, ఏ ప్రెసిడెంటుకూ accountలో సంబంధంలేదు అందుచేత Surcharge లు పెట్టుకోవలసి వస్తోంది ఈ Accounts అన్నీ simplify చేయాలి అప్పుడు గాని దానిని సక్రమంగా నడుపలేమని మనవి చేస్తున్నాను

శ్రీ జి గంగారెడ్డి — (ముధోల్) అధ్యక్ష మహాశయా, ఏదైతే గ్రామ పంచాయతీ బిల్లు మనముందు వచ్చినదో దానిని సంపూర్ణముగా బలపరుస్తూ గాంధీగారు చెప్పినట్లు గ్రామ రాజ్యమే రామరాజ్యమునకు త్రోవ అని ఇందులో కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను మొట్టమొదట ఏమిటంటే పంచాయతీ ఎన్నికలు జరిగినచోట, సమితి ఎన్నికలు జరిగినచోట, శాసన సభ ఎన్నికలు జరిగినచోట, అందరు ప్రమాణము స్వీకరించుటకు అవకాశం అందులో ఉన్నది కాని పంచాయతీ ఎన్నికలు జరిగినకూడ పంచాయతీ ప్రథమ సభ జరిగినప్పుడు ఆ పంచ్ లకుకూడ ప్రమాణము స్వీకరించడానికి ఇందులో అవకాశము కనుపించడంలేదు అందుచేత ఒకవేళ ఆదేవిధముగా మనము ఇది ప్రజాతంత్రము అనుకున్నప్పుడు అందులోకూడ ఇది ఇమడ్చవలెనని కోరుతున్నాను. ప్రమాణము స్వీకరించాలి సర్ పంచ్ ఎదుట పంచ్ లు — లేకపోయినటువంటిది ఉంటే సర్ పంచ్ ఈవిధముగా స్వీకరించినటువంటిది ఉంటే బాగుంటుంది ఇందులో వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటిదానికి ఈనాడు ప్రభుత్వం లంచగొండితనము నేర్పుతున్నదని ఆయన అనుకోవచ్చు అది మాత్రము నేను ఒప్పుకోను ఎందుకొరకంటే లంచము ఎవరికి మరి కక్షలు అక్కడ అవుతుంటవి. కక్షలనేటటువంటిది ఉంటే ఏకగ్రీవంగా ఉండడానికి అవకాశములేదు అందుచేత ఈ కక్షలు, తగాదాలు, గ్రూపులు అన్నీ సర్వనాశనమై గ్రామాభివృద్ధి కావాలని చెప్పి ఏకగ్రీవంగా ఎన్నికగుటకు ఈ ప్రభుత్వం ఈనాడు ప్రోత్సాహమిస్తున్నది అందుచేత ఈనాడు గ్రామాలలో ఉండే కక్షలు, గ్రూపులు ఇవన్నీ దీనితో సమసిపోతాయని నేను భావిస్తున్నాను అందుకై కొందరు మిత్రులు చెప్పినాము గ్రామ సభ రెండుసార్లు ఎందుకు

ఒకేసారి అయినాసరే లేక ఎవరుకూడ 3 సార్లు నియమించాలని అనలేదు ఇందుకు కొందరు మిత్రులు అన్నారు గ్రామ సభలో కూర్చోటానికి రైతులకు అవకాశము చిక్కకుండా ఉన్నదని, వారికి పల్లెటూళ్ళ విషయములు తెలియవేమోనని అనుకుంటాను ఎందుకొరకని చూసినటువంటిది ఉంటే ప్రతినిత్యము కూడ ప్రజలు ఎన్నో ఇబ్బందులకు, గురిఅవుతూ ఉంటారు వాటికి నివారణోపాయాలు సూచిస్తూ ఉంటారు గ్రామ సభ ఎప్పుడు జరుగుతుంది; మా గ్రామానికి సంబంధించినటువంటి లెక్కలేమిటి, మన గ్రామములో జరిగే పరిస్థితి ఏమిటి అనేది ఆలోచిస్తుంటారు గ్రామ సభలు రెండు కంటే, మూడు పెట్టుకొనేటటువంటిది ఉంటే బాగుంటుందేమోనని నేను అనుకుంటాను అందుకొరకు మనము చూస్తున్నాము ఈనాడు ప్రతి సంవత్సరను ఆరంభము అయినప్పుడు విస్తరణ అధికారులుకూడా అందులో ఉంటారు కొందరు మిత్రులుకూడ చెప్పినారు. గ్రామ సభకు ఈనాడు ప్రిసైడు చేయడం, సమితి అధ్యక్షులు చేసినటువంటిది ఉంటే బాగుంటుందని అన్నారు వారి ఉద్దేశం, సమితి లోపల జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, జిల్లా పరిషత్తులోపల ఛీఫ్ మినిస్టరుగారు కూర్చొని చేయాలని వారి ఉద్దేశమేమో అర్థం కావడంలేదు గ్రామ సభ ప్రజలకు సౌకర్యములు కలుగజేయగల స్థితిలో ఉండాలి ఆ భారము మోసేటటువంటి సత్తాబలము కలిగివుండాలి ప్రజలను మెప్పించేటటువంటి శక్తి లేకపోతే బాగుండదు పంచాయతీ సర్‌పంచ్ దానిని పిలిపించి దానిలో ఉండే కష్టసుఖాలను తెలుసుకోవడం అవసరం ప్రథమ సంవత్సరం ఆరంభమైనప్పుడు ఒకవేళ విస్తరణ అధికారులు ఉంటే ఏ భూమిలో ఏ పంట పెట్టడానికి అవకాశం ఉంటుందో అని సవిస్తరంగా చెప్పేటటువంటిది ఉంటే మరి ప్రజలుకూడ తెలుసుకొని ఈ సంవత్సరం ఈ పంట పెట్టినట్లయితే చాల పంట వస్తుంది అనే అభిప్రాయము కలిగి ఎంతో మేలు కలుగుతుంది అందుకొరకై ప్రతి ఆరు మాసముల కొకసారి సమావేశమై గ్రామాలలో ఇంకా ఏవైనా తగాయిదాలు ఉంటే తేల్చుకొని సక్రమంగా పనులు జరుపుకొనేది ఉన్నట్లయితే బాగుంటుంది సంవత్సరానికి ఒకటే సారి బడ్జెటు సెషన్‌మాదిరిగా సమావేశమైతే లాభములేదు అందుకొరకు ప్రతి 6 మాసములకైనా ప్రజలు సమావేశం కావాలి వారు గ్రామంలో ఏదైనా నూతనంగా పూనుకొనే విషయం ఉంటే అందులో contribution ఉన్నటువంటి అవకాశం కలిగినప్పుడు మరి ఇంకా సంవత్సరం రాలేదే అంతవరకు దీనిని తల పెట్ట వీలులేదే అనేటటువంటిదానికి ఇందులో ఏమాత్రము అవకాశము లేకుండా ఉండాలి ఈనాడు తీసుకొచ్చినటువంటి పంచాయతీ గ్రామ సభ లోపల చాల మంచిదిగా ఉంటుందనుకొంటున్నాను ఇంకో సభ సంవత్సరానికి 3 సర్లు గ్రామ సభ ఏర్పాటుచేస్తే మంచిగా ఉండి

బాగుంటుందేమోనని అనుకుంటున్నాను దానికొరకై ఈనాడు కొందరు సభ్యులు చెప్పారు స్త్రీలు ఒక్కరేకాక ఇద్దరు ఉంటే బాగుంటుందని నేను అనేది వాళ్లకు కూడ పల్లెటూళ్ల విషయాలు తెలియవని ఎక్కడైనా పంచాయతీలు నడుపుతుంటే స్త్రీలు వచ్చి కూర్చొని ఆయా విషయముల గురించి చెప్పటానికి ఏమాత్రము భయము లేదు అందుకొరకే మనము చూస్తున్నాము బస్‌లలో పోతున్నాము స్త్రీలకొరకు నాలుగే సీట్‌లు ఉంటున్నాయి మరి ఒక్కరు కూర్చోవలసినటువంటిది ఉంటే బస్‌లో కూర్చోకుండా లేచిపోతారా ? అది నాకేమీ అర్థము కాలేదు అందుకొరకై ఈనాడు గ్రామాలలో స్త్రీలకు ఇచ్చినటువంటి అవకాశం చాల మంచిదిగా ఉన్నది ఎవరుగాని ఈ ప్రజాతంత్ర రాజ్యములో స్త్రీలకు ఉండే హక్కులను కాదనరు వాళ్ళు తెలుసు కున్నారు ఇంకా ఎక్కువ స్థానాలు ఇచ్చినా ఇవ్వవచ్చు పోరంబోకు భూములను, బంజరు భూములను, ఖారీజ్ ఖాతా భూములతో సహా, ఏదైతే బేరూన్‌మహుసురా అనేటటువంటిది ఉన్నదో అదికూడా పంచాయితీలకు ఇయ్యటం జరిగితే చాల మేలు కలుగుతుందని నేను ఆశిస్తున్నాను ఇంకో విషయంకూడా చెప్పదలచుకొన్నాను. నామినేషన్ ఫారం దాఖలు చేసినవారికి వోటర్స్ లిస్టును ఇవ్వవలసినదని కోరు తున్నాను అంతేకాకుండా, పోల్ అయ్యేలోపట ఈనాడు చూసినటువంటిది ఉంటే వతన్‌దారులు కాని, ఇస్నేదారులు కాని దానిలో చెప్పుకొన్నటువంటి లిస్టు అక్కడ ఉండదు తహశీలులో ఉంటుంది నిలబడినటువంటి వ్యక్తి ఆయనతో పోటీ చేసేటటు వంటి ఆయన పోయినప్పటికిని దానిలోపట ఉండే దాఖలా దొరుకదు దాని గురించి అందరకు తెలుసు. తెలియనటువంటివారు ఉండరు ఇస్నేదారులకు, వతన్‌దారులకు, లిస్టులు పంపాలి నిలబడినటువంటి వారి లిస్టులు తహాశీల్‌నుంచి పంపించినటువంటిది ఉంటే చాల బాగుంటుందేమోనని నేను ఒకే సూచన చేయవలెననుకొంటున్నాను బల వత్తేదారులని ఉన్నారు అయితే బలవత్తేదారులను ఈనాడు చూసినటువంటిది ఉంటే వాళ్ళు ఏదోపని చేసినటువంటి వాళ్ళుగానే ఉంటారు పెద్దవాళ్ళు వస్తే వాళ్ళకు అన్ని విధాలా సౌకర్యములు చేసేటందు కొరకై ఏర్పాటు చేయబడినటువంటివారు వాళ్ళకు కొంతైనా ఇచ్చేటటువంటిది ఉన్నది ఈనాడు సేత్ సింధీలుగాని, నీరడీలుగాని వాళ్ళకు ప్రభుత్వంతరఫు నుంచి ఇచ్చే డబ్బు దొరుకుతుంది అటువంటివాళ్ళకు నిలు చుండడానికి అవకాశంలేదు ఇంకా వేరే బలవత్తేదారులనేవాళ్ళు ఉన్నారు వాళ్లకు బరాబరిగా వచ్చేటటువంటి వాళ్ళు ఉన్నారు అందుచేత వాళ్లవల్ల అపాయము కలగ దేమోనని నేను అనుకొంటున్నాను ఇంకా నేను మనవి చేస్తున్నాను ఈ పంచాయతీ బిల్లు తెచ్చినప్పుడు నేను కొన్ని గ్రామాలకు వెళ్ళినప్పుడు అక్కడ అంటున్నారు

ఏంటయ్యా, మరి ఈ పంచాయతీ బిల్లు వచ్చినదికాని, అక్కడ అయితే శాసనసభా సీట్లు రిజర్వ్‌డ్ ఉన్నాయి రిజర్వ్‌డ్ లోపట మరి జనరల్ వార్డుకు అక్కడవాళ్ళ విషయంలో చెప్పుకోడానికి అవకాశం లేకుండా రిజర్వేషన్ ఉన్నది మరి ఆ స్థలములోకూడ ఈనాడు శాసన సభ రిజర్వు స్థలాలలో రిజర్వేషన్‌లోకూడ మరి అక్కడక్కడ కూడ వీళ్ళకు రిజర్వేషన్ ఉన్నదా అని అడుగుతున్నారు అంటే మరి ఎందుకంటే హరిజనుల సంఖ్యగాని, షెడ్యూల్డు ట్రైబ్స్ సంఖ్యగాని ఎక్కువ ఉన్నప్పటికి అక్కడ ఈ జనరల్ వాళ్ళకు రిజర్వ్‌డ్ ఇచ్చేది ఉంటే బాగుంటుందేమో నేను అనేది ఏమిటంటే -ఏవైతే శాసన సభ రిజర్వు స్థానాలు ఉన్నాయో అందులో హరిజనులకు ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చి ప్రతి గ్రామములో సర్‌పంచ్‌లుకూడా వాళ్ళే ఉండడానికి అవకాశం ఉన్నప్పుడు ఇక్కడ రిజర్వేషన్ సీటు చేయడానికి అవకాశం ఉంటుందేమోననే సూచన ఉన్నది కాని ఇది దానికొరకై మరి ఇప్పుడు అక్కడక్కడ కూడ ఎక్కువ స్థానాలు ఇస్తారేమోనని చెప్పి నేను ఈ ఎక్కువ చెప్పదలచుకోలేదు అంగుకొరకే ఇప్పుడు ఇంకొకటి సమితి చట్టములోపట, పూర్వము పంచాయతీ లోపట వతన్‌దారుగాని నిలవడానికి అవకాశం లేకుండా ఉన్నది మరి standing committee మెంబర్సుగా గాని, కో ఆప్షన్ మెంబర్సుగాగాని అందులోపట ఏమి వ్రాయించినది లేకుండె అందుచేతనే మరి ఈనాడు సర్‌పంచ్ కావాలంటే వతన్‌దారుగా ఉన్నటువంటివాడి కో-ఆప్షన్‌లో వతన్‌దారుగా ఉండి మరి standing committee లో కార్గుజారీగా పని ఉండినటువంటివాడు సమితిలో చేసి ఉండినటువంటిది ఎందరో ఉన్నారు కమిటీ జరిగినప్పుడు మంత్రిగారితో మేము మనవి చేసుకొన్నప్పుడు పంచాయతీ వాళ్లకు ఉన్న రూల్సు నిర్బంధములు ఉన్నవో ఇవికూడా కో-ఆప్షన్‌లో ఉండేటటువంటి వాళ్ళకుకాని, standing committee లో ఉండే వాళ్లకుగాని ఆ విధముగా దీనిలో పొందుపరుస్తానని హామీ యిచ్చేదరా? అందుచేత నేను ఈ ముఖ్యమైన విషయాలు వరొకసారి మనవి చేస్తున్నాను, నేను మనవి చేసేది ఏమిటంటే, వోటర్స్ లిస్టుతోసహా, ఏదైతే నిలబడినటువంటి వారి లిస్టుఉన్నదో అది ఇచ్చినటువంటిదైతే చాల మంచిగా ఉంటుందని తెలియజేస్తూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎ సర్వేశ్వరరావు - అధ్యక్షా, ఈ పంచాయతీ బిల్లును, ఇతర బిల్లులను సమన్వయం చెసి ఒక కొత్త బిల్లును మాత్రం ప్రవేశ పెట్టారు ఇందులో ప్రసంసించదగిన విషయాలు ఉన్నాయి. ప్రశంసించలేనటువంటి విషయాలుకూడా ఉన్నాయి, మంచివి ఉన్నవి, చెడు వున్నవి అయినప్పటికీ దీనిని బాగా sugar coat చెయ్యడంవలన

ఒక sugar coated pill మాదిరిగా తయారైంది కొంతమందికి ఇది తియ్యతియ్యగా కనుపించడంవల్ల, ఆ లోపలవున్న చేదు స్వభావమును మాత్రము బాగా వ్యక్తం చేయలేకుండా వున్నారు మన మంత్రులలో మంచి dash, మంచి push ఉన్నటువంటి Planning మంత్రిగారు ఇటువంటి బిల్లు తీసుకురావడం చాలా ఆశ్చర్యంగా కనిపిస్తున్నది. ఇది ఎప్పుడో 40 సంవత్సరాలకు పూర్వము ఉండినట్లయితే, మెచ్చుకోడానికి ఏమైనా అవకాశం వుండేది కాని ఈనాడు యీ బిల్లు తగునా, ఈ పరిస్థితులకు అనుగుణముగా వున్నదా, is it in tune with the circumstances and the conditions we live in - అనేది చూచినట్లయితే మాత్రం, అందులో హర్షించే భాగము తక్కువ అని అనిపిస్తున్నది ఇది కొంచెం ఇంచుమించుగా ఒక Miniature Municipalities బిల్లుమాదిరిగా వున్నది తప్ప, అంతకుమించి ఏమీ కనుపించడం లేదు ముఖ్యంగా అసలు, పంచాయతీని ఏవిధంగా నిర్మాణం చేయాలని ఆలోచించినప్పుడు పైనవున్న commissioner వద్దగా అధికారవర్గానికే ఎక్కువగా అధికారాలు కనుపిస్తున్నాయన్నమాట ఒక రెవిన్యూ village గాని, రెవిన్యూ తాలూకాలోని భాగాలుగాని చేయవచ్చునని చెప్పుతూ, ఎక్కువ అధికారాలు పైవారికి ఇవ్వడం సరిపోతుంది. అయితే ఒక వంద మంది వున్నదానిని కూడా పంచాయతీ చేయడానికి అవకాశాలు కనిపిస్తున్నాయి పంచాయతీ కావాలా అక్కరలేదా అంటే, ఆఖరుకు వంద ఉన్నా, 50 మంది ఉన్నాసరే, పంచాయతీ కావాలనేవారు ఈనాడు వున్నారు, లేకపోలేదు – ఎందుచేతనంటే, ఈనాడు ఏ పంట లేకపోయినా, పంచాయితీల పంట, పంచాయితీ ప్రెసిడెంట్ల పంట అనే slogan ఎక్కువగా రావడంవల్ల, చాలా మంది దీనిని హర్షించవచ్చు కాని ఇది ఎంతవరకు పంచాయితీలో వున్న ప్రజలకు ఉపయోగపడుతుంది, అన్ని plans దృష్టిలో పెట్టుకొని సర్వతోముఖంగా బాగుచేయడానికి అవకాశం ఎట్లా వున్నది అనే ప్రశ్న వేసుకొన్నట్లయితే మాత్రం, ఇది బాగా కన్పించదు అందుకోసం, వెయ్యి జనాభా వున్న దానికి పంచాయితీని సృష్టించుకొన్నట్లయితే, బాగుంటుంది కాని ఏదో compromise గా తీసుకొని 500 జనాభాకు పెట్టుకొన్నప్పటికి, ప్రక్కనే అక్కడ ఇంకొక 500 జనాభావుంటే, దానికి ఒక పంచాయితీ చేయాలంటే మాత్రం కాదు Minimum 500 ఉన్నప్పుడు ఒక పంచాయితీని సృష్టించుకోవచ్చును మరి దానికి కాస్త దూరంగా, 2 కిలోమీటర్లుగాని 2-1/2 కిలోమీటర్లుగాని ఉన్నప్పుడు, అది మరొక పంచాయితీగా సృష్టించవచ్చును తప్ప ప్రక్క-ప్రక్కనే 1/4 ఫర్లాంగుకు, 1/2 ఫర్లాంగుకు 500 మందితో ఒక్కొక్క పంచాయితీని సృష్టించడానికి మాత్రం నేను అంగీకరించలేను అందుకోసం, పంచాయితీ

నిర్మాణంలో పెద్ద లోపము కనిపిస్తున్నది దీనిని సవరించినట్లయితే కొంతయినా బాగుంటుంది ఈ పంచాయతీ రాజ్ అనేది గాని, పంచాయతీ నిర్మాణంగాని మనకు క్రొత్త విషయం కాదు ఇంతకంటె చక్కగా దేదీప్యమానంగా ఈ పంచాయితీలు వెలిగిన రోజులు ఉన్నాయి మన చరిత్ర చదివినట్లయితే అది తెలుస్తుంది ఋగ్వేదమునాటి కాలములోనే ఈ పంచాయితీలు అంత చక్కగా, శక్తివంతంగా పని చేయుచుండినట్లు చరిత్ర చెప్పుతున్నది పూర్వము Greek States ఉన్నాయి అవికూడా చక్కని పంచాయితీలుగా వుండేవని చెపుతున్నారు అదేవిధంగా రష్యాలో మీర్ అనే పద్ధతి మీద గ్రామ సంస్థల నిర్మాణం అనేది మన భారతీయ సంప్రదాయాన్ని అనుసరించి వున్నవని చెప్పుతారు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొన్నప్పుడు, వారు ఏవిధంగా పనిచేశారని చూచినప్పుడు, వారు ఎంతో చక్కగా పని చేశారని మాత్రం తెలుస్తుంది. అయితే ప్రధానంగా ఒక విషయం మాత్రం గమనించవలసియున్నది ఆనాడు ఆర్థిక అసమానత్వంలేదు గ్రామ జీవితంలో గ్రామస్థులందరూ కలిసి సమిష్టిగా బ్రతకడము, జీవించడము వుండేది ఒక వ్యక్తిని మరొక వ్యక్తి దోచుకోవడానికి ఒకరి కష్టాన్ని ఇంకొకరు అనుభవించడానికి అవకాశాలు అప్పుడు లేవు అటువంటి వ్యవస్థ ఆనాడు వుండబట్టే ఆనాడు అవి దేదీప్యమానంగా వెలిగినాయి వాటిని దృష్టిలో పెట్టుకొని మనము ఈ వ్యవస్థలు, ఈ సంస్థలు, వీటి ఆర్థిక స్థితులు ఏవిధంగా నిర్మించుకోవాలనే ప్రశ్న వేసుకొన్నప్పుడు కొన్ని కొన్ని మార్పులు ఈనాటి చట్టములో చేసినట్లయితే అది సమగ్రం అవుతుందని చెప్పవచ్చును కాలం మారితే, కొన్ని amendments తరువాత తీసుకోవచ్చు దానిని మనం ఆవిధంగా బాగుచేసుకోవచ్చు. కాని ఇప్పుడు ఉన్నది ఉన్నట్లు చూస్తే మాత్రం ఎక్కువగా ప్రశంసించడానికి అవకాశంలేదు ప్రశంసించదగిన విషయాలు వున్నాయి లేవు అనడానికి అవకాశం లేదు కాని ఈ అప్రశంసకు సంబంధించిన భాగాలు మాత్రం సవరణ చేసినట్లయితే చాలా బాగుంటుందని నా అభిప్రాయము.

తరువాత noconfidence విషయంలో two thirds majority ఉంటే అది తేల్చుకోవచ్చునవేది పెట్టారు ఈనాడు మునిసిపాలిటీలలో గాని, గ్రామాలలో గాని, ఉన్న పరిస్థితులు ఆలోచించుకొన్నప్పుడు ముఖ్యంగా ప్రజలమీద ఆధారపడి లేకపోతే ఎన్నుకోబడిన వాళ్ళమీద ఆధారపడి జాగ్రత్తగా ఆ వ్యవస్థ నడవాలన్నట్లయితే, simple majority ఉంటే బాగుంటుందన్నమాట ఎవరుమట్టుకు వారు జాగ్రత్తగా వుంటారు, జాగ్రత్తగా పనులు నిర్వహిస్తారు ఏ క్షణమైనా ఏ ప్రమాద

మైనా రావచ్చునసే భయముచేత ప్రజలయొక్క మనస్సును, వారి అవసరాలను దృష్టిలో వుంచుకొని పని చెస్తారు కనుక simple majority వుంటే చక్కగా వుంటుంది Two thirds majority తీసివేయడం చాలా సమంజసంగా వుంటుంది

తరువాత సర్ పంచ్, executive officers, సమితులు అవి చూచినప్పుడు ఎందుకో ఈ మమకారం మనకు వదలలేదు అనిపిస్తుంది ఈ సర్ పంచ్ ను ఎక్కువగా strengthen చెయాలి. పటిష్టవంతం చేయాలి Executive officer, ఒక secretary గా పనిచేసినట్లయితే బాగుంటుంది ఒకవేళ సర్ పంచ్ గాని, పంచాయతీ గాని సరిగా పని చేయకపోయినట్లయితే, దానికొక process, విధానము వున్నది. దానిని దారిలో పెట్టటానికి అవకాశాలు లేనప్పుడు, వెంటనే తీవ్రమైన చర్యలు తీసుకో వచ్చు, Supercede కూడ చేయవచ్చు అయితే ఈ supersession నే దృష్టిలో పెట్టుకోకూడదు దానికి కొన్ని కొన్ని పద్ధతులు అవలంబించి, అప్పటికీ బాగుపడక పోతే, supersession చర్యలు తీసుకోవచ్చు supercede చేసిన తరువాత, అది అలాగే వుంచడానికి అవకాశం వుండకూడదు ఇప్పుడు వున్న పద్ధతి చూస్తే, supercede అయిన తరువాత, 1–1/2 సం, 2 సం లు కూడా అలాగే వుంచుతూ ఉంటారు అన్నమాట ఆ విధంగా కాకుండా, 3 నెలలకు 4 నెలలకు తిరిగి ఎన్నికలు పెట్టి నట్లయితే, supersission కు అంగీకరించడానికి అభ్యంతరంలేదు ఈ సూచనకూడా దీంట్లో చేరిస్తే బాగుంటుంది

మరొకటి, ఈనాటి వ్యవస్థను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఒక పంచాయితీనిగాని, మునిసిపాలిటీని గాని, మరొకదానిని గాని wards క్రింద విభజించినట్లయితే కొన్ని చిక్కులు వస్తున్నాయి. డబ్బుకు చాలా ప్రాధాన్యత ఏర్పడుతున్నదని ప్రతి ఒకరికి తెలుసు ఈ సమాజములో, ఈ స్థితిలో మనము ఇంకా ముందుకు వెళ్ళవి స్థితిలో యీ wards ప తి పెట్టినట్లయితే అవన్ని pocket burrows అవుతాయి డబ్బు ఎవరి చేతుల్లో వుంటే వారికి ఒక pocket burrow గా తయారవుతుంది అందు చేత దామాషా పద్ధతిని పెట్టినట్లయితే, ప్రజలు తమ బలా బలాలుబట్టి, ప్రజల అభి మానాన్నిబట్టి, వివిధ అభిప్రాయాలు వున్నప్పుడు, లేక వివిధ వర్గాలు వున్నప్పుడు, వివిధ పార్టీలు వున్నప్పుడు వారికి చక్కటి అవకాశం వుంటుంది సర్వతోముఖంగా ఏ గొడవ లేకుంటే పంచాయితీ నడపడానికి అవకాశం వుంటుంది అదేవిధంగా బడ్జెట్ కు సంబం ధించి, ఆ returns అన్నీ సమితికి పంపించాలంటున్నారు. ఆ సమితి అవి సక్రమంగా

వున్నాయా లేదా చూచి, అవసరమైతే modify చేసి పంపిస్తారు ఇది చెప్పడానికి చాలా తేలికగానే వుంటుందికాని, మామూలుగా కలెక్టరుకు సమాధానం వ్రాయాలన్నా సంవత్సరాలుపట్టే రోజులలో ఇది అంత సులభంగా జరగడానికి వీలులేదు ఇది redtapism కు నిలయము It has become a den of redtapism అటువంటప్పుడు, ఈ procedure అక్కరలేదు ఆ గ్రామంలో లక్షలు కోట్లు డబ్బుగాలేదు ఉన్న కొద్ది మొత్తాన్ని వాళ్లే పరిపాలించుకోగలుగుతారు, చక్కగా చేసుకోగలుగుతారు అందుచేత అక్కడికి ఇక్కడికి, పంపించడం అక్కరలేదు

అన్నిటికంటె dangerous element ఒకటి దీంట్లో ఉన్నదన్నమాట అది ఈ township దీంట్లో తీసుకువచ్చి పెట్టారు దాని విషయం లోతుగా చూస్తే, అది చాలా ప్రమాదమన్నమాట పైగా దానికి nomination అసలు ఈ towship నిర్మాణం సిద్ధాంతం పనికి రాదు దీనివల్ల అది పంచాయితీకి ఇచ్చేదానికి వీలులేదు మునిసిపాలిటీగా declere చేయుడానికి వీలులేదు ఈ రెంటి మధ్యలో పెట్టి ఏదో ఒక రకంగా ఒక గమ్మత్తైన నాటకం ఆడించేదానికి అవకాశం వున్నది దాంట్లోను nomination[1] కొన్నాళ్లు R D O Chairman గా ఉంటాడనే ప్రశ్నే లేదు అసలు ఈ town ship principale మంచిది కాదు ఉదాహరణకు, తణుకు పంచాయితీ ఉన్నది అది మునిసిపాలిటీ కావాలని అనేక సంవత్సరాలనుంచి గొడవ చేస్తున్నారు ఏకగ్రీవంగా దీనికి తీర్మానాలు పెట్టి చేస్తున్నారు దీనికి మునిసిపాలిటీకి ఉండవలసిన లక్షణాలన్నీ వున్నాయి అయినప్పటికి ఒక పెద్ద మనిషివల్ల, మహామహా వీరుడైనటువంటి ఒక అతనివల్ల దానిని మునిసిపాలిటీగా delare చేయుడానికి వీలు లేకుండా పోయింది ఎందు చేతనంటే, అది మునిసిపాలిటి అయినట్లయితే, అతని పరిస్థితి చాలా దెబ్బ తింటుందన్న మాట దానికి ప్రక్కనే ఆ town కు సంబంధించిన ఒక చిన్న గ్రామం ఉన్నది అతనియొక్క వ్యవస్థ factories అన్నీ ఆ గ్రామంలో వున్నాయి అవి ఆ విధంగా separate గా పెట్టుకొని అనుభవిస్తూ వున్నాడు దానిని మునిసిపాలిటీ చేసినట్లయితే, ఆ గ్రామంకూడా మునిసిపాలిటీ క్రిందకు వచ్చి, ఆ పన్నులన్నీ అతనిమీద పడతాయి అన్నమాట అయిదే తణుకు, ఆ గ్రామం వేరువేరు కాదు, ఒక గొంది లేక సందు వాటిని divide చేస్తుంది తప్ప మరేమికాదు అందుచేత మనం divide చేసినట్లయితే, ఈ town ship ఆయనకు బాగా ఉపయోగపడుతుంది దానివల్ల ఆ గ్రామానికి ఏ విధమైన ఉపయోగంలేదు, డబ్బు వచ్చే పరిస్థితిలేదు కాని ఆయన సౌభాగ్యానికి మాత్రం[1] ఆ గ్రామానికిగాని, ఆ పట్టణం బాగా ఉపయోగపడు

పడుతుంది కాని ఈ పట్టణానికిగాని, ఆ పల్లెకుగాని అదేమీ ఉపయోగపడు అందు చేత ఈ town ships మనం వుంచకూడదు అంతే కాకుండా recall అనేది ఒకటి చాలా ముఖ్యము ఈ recall అనేది చాలా సార్లు మనం చెప్పుకొంటున్నాము ఈనాడు ఆ recall అనేది పెట్టినట్లయితే చాలా చక్కగా వుంటుంది కనీసం దానిని experimental basis మీదనైనా తీసుకొన్నట్లయితే, హర్షించడానికి వీలుం టుంది అందువెక ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని, వెంటనే ఈనాడే చట్టాన్ని సంపూర్ణంగా, సమగ్రంగా చేయుకపోయినప్పటికీ, కాలానుగుణంగా సాధ్యమైనంత వరకు కాలానికి దగ్గరగా వుండే దానికి వీలుగా చేసినట్లయి తే, పరిస్థితులు stabilise అవుతాయి అందరికీ ఉపయోగపడుతుంది, ఇవి working orders లో ఉంచడానికి వీలవుతుందని చెప్పదలచుకొన్నాను

తరువాత, ఈ సర్‌పంచ్, ఉపసర్‌పంచ్ పదాల విషయంలో, సర్‌పంచ్ అనేది ఒక ఉర్దుమాటగా ఉన్నట్లు తెలుస్తున్నది, కాని ఉప అనేది సంస్కృతం, ఒక ఉర్దు మాటను తీసుకువచ్చి ఒక సంస్కృత పదమును కలిపి ఉపసర్‌పంచ్ అన్నారు అది పంచో, లాగో, షర్టో తెలియదుగాని, సర్‌పంచ్ ప్రక్కనే ఉపసర్‌పంచ్ అని పెట్టడం కొంత కటువుగా వినిపిస్తుంది సర్‌పంచ్ అనేది ఉర్దు అయితే, 'ఉప' కు కూడా ఒక ఉర్దుమాట పెట్టండి లేకపోయినట్లయితే ప్రసిడెంటు, వైస్‌ప్రసిడెంటు లేక అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు అని పెట్టండి ముఖ్యంగా ఆ రెండు పదాలు ఒకే భాషలో పెట్టండి అది Tamil గాని, Urdu గాని, Bengali గాని, ఆ రెండు పదాలు ఒకేభాషలో వుంటే బాగుంటుంది ఇందాక మన బిల్లులో ఒక మార్పును సూచించారు ఈ Village Panchayat Act ఇదేమిటి గ్రామ పంచాయత్ అంటే బాగుంటుందని ఆవిధంగా కొన్ని కొన్ని మార్పులు చేస్తే బాగుంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ సి బాలిరెడ్డి — అధ్యక్షా, ఈపంచాయితీ బిల్లుపైన, గౌ॥ప్లానింగ్ శాఖా మాత్యులు చెన్నారెడ్డిగారు చాలమందితో సంప్రదించి ఉంటారు యమ్ ఎల్ ఏలు. యమ్ యల్ సీలు ఇంకా రాజకీయనాయకులు, అందరితో విచారించి ఈ బిల్లును చాల ఉత్సాహంగా, ఉద్రేకంగా ప్రవేశపెట్టారు అయితే గ్రామాలలో ఇప్పుడు వాతావరణం ఎలా ఉన్నదో విచారించవలసి యున్నది ఈ తేదీలు ప్రకటించినందున గ్రామాలలో చలనం బయలుదేరింది తేదీలుచూస్తే పంచాయితీ ఎలెక్షన్సు వస్తున్నా

యని, పనులు తొందరగా చేసుకొనుటకు తయారయ్యే పరిస్థితి ఏర్పడింది అయితే ఈ పంచాయతీ పద్ధతి మనకు కొత్తదికాదు ఎన్నడో గాంధిమహాత్ముడు పంచాయతీ రాజ్యం, గ్రామ రాజ్యం ఏర్పాటుకావాలని కలలుకన్నారు అది ఈరోజు ఒక కళగా మార్చి ఈ బిల్లు రూపంలో రూపొందించారు ఇది కల్ల కాకుండా చేస్తారని ఆశిస్తున్నాము ప్రజలలో రెచ్చగొట్టిన ఉద్రేకాన్ని అణిచే పద్ధతి ఉన్నదా? వారిని సమాధానపరచే వీలున్నదా ?—అనేది ఆలోచించవలసిన బాధ్యత ఇక్కడ ఉన్న శాసన సభ్యులమీద, రాష్ట్రాన్ని పరిపాలించే మంత్రివర్గంమీద ఉన్నది ఈ ఉద్రేకాన్ని తగ్గించడానికి ఆలోచనచేసి అందరికీ ఆదర్శప్రాయంగా ఉండేట్లు, వైనందిన పరిపాలనలో ప్రభుత్వం కల్పించుకొనకుండా, గ్రామంలో కక్షులులేకుండా ఉండేట్లు చేస్తే కొంతవరకు న్యాయంగా ఉంటుంది వీరు కాంగ్రెసువారు కాబట్టి ఈ బిల్లు తప్పకుండా పెట్టవలసినదే అందుకు హర్షిస్తున్నాను ఈ బిల్లులో చేర్చిన క్లాజులు కొంతవరకు బాగానే ఉన్నవి అయితే వీటిని అమలు జరుపుటలో ఎంతవరకు సఫల మవుతారో చూడాలి పరిపాలనకు అన్నిటికంటె మొట్టమొదటి పునాది — పంచాయతీ దానిని కట్టుదిట్టంగా చేసుకోవాలి ఏ ప్లాను వేసినా, ఏ పద్ధతిన ఇక్కడ తీర్మానాలు చేసినా అమలుజరిపే బాధ్యత వారిదే పంచాయతీ లోనే ఈ ప్లాన్సు అన్నీ అమలుజరపాలి ఇది ప్రజాళీకానికి సంబంధించినది సులభంగా ఏదో తయారు చేస్తే బిల్లుకాదు దీనిని ఏవిధంగా అమలు జరుపుతారో ? న్యాయపంచాయతీలు, Conciliation Board పెట్టారు హైపవర్ కమిటి ఒకటి పెట్టారు అది పల్లెలలో తిరిగి, తాలూకాలు తిరిగి పెద్దవారుగా ఉన్న వారినిగాని, ఏ రాజకీయ పక్షానికి చెందని వారినిగాని, విచారించి ఎలెక్షన్సుకంటె ముందుగ తిరిగి ప్రశాంతత ఏర్పాటు చేయుటకు ప్రయత్నిస్తే కొంతవరకు బాగుంటుంది నాకు భయంగా వున్నది—ఎలెక్షన్సు వస్తున్నవంటే ప్రతి పల్లెలో ఉద్రేకాలు రేకెత్తుచున్నవి గలాట పడటానికి సంసిద్ధమవుతారు— అటువంటి పరిస్థితులలో ముందుగా హైపవర్ కమిటీని వేసి రాజకీయ పక్షాలలో ఒక్కొక్క లీడరును ఎన్నుకొని జిల్లాలలో ప్రచారంచేసి రావాలని విన్నవించుకొంటున్నాను

ఎన్నికలు రహస్యంగా జరగాలన్నారు, మార్కింగ్ సిస్టం అన్నారు, బాగానే ఉన్నది అయితే ఈ మధ్య జనరల్ ఎలెక్షన్సులో చూసిఉంటారు దానిలోకూడ అన్యాయాలు జరిగే పరిస్థితి ఏర్పడింది అక్కడఉండే ఏ గ్రామపెద్దకైనా ఆగ్రహం వస్తే ఉద్యోగస్తులు అక్కడ ఎలెక్షను ఆఫీసర్సుగా ఉండటానికి తావులేదు వారే

ముద్దర వేస్తుంటే ఆటంకం చేయుటకు వీలులేని పరిస్థితులు గ్రామంలో ఉన్నవి అటు వంటివి జరిగినవి కనుక మార్కింగ్ సిస్టములో కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని పదే పదే ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఆ సమయంలో పోలీసుబందోబస్తు ఎక్కువ చేయాలి గత ఎన్నికలలో అట్లా జరగలేదు కాబట్టి అనుభవ పూర్వకంగా చెప్పాల్సిన అవసరంవచ్చింది

No-confidence motion గురించి చెప్పారు Simple majority ఉంటేచాలు అని అనుకొంటున్నారు కాని పల్లెలలో వాతావరణం అట్లాలేదు అనుభవంలో చూస్తే ఇప్పుడు పెట్టిన బిల్లే కొంచెం నయంగా ఉంటుందేమో. లేకపోతే ఎప్పటికప్పుడు దింపటానికి వీలుగా ఉంటుందేమో, అనుకుంటున్నాను

న్యాయపంచాయతీ పద్ధతి బాగానే ఉన్నది నేను అనుభవపూర్వకంగా చూచాను మా తాలూకాలో మొత్తం రాష్ట్రంలో చూసిన ఎక్కువ ఖూనీలు అనే సంగతి అందరికీ తెలుసు శాంతిసంఘాలు పెట్టి పెద్ద మనుషులతో ఏర్పాటుచేసి ఉన్నాము కొన్ని కష్టాలు ఉన్నవి న్యాయపంచాయతీలు ఇప్పుడున్న పద్ధతిలో బాగున్నది అయితే నేను కోరేది—న్యాయపంచాయతీలకు ఎన్నికయ్యే పెద్ద మనుష్యుల వయస్సు 50 సంవత్సరాలు దాటిన వారిని పెట్టితే బాగుంటుంది అది దీనిలో అమెండ్ చేస్తే బాగుంటుందని విన్నవించుకొంటున్నాను ఉదాహరణకు మంత్రి చెన్నారెడ్డిగారున్నారు, అవతల మంత్రి రాజుగారు ఉన్నారు వారికీ వీరికీ వయస్సులో భేదం కాబట్టి ఉద్రేకంలో, ఆవేశంలో, కొంచెం భేదం ఉంటుంది కనుక న్యాయ పంచాయతీలలో 50 సం॥లకు మించి age limit పెట్టితే న్యాయంగా ఉంటుంది. చదువురానివారు పల్లెలలో ఉంటారని, న్యాయపంచాయతీకి ఎన్నుకుంటే వారికేమీ తెలియదేమోనని అంటే దానికి నేను అంగీకరించలేను చదువురాకపోయినా అనుభవం కలిగి న్యాయం చెప్పే పెద్ద మనుషులున్నారు M. A Economics చదివినంత మాత్రాన వ్యవసాయం చేయలేరు క్రీస్తు ఎప్పుడు చనిపోయారో చెబుతారుగాని, నాయన తద్దినం ఎప్పుడో చెప్పలేరు సైంటిస్టుగా, కెమిస్టుగా ఉండేవారు ఉప్పు పిండిలో ఉప్పు ఎంతో చెప్పలేరు కనుక అనుభవం ఉన్నవారు కావాలి.

తరువాత వోటర్సును చేర్చే విషయంలో రేపు ప్రొద్దున ఎలెక్షను అంటే రూ 20 కట్టి చేర్పిస్తారు గలాటలుజరుగుతాయి. కాబట్టి నామినేషన్స్ ఫైల్ చేసిన తరువాత వోటర్సును చేర్చుకోకూడదు అంతకుముందే వోటర్సులిస్టు ప్రకటించాలి నామి

నేషన్స్‌కు ఒక మాసం ముందునుండీ కూడ ఓటర్స్‌లిస్టులో ఎవరినీ చేర్చుకోకూడదని పెడితే ఎలక్షన్స్ న్యాయంగా జరగటానికి వీలుంటుంది ఇళ్లపన్ను వేయటం సబబుగానే ఉందిగాని, బండ్ల పన్ను వేస్తే గ్రామాలలోని ప్రజలకు చాలా కష్టంగా ఉంటుంది బండ్ల పన్ను వేయకుండా ఉంటే న్యాయంగా ఉంటుంది క్లాజు 74 లో కంపల్సరీ సర్వీస్ అని పెట్టారు ఇప్పుడే పల్లెలలో రెండు పక్షాలు పోట్లాడుకొనే దానికి తయారుగా ఉన్నారు ఎలక్షన్స్‌లో ఓడిపోయినవారికో కంపల్సరీ సర్వీసు చేయమని చెబితే, అది చాలావరకు గ్రామాలలో కొట్లాటలకు, గలాటాలకు దారి తీస్తుంది కాబట్టి "కంపల్సరీ సర్వీసు" అన్న పదం వేరేవిధంగా మారిస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను ఎకౌంట్స్ తయారుచేసే విషయంలో — మేము పంచాయతీ ప్రెసిడెంట్స్‌గా ఉండి ఆ కష్టం అనుభవిస్తున్నాము ఎకౌంట్ బుక్స్‌ను చూస్తేనే భయం అవుతుంది ఎకౌంట్స్‌కు పది పుస్తకాలు ఉన్నవి అవి వ్రాయటానికి మాకు అలవికావటములేదు గుమాస్తాలకు కూడ అవి చూస్తే భయంగా ఉంటున్నది అవి ఏమైనా సింప్లిఫై చేసేదానికి ప్రయత్నం చేయాలి పంచాయితీలు ఏర్పడగానే సమితులు ఏర్పడతాయి ఈ సమితులు ఎలా ఉండాలి, వాటికి ఎంతమంది ఆఫీసర్స్ ఉండాలనేది ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు మనకు ముఖ్యంగా కావలసినవి ఎగ్రికల్చర్, హెల్త్, యానిమల్ హజ్‌బెండ్రీ–ఇవి ముందుమనం గ్రామాలలో అభివృద్ధి చేసుకోటానికి కార్యక్రమాలు అమలు జరిపినతర్వాత, మిగిలినవాటిని గురించి ఆలోచిస్తే బాగుంటుంది మొత్తం అన్నీ ఒకేసారి అమలుజరపవలెనంటే, ఏ ఒక్క విషయంలోకూడ మనం ముందుకు పోలేకుండా ఉన్నామనేది మన అనుభవంబట్టి తెలుస్తున్నది కాబట్టి యీ ఐదు సంవత్సరాలలో ఆ మూడు—ఎగ్రికల్చర్, పబ్లిక్ హెల్త్, యానిమల్ హజ్‌బెండ్రీ–కార్యక్రమాలు అమలు జరిపి, తర్వాత ఐదు సంవత్సరాలలో మిగిలిన కార్యక్రమాలు చేస్తే బాగుంటుంది అది ఎకనమికల్‌గా కూడ ఉంటుంది మనం అభివృద్ధి అయ్యేదానికికూడ వీలుగా ఉంటుందని మనవిచేస్తున్నాను ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను

శ్రీ బి లక్ష్మీకాంతరావు – అధ్యక్షా, మన ప్రభుత్వం ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని రెండు విలేజ్ పంచాయితీ చట్టాలను ఏకీకరణ, సమన్వయంచేసి, ఒక సమగ్రమైన బిల్లును ప్రవేశపెట్టినందుకు అభినందిస్తున్నాను పంచాయితీలకు ఎక్కువ అధికారాలు ఇస్తే ఏదో ప్రమాదం వస్తుందని, లేక అవి సరిగా నిర్వహించలేవని కొంత మంది సభ్యులు తమ అపోహాను వెల్లడించటం జరిగింది మనదేశంలో వయోజన

వోటింగ్ హక్కు ప్రజలకు ఇవ్వాలనుకొన్నప్పుడు కూడ ఇది ఏ పరిణామాలకు దారితీస్తుందోనని భయపడినవారు ఉన్నారు అయితే మనం ఒక పద్ధతి మంచిదనుకొన్నప్పుడు, దానిని మనం అనుకరించినాము గత 15 ఏళ్లుగా యీ వయోజన వోటింగ్ పద్ధతి జయప్రదంగా అమలుజరుగుతున్నది చట్టం ఎంత మంచిదైనప్పటికీ, దానివల్ల వచ్చే ఫలితాలు ఆ చట్టాన్ని అమలుపరచే వ్యక్తులపై ఆధారపడి ఉంటుంది అందరూకూడ చెడ్డవాళ్లే ఉంటారని, మంచివారు ఉండరని భావించి విమర్శించడం — అదంత సరైన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను ముఖ్యంగా న్యాయపంచాయితీలు గురించి చాలా మంది మిత్రులు తమ భయాన్ని, ఆందోళనను వెలిబుచ్చారు పూర్వం గ్రామాలలో ఉన్న పెత్తందారీ పద్ధతిగాని, లేక, అక్కడి అవసరాలను పూర్తిచేసేటట్లుగా న్యాయం చేసేటట్లుగా ఏదైతే ఒక పద్ధతి ఉన్నదో, దానిని ప్రతిపక్షంవారుకానీండి, ప్రభుత్వ పక్షంవారుకానీండి రూపుమాపటానికి ప్రయత్నంచేశారు గ్రామాలలో పెత్తందార్లను వీలున్నంతవరకు లేకుండా చేయగలిగాము దానిస్థానే మరి ఏదైనా మంచి పద్ధతి మనం అమలు పరచకపోతే గ్రామాలలో ప్రజలు చీటికిమాటికి, చిన్నచిన్న తగవులకు కూడ కోర్టుకు వెళ్లవలసివస్తుంది ఈనాడు గ్రామాలలో ప్రజలు చిన్న అప్పులు వసూలు చేసుకోటానికికూడ కోర్టుకు వెళ్లవలసి వస్తున్నది చిన్న తగాదాలు వచ్చినప్పటికి కోర్టుకుపోయి మనం న్యాయాన్ని అపేక్షించవలసి వస్తున్నది అటువంటి పరిస్థితిలో మనకు జస్టిస్ – న్యాయం—చాలా కాస్టలీగా, చాలా డబ్బుతో కూడుకొన్న సమస్యగా అయినది సామాన్య రైతుకు అందుబాటులో న్యాయం జరిగేటట్లు లేదు అందువల్ల యీ న్యాయ పంచాయతీలు ఏర్పాటు చేయటం చాలా ముఖ్యమని నేను భావిస్తున్నాను అయితే ఇందులో కొన్ని సాధక బాధకాలుంటాయి వాటిని మనం ఎదుర్కోవలసివుంటుంది వయోజన వోటింగ్ పద్ధతిపెట్టి, మనం యీ పది, పదిహేనేళ్లలో డెమాక్రసీలో అనుభవం పొందుతూ ఏవిధంగా అయితే అభివృద్ధి పొందగలిగామో, ఆదేవిధంగా మనం యీ న్యాయ పంచాయితీల విషయంలోకూడ తప్పకుండా అభివృద్ధి పొందుతామనే విశ్వాసం, ఆశ నాకు వుంది ఈ బిల్లులో పొందుపర్చబడిన క్లాజులు గురించి నేను కొన్ని సూచనలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను ప్రభుత్వం తప్పకుండా వీటిని పరిశీలించి యీ బిల్లులో పొందుపరుస్తుందని ఆశిస్తున్నాను

క్లాజు 3 - సబ్‌క్లాజు 3 - బి - లో "As to the disposal of any part of the property vested in a Panchayat" అని పెట్టారు దానిలో

"unexpected balance" అని ఒక పదాన్ని చేర్చటం చాలా ముఖ్యం మనం ఒక పంచాయతీని విభజించినప్పుడు ఆ పంచాయితీ తాలూకు బేలన్స్ ఏ ఏ పంచాయితీకి ఎంత చెందాలో అంత చెందేటట్లు చూడవలసివున్నది ఇంకో విషయం వున్నది మనం ఒక పంచాయితీని రెండుగా విభజించినప్పుడు - అంతకుముందు ఏర్పాటు చేయబడిన పంచాయితీ డిఫాల్టు కావాలి ఆ పంచాయతీ సభ్యులు సభ్యులుగా ఉండటానికి వీలు లేదు పాపులేషన్ బేసిస్ పైన పంచాయితీలను ఎన్నుకొంటాము కాబట్టి, ఆ పంచాయతీ సీజ్ అయి, మళ్ళీ కొత్త పంచాయతీలు ఎన్నికయ్యే ఏర్పాటు జరగాలి దానికి సంబంధించే హైదరాబాద్ గ్రామ పంచాయతీ యాక్టు - సెక్షన్ 116 లో చాలా వివరంగా పొందుపర్చివుంది ఆ సెక్షన్ 116 లో ఉన్న విషయాలను యీ క్లాజు 3 - సబ్ క్లాజు 3 తర్వాత పొందుపరిస్తే యీ అర్థం సంపూర్ణంగా వస్తుంది క్లాజు 4, క్లాజు 12 లలో "కాన్స్టిట్యూషన్" అన్న పదం వాడారు పంచాయతీ ఎన్నికలు జరిగి, సర్పంచ్, ఉపసర్పంచ్ ఎన్నికలైన తర్వాత, పంచాయతీ కాన్స్టిట్యూట్ అవుతుంది కాబట్టి క్లాజు 4 లో "కాన్స్టిట్యూషన్" అన్న పదముకు బదులు "పంచాయితీ ఎస్టాబ్లిష్ చేసినారు" అని అంటే బాగుంటుంది క్లాజు 20 - ఎ - లో మూడు నెలల లోపల పన్ను చెల్లించకపోతే, ఆయన మెంబర్‌షిప్ సీజు అవుతుందన్నారు మూడు నెలలు కాకుండా దానిని రెండు నెలలని వేయాలి ఎందుకంటే, రెండు నెలల లోపల అది వసూలుఅయ్యే ఏర్పాటు గురించి ప్రొసీజర్‌లో పొందుపర్చబడివుంది క్లాజు 9 లో హరిజనులు 50 మంది కంటె ఎక్కువ ఉంటే, వారికి రిప్రజెంటేషన్ ఇవ్వబడాలనేది పొందుపర్చబడింది కాని హరిజనులు 50 మందికంటె తక్కువ ఉంటే ఏమి చేయాలి? అనే దానిని గురించి బిల్లులో పేర్కొనబడలేదు 50 మందికంటె తక్కువ ఉన్నప్పటికీ, వారికి పంచాయితీలలో కనీసం ఒక సీటు అయినా ఉండాలని నేను ప్రతిపాదిస్తున్నాను క్లాజు 21లో రెస్టోరేషన్ ఆఫ్ మెంబర్‌షిప్ గురించి క్లాజు 20-కె-క్రింద ఎప్పుడైతే 3 మీటింగ్స్ కంటిన్యుయస్లీ యాబ్సెంట్ అయినా, లేక అటువంటి పద్ధతిలో పోయినట్లయితే రెండుసార్లు మాత్రమే అతడికి రెస్టోరేషన్ కావాలనే విషయం పొందుపర్చవలసిఉన్నది ఈ బిల్లులోని క్లాజు 51 7 లో ఏ ప్రెసిడెంట్‌పైన అయితే నో-కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టబడుతుందో, ఆ ప్రెసిడెంట్ తనపై చేయబడిన ఆరోపణలను గురించి, తాను చేసిన విషయాలను గురించిగాని పంచాయితీ సభముందు చెప్పుకో డానికి ఏమీ అవకాశం కల్పించలేదు హైదరాబాద్ గ్రామపంచాయితీ యాక్టులో నో-కాన్ఫిడెన్స్ మోషన్‌పై రెండు గంటలు డిబేట్ జరగాలని పొందుపర్చబడి ఉంది కాని యీ బిల్లులో పంచాయితీ మీట్ అవటము, నో-కాన్ఫిడెన్స్ మోషన్‌పై ఓటింగ్

జరపటం, వెళ్లిపోవటం మాత్రమే పేర్కొన్నారు కనీసం పంచాయితీ ప్రెసిడెంట్ తనపై పెట్టబడిన చార్జెస్ గురించి సమాధానం చెప్పుకొనే అవకాశమైన అందులో కలుగజేస్తే బాగుంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను కొన్ని Compulsary functions, Discretionary functions కొన్ని ఉన్నాయి Compulsary functions లో Maintenance of cattle pond అని ఉన్నది అది compulsary functionsలో ఉన్నది Discretionary functionsలో ఉన్నది Discretionary functions నుంచి తీసివేసి compulsary functionsలో ఉంచితే బాగా ఉంటుంది ఇంకా maintenance of records of cattle census, population censuy యివన్నీ గ్రామపంచాయితీ బాధ్యతలలో చేర్చాలని నేను కోరుతున్నాను Assistance in extinguishing fire, protection of life, properts యివన్నీ కూడ వాళ్ళయొక్క functions లో చేర్చబడాలని కోరుతున్నాను Volunteer forceను గురించి చాల ముఖ్యంగా మాట్లాడుతున్నాము కాబట్టి దీనిని కూడ వాళ్ళ functionsలో చేర్చాలని నేను కోరుతున్నాను సెక్షన్ 68 (3)లో యిప్పుడు private housesకు water ప్రత్యేకంగా supply చేస్తే వాళ్ళ దగ్గర నుంచి ఏదైన fees తీసుకునే ఏర్పాటు, పొందుపరచబడలేదు Use of cart stands, cattle stands పైన పంచాయితీ tax అవసరం అనుకుంటే తీసుకొనే ఏర్పాటు ఉండాలి పన్నులు వసూలు చేయుటానికిగాను service of notices గురించి యిందులో అంత విపులంగాలేదు Gram Panchayat Act, Hyderabad లో sections 141, 142, 143లో ఈ procedure అంతా చాల చక్కగా పొందుపరచబడింది ఆ procedure అంతా ఇందులో చేరిస్తే బాగా ఉంటుంది Section 77లో ఏదైనా fees గాని tax గాని వసూలు చేయాలంటే గ్రామాధికారులకు రు 6—4—0 యిచ్చి వసూలు చేయించుకునే అవకాశం కల్పించినారు అది ఒక procedureగా పెట్టాలి Courts కు వెళ్ళి దావాలువేసి ఆ tax వసూలు చేసుకొనేపద్ధతి యింకా యితరత్రా సూచించబడిందో వాటన్నిటిని అనుకరించకుండా రు 6—4—0 వాళ్ళకు remuneration యిచ్చి వసూలు చేసుకుంటేనే పంచాయితీలకు సరిగా దొరుకుతుందని మనవి చేస్తున్నాను Cattle pondsను నడిపించే దానిలో సర్‌పంచ్‌లకు ఎలాంటి protection లేదు. నేను కొన్ని instances చూసినాను పశువులను తీసుకువచ్చి ponds లో తోలితే, ఎవరైనా బాధపడ్డవాళ్ళు ఉంటే Deputy Collector Officeకు వెళ్ళి సర్‌పంచిని కూడ

ఒక పార్టీ చేస్తున్నారు అదంత మంచి విషయంకాదు ఎందుకంటే ఆయన తన discharge of duties క్రింద తీసుకుంటున్నాడు కాబట్టి ఏదైనా legal protection ఉండడానికి తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను

శ్రీ ఎమ్ వీరరాఘవరావు — (పత్తిపాడు) అధ్యక్షా, గ్రామ పంచాయితీ బిల్లు చట్టం చేయబడుతున్న ఈ సందర్భంలో ఈ పంచాయితీ బిల్లువల్ల సామాన్య ప్రజానీకానికి జరగబోవు అన్యాయాలను సవరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ కొన్ని సూచనలు చేస్తున్నాను గ్రామాలలో పంచాయితీ elections వచ్చిన తరువాత ఆ election period అయిపోయి మరల election వచ్చేవరకు election కక్షలు మరచిపోకుండా election పార్టీలవల్ల ఎన్నెన్నో రకాలుగా ప్రజలు యిక్కట్లు పాలవుతున్నారు ఈ పరిస్థితిలో పంచాయితీ బోర్డులకు ఎక్కువ అధికారాలు యిచ్చాము అని చట్టం తయారు చేస్తున్నాము ఈ బిల్లులో న్యాయ పంచాయితీలను గురించి వ్రాశారు 4, 3 గ్రామాలలో ఉన్న పంచాయితీబోర్డు మెంబర్లచే ఒక సర్‌పంచ్ ఎన్నిక అయి, ఆయన మిగతా మెంబర్లు, వారికి అనుభవం లేకపోయినప్పటికి లేనిపోని కక్షలు తెచ్చి పెట్టేదానికి ప్రజలు గిల్లికయ్యం తెచ్చుకొని complaint యిస్తే వారి యిష్టానుసారం వారు అధికారాలను దుర్వినియోగ పరచి సామాన్య ప్రజలను బాధపెట్టేదానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి అందువల్ల న్యాయపంచాయితీలకు criminal అధికారాలు యివ్వడం చాల అన్యాయం అని, సామాన్య ప్రజానీకానికి ఎక్కువ యిక్కట్లు అధికారంలో ఉన్న పెద్దలు కలుగజేస్తారని మరల మనవి చేస్తున్నాను ఇప్పుడు న్యాయ పంచాయితీ పేరుతో అధికారాన్ని దుర్వినియోగం చేసిన పెద్దలపై కఠిన ఆంక్షలు లేకుండా పూర్తిస్వేచ్ఛ యివ్వడం అన్యాయం న్యాయపంచాయతీలకు ప్రజలలో నుంచి ఎన్నికైన పెద్దలను కాకుండా Law చదువుకున్న lawyerను తీసుకువచ్చి 7, 8 పంచాయితీ బోర్డులకు ఆఫీసర్‌గా వేసి, 7, 8 పంచాయితీలు కలిసి ఆయనకు యిచ్చేజీతాన్ని భరించాలి అప్పుడప్పుడు కోర్టు సమావేశాలు ఏర్పాటుచేసి న్యాయ పంచాయితీలో ఉన్న మెంబర్ల సమక్షంలో ఆ lawyer కేసులు విచారణ చేయుడానికి అవకాశం యిచ్చినట్లయితే ప్రజలకు న్యాయం కలుగుతుందని నా నమ్మకం అంతేగాని గ్రామాలలో కక్షలతో కూడుకున్న పెద్దలను, అహంభావ పరులను అధికారంలో కూర్చోపెట్టినట్లయితే ప్రజలను ఏవిధంగా బాధిస్తారో, ఆ బాధలు పెట్టినందువల్ల కల్లోలం ఏరూపంలో వస్తుందో యిప్పుడు నేను

చెప్పలేను గాని చాల రకాలుగా ప్రజలలో విప్లవం రేకెత్తుందని మాత్రం పూర్తిగా చెప్పగలను Minor Irrigation చెరువులపై కూడ పంచాయితీలకు అధికారాలు యిచ్చాము అంటున్నారు Irrigation పనులలో కూడ పంచాయితీలకు అధికారం యిచ్చినప్పుడు చాల అన్యాయాలు జరుగుతాయి పంచాయితీబోర్డు elections అయిన తరువాత, ఆ పెత్తందారుల చేతులలో అధికారాలు ఉన్నందువల్ల సామాన్య ప్రజానీకానికి, పేదరైతులకు నీటిసౌకర్యాలు కలుగ చేయకపోవడం సరికదా లేనిపోని కొట్లాటాలు తెచ్చి వాళ్ళ కక్షలు తీర్చుకొనే దానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి కాబట్టి Minor Irrigation ద్వారా నీటి వసరులు కల్పించే అధికారము ప్రస్తుతం రెవెన్యూ డిపార్టుమెంటుకు ఉన్నది కనుక రెవెన్యూ డిపార్టుమెంటుద్వారానే నీటి వసరును పంపిణీ చేసే విధానం చాలమంచిదని మనవిచేస్తున్నాను పంచాయితీబోర్డు మీటింగ్ లకు మెంబర్లు హాజరైన తరువాత హాజరు పట్టీలో సంతకాలు చేయడమే గాని Meeting అయిన తరువాత President ఏవిధంగా తీర్మానాలు వ్రాస్తున్నాడో మెంబర్లకు సంబంధంలేకుండా పోతున్నది అందుచేత meeting అయిన అనంతరం ఏ ఏ తీర్మానాలు ఏవిధంగా వ్రాశాడో మెంబర్లకు చదివి వినిపించి ఆ తీర్మానాలకు మినిట్స్ పుస్తకంలో మెంబర్లకు సంతకం పెట్టే అవకాశం కలుగజేయక పోయినట్లయితే చాలఅన్యాయాలు జరుగుతాయి ఎక్కువ time యిచ్చినట్లయితే ఉదాహరణలు చెప్పగలను రెండు సమితులుకలిపి ఒక సమితిగా మార్చినట్లయతే షుమారు మూడు కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఘబారా ఖర్చు తగ్గి పరిపాలన మామూలుగానే సాగుతుందని యిదివరకు చెన్నారెడ్డిగారు శాసనసభలో చెప్పి ఉన్నారు ఎవరు ఎన్ని రకాలుగా ఉపన్యాసాలు చెప్పినప్పటికీ మొట్టమొదట మనకు కావలసింది – ప్రజలకు ఎక్కువసౌకర్యాలు తక్కువ timeలో జరగాలి తక్కువ timeలో ఎక్కువ సౌకర్యాలు జరగాలంటే దుబారా ఖర్చును అరికట్టాలి రెండు పంచాయితీ సమితులను ఒక సమితిగా మార్చి తాలూకాబోర్డు level లో సమితిని ఫారం చేసి నడిపించినట్లయితే చాలావరకు దుబారా తగ్గి ప్రభుత్వానికి మంచి పేరు రావడమే కాకుండా, అనవసరంగా ఖర్చుపెట్టే డబ్బుతో గ్రామాలలో అభ్యుదయకరమైన కార్యాలు సాగించి ప్రజలకు తక్కువ timeలో ఎక్కువ సేవచేయడానికి అవకాశం ఉంటుంది

శ్రీ టి అంజయ్య – (ముషీరాబాద్) అధ్యక్షు మహాశయా, ప్రణాళికా శాఖ మంత్రిగారు సమగ్రమైన పంచాయతీబిల్లును ప్రవేశపెట్టినందుకు వారిని అభినందిస్తున్నాను పూర్వం హైదరాబాద్ రాష్ట్రంలో అమలులోవున్న చట్టంలోని

మంచిచెడ్డలను దృష్టిలో వుంచుకుని దీనిని తయారుజేశారు ఇదివరకు 4, 5 గ్రామాలు కలిసి 5, 6 మైళ్ల ప్రాంతంగా పంచాయతీలు ఏర్పాటుచేసినారు అందువలన ఆ పంచాయతీలు తగిన విధంగా కార్యక్రమాలు నిర్వహించలేకపోయేవి ఆబాధ దీనితో లేకుండాపోతున్నది ప్రతి గ్రామానికి వేరు వేరుగా పంచాయతీలు ఏర్పాటు చేయడం యీ చట్టంవల్ల జరిగింది ఇదివరకు తెలంగాణాలో రహస్య ఓటింగు పద్ధతితో పంచాయతీ కమిటీ ఎన్నికలు జరిగేవి మాకు ఆంధ్ర ప్రాంతం ఒకమైలు దూరములోనే వున్నది కృష్ణాజిల్లా ప్రాంతం మాకు సరిహద్దు ఆ ప్రాంతములో చేతులెత్తే పద్ధతి అమలులో వుండేది ఆ పద్ధతి మాకు ఎంతో ఆశ్చర్యకరంగా వుండేది ఇప్పుడు దీనిని తీసివేసి, అన్నిచోట్ల ఒకే పద్ధతిని —రహస్య ఓటింగు పద్ధతి—ఏర్పాటు చేసినందుకు మంత్రి గారిని అభినందిస్తున్నాను తరువాత, పంచాయతీ సర్‌పంచ్ పని చెయ్యలేని చోట, అతనిపై అభిశంసన తీర్మానం పెట్టాలంటే యిదివరకు 2/3 మెజారిటీతో, రెవిన్యూ అధికారులతో బాధపడవలసి వచ్చేది అయితే యిప్పుడుకూడా 2/3 మెజారిటీతో ఆర్ డి ఒతో అవిశ్వాసరాహిత్య తీర్మానం నెగ్గలని పెట్టారు అది సాధ్యమయ్యేపనికాదేమో, సింపుల్ మెజారిటీతో అయితే ఎక్కడయినా ఏ సర్‌పంచ్ అయినా కార్యక్రమాలకు చెడుపుచేసినప్పుడు వాటిని దిద్దడానికి వీలుంటుందని నా వుద్దేశం 3,4 ఏళ్లనుట్టి నాకుకూడా పంచాయతీలలో అనుభవమున్నది సంవత్సరాల తరబడి గ్రామాల బడ్జెటు పాస్ కాకుండావున్న పంచాయతీలున్నాయి ఇదివరకు తెలంగాణాలో సర్‌పంచ్‌ను తొలగించాలంటే 2/3 మెజారిటీతో తొలగించాలి పైనుండి తొలగించడానికి ఎవరికీ అధికారంలేదు ఇప్పుడు ఆవిధంగా గాకుండా పనులు జరగలేదని తెలిసినప్పుడు పైనుండి సర్‌పంచను తొలగించడానికి అవకాశమున్నది కాబట్టి వారు సక్రమంగా పనిచేస్తారు

ఇంకొక ముఖ్యవిషయాన్ని నేనీసందర్భంలో చెప్పదలచుకున్నాను తెలంగాణా ప్రాంతములో లాండ్ ట్రాన్సాక్షన్స్ విషయంలో ఆఫీసులచుట్టూ తిరగవలసివస్తుంది ఎంతో ఖర్చు పెట్టవలసి వస్తుందనే వుద్దేశంతో అనేకమంది సబ్-రిజిస్ట్రార్ ఆఫీసుకు కూడా తెలియకుండా సాదా కాగితాలమీద అగ్రిమెంట్సు వ్రాసుకుని అనుభవిస్తున్నారు దీనివలన సమితులలో 10 రూపాయల ఆదాయంలేదు ఇది మా ఒక్క జిల్లాలో మాత్రమేవున్న బాధకాదు దాదాపు తెలంగాణా జిల్లాలన్నింటిలోను యిదే విధంగా వుంది. పూజ్యులు చెన్నారెడ్డిగారు దీనిలోని సాధకబాధకాలు సమగ్రంగా

పరిశీలించి యీ విషయంలో తెలంగాణా, ఆంధ్రప్రాంతాలలోనున్న తారతమ్యాలను తొలగించవలసిందిగా కోరుతున్నాను

ఈ అవిశ్వాస తీర్మానం విషయంలో గ్రామస్థులు పడేబాధ చెప్పనలవికాదు అందుకని సింపుల్ మెజారిటీతో దీనిని అంగీకరిస్తే చాలునని పెడితే బాగుంటుందని మనవిజేస్తూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీ విఠల్ రెడ్డి – (నర్సపూర్) అధ్యక్షా, ఇంతవరకు చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడారు నేనీసందర్భంలోకొన్ని ముఖ్య విషయాలను మనవిచేస్తాను పంచాయతీలను నిర్మాణం చేసేటప్పుడు సుదీర్ఘంగా ఆలోచించి చేయవలసివుంటుంది 500 జనాభావున్నప్పుడు పంచాయతీగా ఏర్పాటుచేయమన్నారు దీనివలన ఆర్థికంగాను, పరిపాలనా దృష్ట్యా పంచాయతీ నడవగలదా ? అనే విషయం ఆలోచించమని కోరుతున్నాను

ఆంధ్రప్రాంతంలో 500 జనాభావున్న చోట 2, 3 వేలు ఆదాయంవుంటుంది తెలంగాణాలో మాత్రం, 300, 400 రూపాయలకంటే ఎక్కువ ఉండదు ఎన్నికలలో చూసినా 500 జనాభావున్న గ్రామంలో ఎన్నికలు పెడితే 300 మందికంటే ఎక్కువ వోటర్సురారు అక్కడ 5 సీట్లువుంటే ఒక్కొక్కరికి 50, 60 కంటే ఎక్కువరారు ఎన్నికలలోకూడా దుర్వినియోగం జరిగే అవకాశంవుంటుందనే విషయం అందరికీ తెలిసినదే ఏజన్సీ ప్రాంతంలోకూడా యిలాంటి సమస్యవచ్చినది ఒక గ్రామానికి మరో గ్రామానికి 3, 4 మైళ్ల దూరం వుంటుంది అటువంటిచోట్ల 500 జనాభాకు ఒక రెవిన్యూగ్రామం అంటే-సక్రమంగా వుంటుంది ఆంధ్రప్రాంతంలో ఆదాయం ఎక్కువగావుంటుంది కాబట్టి అవి సక్రమంగా నడవడానికి వీలుంటుంది తెలంగాణా ప్రాంతంలో మాత్రం అంత ఆదాయం రాదు కనుక పరిపాలన సక్రమంగా జరగదు ఎన్నికలుకూడా దుర్వినియోగం అయ్యే అవకాశంవుంది కాబట్టి దీనిని గూర్చి చాలా జాగ్రత్తగా ఆలోచించివలసిందిగా కోరుతున్నాను

ఇందులో యింకొక విషయంకూడా వున్నది రెండు కిలోమీటర్సు దూరం వుంటే దీనిని రెవిన్యూ పంచాయతిగానో, హామ్లెట్ గానో చేస్తే బాగుంటుంది లేక

వెయ్యి జనసంఖ్యతో పంచాయతీగా ఏర్పాటుచేసినా బాగుంటుంది అప్పుడే అది సక్రమంగా నడుస్తుందని మనవిజేస్తున్నాను

ఇంక గ్రామసభ విషయమున్నది గ్రామసభయొక్క అధికారాలు ఏమిటి, బిల్లు ప్రకారంచూస్తే అధికారాలు ఏమీలేక, యివి నిరుపయోగమని భావిస్తున్నట్లు తెలుస్తుంది సర్పంచ్ పైన కంట్రోలులేదు, ఉపసర్పంచ్ పై లేదు ఇన్‌స్ట్రక్షన్స్ మాత్రం యిస్తారు వాటిని వీరుపాటించవచ్చు, పాటించకపోవచ్చు వారిస్తే ఏమీ చర్యతీసుకొనడానికిలేదు అట్లా గాకుండా గ్రామసభకుకొన్ని అధికారాలుండాలి ముఖ్యంగా రి-కాల్ చేసే అధికారంవుండాలి నూటికి 70 మంది వోటర్సు ఆ పంచాయతీ కమిటీ సక్రమంగా జరగడంలేదని, సర్పంచ్ దుర్వినియోగం చేస్తున్నాడని భావించినట్లయితే రీకాల్ చేసే అధికారం గ్రామసభకు వుండాలి అప్పుడు పంచాయతీ సర్పంచ్, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కమిటీ మెంబర్సు దుర్వినియోగం చేసే అవకాశం వుండదు దీనిని యిందులో చేర్చవలసిన అవసరమున్నదని మరొకసారి మనవిచేస్తున్నాను

దామాషా ప్రాతినిధ్యంపైన ఎన్నికలు జరగాలి 500 మంది జనాభాకు 300 మంది ఓటర్లు వుంటారు ప్రతి సీటుకు 30-40 మంది ఓటర్సువుంటే దామాషాపైన జరిగితే కొంచెం దుర్వినియోగం తగ్గుతుంది ఈ బిల్లులో దామాషాప్రాతినిధ్యం కూడ లేదు కనుక, తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను డిస్క్వాలిఫికేషను విషయం తెలంగాణాలో అభివృద్ధికరంగానే వుంది తెలంగాణా చట్టములోవున్న హక్కులు యీ బిల్లుద్వారా హరించబడుతున్నాయి తెలంగాణాలో శిక్ష పడితే ఆ శిక్ష అనుభవించేటప్పుడే ఎన్నికలలో స్టాండ్ అయ్యే అవకాశంలేదు శిక్ష అనుభవించిన తరువాత స్టాండ్ అవ్వడానికి ప్రావిజను వున్నది ఈ బిల్లులో అట్టి ప్రావిజనులేదు ఆరు నెలలు శిక్ష పడినట్లయితే తిరిగి 5 సంవత్సరాలవరకు అధికారంలేదు ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం కనుక తిరిగి ఆలోచించవలసియున్నది ఉన్నటువంటి హక్కును కూడ యీబిల్లు హరిస్తున్నది దానిని దృష్టిలో పెట్టుకోవాలి ఎక్జిక్యూటివ్ అధారిటీ విషయం చూడవలసియున్నది ఎక్జిక్యూటివ్ అధారిటీ సర్పంచిగాని లేక పంచాయతీ కమిటీలోగాని తీర్మానం చేసినదానిని అమలుచేయలేకపోతే ఏమి చర్య తీసుకోవాలో యీ బిల్లులోలేదు ఎక్జిక్యూటివ్ అధారిటీ సర్పంచికి యిచ్చి, సర్పంచికి ఎక్జిక్యూటివ్ ఆఫీసరును అసిస్టెంటుగా వేస్తే బాగుంటుంది సమితులు తీర్మానంచేస్తే బిడిఓ అమలుచేస్తారు దానిని రెవ్యూ చేసే అధికారం సమితికి వుంటుంది అట్లాగే దీని

విషయంలో కూడ ఆలోచించాలని మనవిచేస్తున్నాను నో కాన్ఫిడెన్సు మోషను పాస్ కావడానికి 2-3 మెజారిటీ కావాలంటే బాగుండును, సింపుల్ మెజారిటీ అని పెట్టితే బాగుంటుందని మనవిచేస్తున్నాను

శ్రీ జి సి వెంకన్న – అధ్యక్షా మంత్రిగారు ఇంటిగ్రేటెడ్ పంచాయత్ బిల్లు ప్రవేశపెట్టారు రంగురంగులపూలు మనుషులను ఆకర్షించినట్లు యీ 'డీసెంట్రలైజేషను, నోకాన్ఫిడెన్సుమోషను, సీక్రెట్ బాలెట్, యీక్వల్ డివిజన్ ఆఫ్ వార్డ్సు యివన్నీ చూచేటప్పటికి మంచిగానే వున్నట్లు కనుపిస్తోంది కాని ఆకర్షించిన పూవులు వాసనలేని పూవులైతే ఆ మనుషులకు నిరుత్సాహం కలిగినట్లే యీ బిల్లులలోకి క్లాజులలోకి పోతే నిరుత్సాహం కలుగుతోంది ఆపూవులకు మంచి వాసన వస్తే మనుషులు అనుభవించి సుఖపడతారు అల్లాగే ప్రతిపక్షసభ్యులు, పార్టీ సభ్యులు చెప్పిన సూచనలను మంత్రిగారు కొంతవరకైనా అంగీకరించి యీ బిల్లులో పొందుపరచి సుఖం కలుగజేస్తారని ఆశిస్తున్నాను

డిస్క్వాలిఫికేషను విషయంలో ఎప్పుడూ లెప్రసీ అని పెడుతున్నారు ట్యుబర్ కులోసిస్ మున్నగు కంటేజియస్ డిసీజెస్ ఉన్నవారిని కూడ డిస్క్వాలిఫై చేయాలని నేను కోరుతున్నాను ఎక్జిక్యూటివ్ ఆఫీసరు ఒకయిల్లు కట్టడానికి పర్మిషను ఇస్తారు వెంటనే అన్యాయం జరిగిందని ప్రసిడెంటుకు తెలిసినప్పుడు స్టే యిచ్చే అధికారం ప్రశిడెంటుకు వుండాలి పంచాయతీ తీర్మానం అయ్యేవరకు పని జరుగుతూవుంటుంది స్టే యివ్వడానికి పంచాయతి ప్రసిడెంటుకు అధికారం యివ్వాలి మనం సోషలిజం అంటున్నాము టాక్సేషనులో గ్రేడెడ్ పద్ధతివుండాలి పూర్ పీపుల్‌ను ఎగ్జంప్టు చేయాలి 200 రూపాయల ఖరీదుచేసే యిళ్లనన్నిటినీ ఎగ్జంప్టు చేయాలి పంచాయతీబోర్డులు రోడ్డు వేసుకోవాలంటే రెవిన్యూవారు అడ్డుపడుతూ వుంటారు పంచాయతీబోర్డు బిల్డింగు కట్టాలంటే వారి పర్మిషను కావాలి అందువల్ల పోరంబోకుభూములను పంచాయతీలకు యివ్వాలని కోరుతున్నాను. పంచాయతీలకు ఎక్కువ ఆదాయాలు యివ్వాలంటున్నారు క్వారీలు మున్నగునవి విలేజి ఆఫీసరులు మిస్అప్రోప్రియేషను చేస్తుంటారు వాటిని పంచాయితీలకు యిస్తే ఆదాయం వస్తుంది కాబట్టి వాటికి యివ్వాలని కోరుతున్నాను టౌనుషిప్ కమిటీలను పెట్టు తున్నారు ఇది కొత్తది అది పంచాయతీదగ్గరఉంటే పంచాయతీకి, మునిసిపాలిటీ

వుంటే మునిసిపాలిటీకి కలపడం మంచిదికాని వేరే టౌన్‌షిప్స్ పెట్టడం అవసరం ఒకవేళ పెట్టితే నామినేషను పద్ధతి తీసేసి సీక్రెట్ బాలెట్ పద్ధతిపైనే ఎన్నికలు జరిపితే బాగుంటుందని మనవి చేస్తున్నాను విలేజి పంచాయతీకి రెండుమైళ్ల దూరంలోవుంటే హేమ్లెట్సుగా చేయాలన్నారు ఒకమైలులోపల వున్నవికూడ పంచాయతీ ఏర్పడడానికి అవకాశంవుంటే తప్పకుండా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను నోకాన్ఫిడెన్సు మోషనుకు 2/3 మెజారిటీ వుండాలనేది బాగుగాలేదు సింపుల్ మెజారిటీ వుంటే చాలును అది పెట్టాలని కోరుచున్నాను లాండు రెవిన్యూలో పది పర్సెంటు అయినా పంచాయితీలకు యిస్తే ఆర్థికస్థోమత పెరుగుతుంది మనం డెమక్రసీలో వున్నాము పోటీలు వుండడం తప్పదు తప్పనిసరిగా ఎన్నికలలో పోటీ చేయాలి, రాజీపద్ధతి అంటే పెత్తందారులు, భూస్వాములు మాత్రమే రావడానికి అవకాశం ఉంటుంది. కంటెస్టేలేకపోతే మనవూరికి వేయి రూపాయలు వస్తాయి మనమంతా కలిసివుంటే వేయి రూపాయలు వస్తాయని పోటీలో నిలుచేవారు అది పోగొట్టేస్తున్నారని ఇది కక్షలు రేకెత్తించడానికి అవకాశం వుంటుంది కాబట్టి కంటెస్టేలేకపోతే బహుమానం ఇస్తామనడం మంచిదికాదు. ఏ పంచాయతీ అయితే డిస్సెంటు లేకుండా పరిపాలనచేసి, అభివృద్ధికార్యక్రమాలలో ముందుకుపోతే, అట్లా డిస్ట్రిక్ట్ ఆఫీసరు రిపోర్టు యిస్తే, అది జిల్లా పరిషత్తులో పెట్టి పరిశీలింపబడి బాగా పనిచెసిందని సర్టిఫికేటు వస్తే బహుమతియిస్తే బాగుంటుందని నేను కోరుతున్నాను

శ్రీ జి పైడయ్య —అధ్యక్షా, బీదవారికి భూమి యివ్వడానికి పంచాయతీలకు అధికారం ఉండకూడదని మనవి చేస్తున్నాను వ్యవసాయకూలీల ఇండ్లపైన పన్ను వేయడం చాల అన్యాయం కూటికి, గుడ్డకు లేకుండా, పనులులు దొరకక అప్పులలోవుండి, బ్రతకడమే కష్టంగా వున్నటువంటి వారిపైన ఇంటిగుత్తులు-పన్నులు వేయవద్దని మనవిచేస్తున్నాను బీదలను కాపాడాలనికోరుతూ, యీ విషయాలు బాగా ఆలోచించాలని కోరుతున్నాను

8 00 The House then adjourned till Half Past Eight of the clock on Thursday, the 21st November, 1963